ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

19-7-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 170 పేజీలు: 10+4 వెల: 6.50

ఆస్ట్రేలియాలో ఇద్దరు తెలుగు యువకులు దుర్మరణం 2లో

పరీక్ష కేంద్రాల వారీగా నీట్ ఫలితాలు: సుప్రీం కోర్టు 5లో

# ఊళ్లన్నీ చెరువులే



వేలూరుపాడువద్ద వరదనీటిలో కొట్టుకుపోతున్న కారు

- భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- పెదవాగు గేట్లు ఎత్తివేయడంతో ముంపు నీటిలో గ్రామాలు
- హెలికాప్టర్ సాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- వరద ముంపుతో అన్ని జిల్లాలు అతలాకుతలం
- ప.గోలో ప్రమాదకరస్థితిలో వేలూరుపాడు మండలం
- వరదనీటిలో కొట్టుకుపోయిన కారు, రక్షించిన స్థానికులు
- మరో మూడు రోజులు భారీ వర్ష హెచ్చరికలు

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

రాష్ట్రంలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పలు జిల్లాలు వరదముంపునకు గురయ్యాయి. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం ఆముదాల వలసలో 44.75 మిమీలవర్షపాతం నమోదు అయ్యింది. ఏజెన్సీ ప్రాంతంలో అతిభారీగా కురుస్తున్న వర్షాలకు వాగులు, కుంటలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీనితో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రధానంగా తెలంగాణలోని అశ్వారావుపేటలోని పెదవాగుకు వరదనీరు పొటెత్తడంతో గేట్లను ఎత్తివేశారు.

మరోపక్క వాగుకు గండి పడటంతో వరదనీరు సమీప గ్రామాలను ముంచెత్తింది. కట్టమైసమ్మ ఆలయానికి సమీపంలో 30 మంది వరద నీటిలో చిక్కుకుపోవడంతో హెలికాప్టర్ సహాయంతో వారిని సురక్షిత ప్రాంతానికి తరలించారు. పెద్దవాగు నీరు పశ్చిమగోదావరి జిల్లాలో రెండు మండలాలను ముంచెత్తింది. రోడ్డుపై నుంచి నీరుప్రవహించడంతో జిల్లాలోని వేలూరుపాడు వద్ద కారు వరద నీటిలో కొట్టుకుపోయింది. కొంతదూరం కొట్టుకుపోయిన కారు చెట్లపొదల్లో ఇరుక్కోవడం గమనించిన స్థానికులు అందులో ఉన్న 5గురిని ప్రాణాలతో రక్షించారు. వేలూరుపాడులోని >>2



భారీవర్షాలకు ఏలూరు జిల్లాలో పొంగిపొర్లుతున్న వాగులు

పోలవరం పూర్తయ్యేలోగా ఎడమ కాల్వద్వారా

# ఉత్తరాంధ్రకు నీళ్లు



## - సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై 18,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు ప్రధాన డ్యాం పూర్తయ్యేలోపు ఎడమ కాలువ కింద ఉత్తరాంధ్రలో ఉన్న ఆయకట్టుకు నీరందించే దిశలో చర్యలు తీసుకుంటున్నట్లు సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఏడాది నుంచి నీళ్ల అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రణాళికను రూపొందించాలని జలవనరుల శాఖను ఆదేశించినట్లు తెలిపారు. 2025 జూన్ నాటికి యుద్ధప్రాతిపదికన ఇందుకుసంబంధించిన పనులుపూర్తిచేసి ఎత్తిపోతల >>2



## పట్టాలు తప్పిన రైలు

### ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

### నలుగురు మృతి, 20 మందికి పైగా తీవ్రగాయాలు

**లక్నో,జులై 18:** చండీగఢ్-డిబ్రూగర్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పడంతో ప్రయాణీకుల్లో నలుగురు చనిపోయారు. మరో >>2

# పుంగనూరులో కాల్పులు, ఉద్రిక్తం

## ఎంపి మిథున్‌రెడ్డి వాహనాలపై దాడులు

## రైతులు, కూటమి శ్రేణులు, వైఎస్సార్సీ వర్గాల మధ్య ఘర్షణ

**పుంగనూరు,జులై 18 ప్రభాతవార్త:** రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి, చిత్తూరు మాజీ ఎంపి ఎన్.రెడ్డెప్పను కలవడానికి రావడంతో గురువారం ఉదయం పుంగనూరులో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా హఠాత్తుగా ఎంపి మిథున్‌రెడ్డి పట్టణంలోనికి రావడంతో గోబ్యాక్ మిథున్‌రెడ్డి అంటూ రైతులు, కూటమి నేతలు నిరసన తెలిపారు. మొత్తానికి మిథున్‌రెడ్డి రాకతో ప్రశాంతంగా ఉన్న పట్టణం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది.

ఈనేపథ్యంలో మిథున్‌రెడ్డి, మాజీ ఎంపి రెడ్డెప్ప ఇంట్లో ఉన్నట్లు తెలియడంతో ఆందోళనాకారులు ఆయన ఇంటిని చుట్టుముట్టారు. తమకు న్యాయం చేయాలంటూ రైతులు, ఊర్లోకి ఎలా వస్తారని ప్రశ్నిస్తూ దేశం నాయకులు రెడ్డెప్ప ఇంటి వద్ద నిరసన వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో >>2



తగులబడిన మాజీ ఎంపి రెడ్డెప్ప వాహనం




E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP. Black glass on the vehicle is due to lighting effect

MARUTI SUZUKI AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9676667885. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444. (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9121179380. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333. (JAGGIAHPET) CALL: 9885260333. (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063. (TENALI) CALL: 9100790152. (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339. (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455. (TANUKU) CALL: 9553514455. VISHNU CARS : (TADA) CALL: 9121295081.

*Terms & Conditions apply. *Offer includes consumer offer, exchange bonus and corporate/rural offer (wherever applicable) on select models/variants and selected states. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. All offers are applicable till 31st July 2024 or till stocks last. Creative visualization. **The mileage and the engine image shown are from the Celerio VXI AGS variant. Fuel efficiency certified by Test Agency Under Rule 115(G) of Central Motor Vehicles Rules 1989. ***The gearbox image shown is from the Celerio ZXI + AGS variant. Offers may vary subject to the model and variant purchased. Car models and accessories shown may vary from the actual product. Images used are for illustration purposes only.



వేలూరుపాడువద్ద వరదనీటిలో కొట్టుకుపోయిన కారునుంచి సురక్షితంగా బయపడిన కుటుంబ సభ్యులు

# ఊళ్లన్నీ చెరువులే

>> మేడేపల్లె, కుమ్మరిగూడెం, ఊటగింపు, అల్లూరినగర్, రామవరం గ్రామాల్లో మోకాలి లోతు నీరు ప్రవహించింది. పశ్చిమ ఏజెన్సీలో విస్తారంగా వర్షాలు కురియడంతో జిల్లలోని అనేక మండలాల్లో వరదనీరు పరవళ్లుతొక్కుతోంది. పోలవరం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, వేలూరుపాడు, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం మండలాలు వరద ముంపుకు గురౌతున్నాయి. జంగారెడ్డిగూడెంలోని పట్టెన్నపాలెం వద్ద జల్లేరు వాగు ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. దీనితో 12 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. బుట్టాయిగూడెం మండలం కాపవరం అటవీప్రాంతంలో గ్రామాలను వరదనీరు ముంచెత్తింది.

అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలంలోని గండిపోచమ్మ ఆలయంలోకి వరదనీరు ప్రవహిస్తోంది. అమ్మవారి విగ్రహాన్ని నడుము వరకు గోదావరకి నీరు తాకింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు పోలవరం ప్రాజెక్ట్ వద్ద గోదావరి నది పోటెత్తింది. ప్రాజెక్ట్ వద్ద క్రమేపీ నీటిమట్టం పెరుగుతూ వస్తోంది. ప్రాజెక్ట్ స్పిల్ ఎగువ నీటి మట్టం 28,080 మీటర్లు కాగా స్పిల్‌వే దిగువ నీటిమట్టం 18 వేల 230 మీటర్లకు చేరింది. అదేవిధంగా కాపర్ డ్యాం నీటిమట్టం 28 వేల 230 మీటర్లు కాగా 17 వేల 570 మీటర్ల ఎత్తుకు నీరు చేరింది. వరద నేపథ్యంలో రెండు లక్షల క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు వదులుతున్నారు. వర్షాల కారణంగా గోదావరి నదిలో చేరిన లక్ష క్యూసెక్కుల నీటిని ధవళేశ్వరం బ్యారేజీ నుంచి సముద్రంలోకి విడుదల చేశారు. దీనితో గౌతమి గోదారి నదిపాయకు అనుకుని ఉన్న లంక గ్రామాలకు వరద తాకిడి ఎక్కువగా ఉంది. ముమ్మిడి వరం పరిధిలోని పశువులంక, పల్లెవారిపాలెం. గురజాపులంక గ్రామాల భూములు కోతకు గురౌతున్నాయి.

**రాగల మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు**

అల్పపీడనం ప్రభావంతో కోస్తాంధ్రలో రాగల మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలకు అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్ర సంచాలకులు స్టెల్లా తెలిపారు. ఈ నెల 19న మరో అల్పపీడనం ఏర్పడుతుందన్నారు. రాయలసీమలో తేలకపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయన్నారు. వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ సూచించారు. గురువారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు, మిగిలిన చోట్ల ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందన్నారు. అత్యవసర సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్లు 1070, 112, 18004250101 లను సంప్రదించాలని సూచించారు. బుధవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, ఏలూరు, శ్రీసత్యసాయి తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి.

# ఉత్తరాంధ్రకు నీళ్లు

>> పథకాల ద్వారా నీళ్లు ఇవ్వాలనేది తమ ఆలోచనని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ఉత్తరాంధ్రలో పర్యటించినప్పుడు ఉమ్మడి విశాఖ జిల్లాలో పోలవరం ఎడమ కాలువ కింద ఉన్న లక్షన్నర ఎకరాల ఆయకట్టుకు వచ్చే ఏడాదికల్లా నీళ్లు అందిస్తామని చెప్పారు. పోలవరం ఎడమ కాలువ కింద ఉమ్మడి విశాఖ జిల్లాలో 1.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇప్పటికే గోదావరి కుడివైపు పట్టిసీమ ఎత్తిపోతలతో ప్రకాశం బ్యారేజికి ఏటా 80 టిఎంసిలకు పైగా నీళ్లు మళ్లిస్తున్నారు. ఎడమ కాలువ నిర్మాణం పూర్తిచేస్తే ఆ రెండు ఎత్తిపోతల పథకాల ద్వారా 5000 క్యూసెక్కుల నీళ్లు తీసుకోవచ్చనేది యోచన. పురుషొత్తపట్నం ఎత్తిపోతలతో 2,200 టీఎంసీల నీళ్లు వినియోగించుకునేందుకు ఆస్కారం ఉంది. ఏలేరు జలాశయం నిండిన తర్వాత పూర్తిస్థాయిలో ఆ నీటిని ఉత్తరాంధ్ర ఆయకట్టుకు మళ్లించవచ్చు. కొంత పుష్కర నీళ్లు తీసుకునే సౌలభ్యమూ ఉంది. పోలవరం ప్రధాన డ్యాం నిర్మాణానికి ఇంకా ఐదేళ్ల వరకు సమయం పట్టే పరిస్థితిల్లో ముందే ప్రయోజనాలు అందుకనే ప్రణాళికలో భాగంగా ఈ కసరత్తు సాగుతోంది. ఎడమ కాలువలో నీళ్లు ప్రవహించడానికి అవసరమైన పనులేంటి, అందుకు ఎంత ఖర్చవుతుందనేది లెక్కలు తేల్చారు. ప్రస్తుత గుత్తేదారులకు మళ్లీ అవే ధరలకు అప్పగిస్తే రూ.804 కోట్లతో పనులు పూర్తవుతాయని లెక్కించారు. చివరివరకు నీటిని ప్రవహింపజేసే స్థాయిలో ఈ పనులు పూర్తవుతాయి. కొత్త గుత్తేదారులకు అప్పజెబితే రూ.1,199 కోట్లు అవుతుందని లెక్కగట్టారు. తర్వాత మిగిలిన పనులు చేస్తారు. మొత్తం ఎడమ కాలువలో పూర్తిస్థాయిలో మిగిలిన పనులు పూర్తిచేయాలంటే రూ.2,050 కోట్లు ఖర్చవుతుందని తేల్చారు. ఇప్పటికే గోదావరి ఎడమగట్టుపై పుష్కర, పురషోత్తపట్నం ఎత్తిపోతల పథకాలు ఉన్నయి. వాటి నుంచి గోదావరి వరద రోజుల్లో రోజుకు 4,900 క్యూసెక్కుల నీళ్లు ఎత్తిపోయొచ్చ వెంటనే పనులు చేపట్టాలన్నది ముఖ్యమంత్రి యోచన. ఈ నేపథ్యంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులతో వరుస సమావేశాల ఏర్పాటుచేశారు. మూడు రోజుల క్రితం అధికారులతో సమావేశమైన మంత్రి అధికారుల నివేదికతో సంతృప్తి చెందలేదు. మరింత పకడ్బందీగా ప్రతిపాదనలు సిద్ధం చేసుకుని రావాలని ఆదేశించారు. ఈ క్రమంలో మంత్రివర్గ భేటీకి ముందు, ఆ తర్వాత జలవనరులశాఖ అధికారులతో రామానాయుడు సమావేశమయ్యారు. ప్లాన్ ఏ, ప్లాన్ బి అనే రెండు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. వీటితో మంత్రి దాదాపు ఏకీభవించినా మరింత సమాచారం కోరారు. ఈ ప్రతిపాదనలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి ఆయన సూచనల మేరకు పనులు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# పుంగనూరులో కాల్పులు

>> ఎంపి మిథున్‌రెడ్డి వెంట వచ్చిన వైఎస్సార్సీ నాయకులు, అక్కడ గుమికూడిన కూటమి నాయకులు కార్యకర్తల మధ్య ఘర్షణ చెలరేగింది. ఇరువర్గాలు రాళ్లు రువ్వుకున్నారు. ఈదాడులలో పలువురు రైతులకు, కూటమి నాయకులకు తీవ్ర గాయాలయ్యాయి. టీచర్స్ కాలనీలో మాజీ ఎంపి రెడ్డెప్ప ఉన్న ప్రాంతానికి పెద్దఎత్తున పోలీసు బలగాలు చేరుకుని పరిస్థితిని అదుపులోనికి తీసుకురావడానికి ప్రయత్నించాయి. అయితే, ఈవిషయమై రైతు నాయకులు, కూటమి నాయకులు మాట్లాడుతూ పుంగనూరుకు ఎంపి మిథున్‌రెడ్డి వస్తున్నాడని తెలిసి, గోపిశెట్టిపల్లి వద్ద నిరి మ్మస్తున్న ప్రాజెక్టు బాధిత రైతులు తమకు నష్టపరిహారం కోసం ఆయనతో మాట్లాడడా నికి ప్రయత్నించామన్నారు. ఈ సమయంలో వైఎస్సార్సీ నాయకులు తమపై రాళ్ళ దాడులు చేశారన్నారు. ఈసందర్భంగా పరస్పరం దాడులు చేసుకున్న సందర్భంగా వైఎస్సార్సీ వాహనాలలో మారణాయుధాలు ఉన్నట్లు గుర్తించిన రైతులు, పార్టీ కార్యకర్తలపై తీవ్ర దాడులు ప్రారంభమయ్యాయి. తొమ్మిదిమంది వరకు రైతులు కూటమి నాయకులు దాడులకు గురయ్యారు. ఈవిషయాలపై పోలీసు ఉన్నతాధికారులు మాట్లాడుతూ అసలే నాయకులపై ఆగ్రహంగాఉన్న పుంగనూరులోనికి ఎటువంటి నోటీసు లేకుండా పుంగనూరులోని రావడం వల్లనే ఈ ఉద్రిక్తత ఏర్పడిందని వివరించారు. రైతులు, కూటమి నాయకులు, ప్రజలు వందలాదిగా రెడ్డప్ప ఇంటిని చుట్టుముట్టడంతో లోపల ఉన్న మిథున్ రెడ్డి, ఆయన అనుచరులకు బయటకు వెళ్లేందుకు అవకాశం లేకపోయింది.

ఇరువర్గాల మధ్య జరిగిన దాడులలో పదికిపైగా వాహనాలుధ్వంసమయ్యాయి. మాజీ ఎంపి రెడ్డెప్ప వాహనం తగులబ డింది. ఈ నేపథ్యంలో ఎంపి మిథున్‌రెడ్డి గన్‌మెన్ రెండు రౌండ్లు గాలి లోకి కాల్పులు జరిపారు. మిథున్‌రెడ్డిపై ఆగ్రహంతో రగిలిపోతున్న వారి సంఖ్య పెరిగిపోవడంతో వందలాదిగా చేరుకున్న ఆందోళనాకారులను అదుపుచేయలేకపోలీసులు కూడా చేతులెత్తేశారు. మాజీ ఎంపి ఇంటి నుంచి ఎంపి మిథున్‌రెడ్డి బయటకు వెళ్లడం అసాధ్యం అనుకుంటున్న తరుణంలో జిల్లా కేంద్రం నుంచి హుటాహుటిన అడిషనల్ ఎస్పీ ఆరీఫుల్లా తన బలగంతో రంగంలోనికి దిగారు. ఆయన మాజీ ఎంపి రెడ్డెప్ప ఇంటిలో ఉన్న ఎంపి మిథున్‌రెడ్డిని సురక్షితంగా తన వాహనంలో తరలించారు.



వేలూరుపాడు ప్రాంతంలో వరద నీటిలో మునిగిన గ్రామాలు

# ఏలూరు జిల్లాలో భారీగా వరదలు

## ప్రమాదకర స్థితిలో పెదవాగు

## 15 గ్రామాలకు రాకపోకలు బంద్

## వాగులో చిక్కుకున్న స్కూల్ వ్యాన్, కారు

**ప్రభాతవార్త జులై 18: వేలేరుపాడు, ఏలూరు, కుక్కునూరు:** భారీ వర్షాలతో ఏలూరు జిల్లాలో లోతట్టు గ్రామాలు అతలాకుతలమయ్యాయి. తెలంగాణ సరిహద్దులోని కుక్కునూరు, వేలేరుపాడు ప్రాంతాల్లో వాగులు పొంగి కరకట్టలు తెగిపోతున్నాయి. పెద్దవాగు ప్రమాదకర పరిస్థితికి చేరింది. వాగు గట్టు తెగిపోవడంతో దాదాపు 10 గ్రామాలు ముంపుబారిన పడ్డాయి. అల్లూరి నగర్ వద్ద ఇండికా కారు కొట్టుకుపోయింది ఇందులో ప్రయాణిస్తున్న రామారావు, లింగవరపు జ్యోతి, జి.సాయికుమారి, ఆమె కుమారులు కుందన్‌కుమార్, జగదీష్‌కుమార్ సురక్షితంగా గట్టుకు చేరారు. దీంతో ఈ కుటుంబం ఊపిరితీసుకుంది. బుట్టాయిగూడెం వద్ద వాగుల్లో స్కూల్ బస్సు వరద నీటిలో చిక్కుకుపోయింది గ్రామస్తులు వారిని సురక్షితంగా గట్టుకు చేర్చారు. గుబ్బల మంగమ్మ గుడివద్ద పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నందున భక్తులు రావద్దని ఎమ్మెల్యే బాలరాజు విజ్ఞప్తి చేసారు. మేడిపల్లి, గుమ్మడిపల్లి ప్రాంతాల పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. మరోవైపు పోలవరం ప్రాజెక్టు వద్ద కూడా వరదనీరు పెరుగుతోంది. తమ్మిలేరు పొంగి ప్రవహించడంతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తమ్మిలేరును పర్యవేక్షించారు. పోలవరం వద్ద వరదనీరు పోటెత్తడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రాజెక్టు వద్ద ఎగువ నుంచి వరద నీరు చేరడంతో ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద ఎగువ నీటి మట్టం 28.80కి చేరింది. ఎగువ కాఫర్ డ్యాం వద్ద 28.230 మీటర్లు ఉండగా దిగువ కాఫర్ డ్యాంవద్ద 17.570 మీటర్లుకు పెరిగింది. వరద పెరగడంతో సముద్రంలోకి 2లక్షల పైగా క్యూసెక్కుల నీరును దిగువకు వదిలారు.

# మార్కాపురం పోలీస్‌స్టేషన్ రిమాండ్ ఖైదీ పరార్

**ఒంగోలు - ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖపట్టణం నుండి అనంతపురం తీసుకుకెళుతున్న రిమాండ్ ఖైదీ మార్కాపురం రైల్వే స్టేషన్‌లో తప్పించుకొని పరారయ్యాడు. రైలు ఆగి ఉన్న సమయంలో పోలీసుల కళ్లుకప్పి ఖైదీ పరార్ కావడంతో పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. విశాఖపట్టణం నుండి ఓ కేసు విషయంలో రిమాండ్ ఖైదీని అనంతపురం తీసుకెళుతుండగా గురువారం ఉదయం జరిగింది. గుత్తి మండలం పి.కొత్తపల్లికి చెందిన ఖైదీ నరేష్ పలుకేసుల్లో నిందితుడిగా రిమా ండ్‌లో ఉన్నాడు. గంజాయి రవాణాను యధేచ్చగా సాగిస్తూ పోలీసుకేసులో చిక్కి కటకటాల్లోకి వెళ్లాడు మార్గ మధ్యంలో మార్కాపురం రైల్వే స్టేషన్‌లో రిమా ండ్ ఖైదీ పరార్‌కావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ప్రకాశంజిల్లా పోలీసులతో పాటు గుత్తి పోలీసులను కూడా అప్రమత్తం చేశారు. పరార్ అయిన నరేష్ కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 738022
2nd Prize Rs.7000/- 29242
3rd Prize Rs.3500/-
03263 11354 27316 31384 54876
57507 60172 72000 87219 94572
4th Prize Rs.200/-
2688 4007 4169 4579 6363
6455 8402 8469 9052 9549
5th Prize Rs.100/-
0364 0469 1030 1424 1608
2936 2998 3005 4717 4759
6th Prize Rs.50/-
0288 2801 4228 6088 7194 9037
0591 2823 4322 6091 7409 9076
0665 2846 4336 6246 7551 9087
0736 2947 4370 6317 7700 9113
0741 3099 4388 6323 7723 9441
1050 3216 4402 6326 8138 9442
1178 3284 4456 6339 8162 9479
1508 3330 4787 6434 8201 9646
1538 3402 4877 6552 8221 9678
1590 3444 4940 6558 8270 9721
1686 3508 4981 6588 8378 9790
1700 3556 5026 6809 8412 9793
1817 3841 5129 6845 8546 9884
1838 3898 5496 7093 8649 9887
2249 3946 5598 7114 8659 9911
2335 3955 5825 7160 8805
2412 4152 5969 7164 8854

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 269038
2nd Prize Rs.7000/- 34089
3rd Prize Rs.3500/-
06253 11491 17301 20303 21420
24180 26202 35720 60626 80071
4th Prize Rs.200/-
1335 2361 3576 4212 6266
6375 6952 7978 8469 8871
5th Prize Rs.100/-
0564 3105 3174 3367 4553
6162 7279 7914 8785 8981
6th Prize Rs.50/-
0007 0955 2733 4538 6148 8156
0101 1090 2783 4650 6176 8193
0133 1163 2894 4784 6409 8585
0187 1180 2952 4851 6467 8934
0200 1243 3359 4939 6480 8952
0223 1306 3386 4950 6539 8976
0338 1638 3387 5010 6587 9021
0435 1718 3436 5135 6649 9405
0464 1776 3624 5192 6729 9440
0466 1924 3669 5213 6826 9729
0569 1981 3942 5215 6918 9827
0682 2222 4007 5274 7319 9848
0728 2595 4146 5310 7337 9966
0742 2619 4318 5411 7370 9975
0779 2663 4361 5718 7429 9978
0895 2667 4409 5979 7561
0920 2669 4532 6065 7643

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 738415
2nd Prize Rs.7000/- 00144
3rd Prize Rs.3500/-
08354 22334 30036 37127 39948
45881 48053 51348 82751 84875
4th Prize Rs.200/-
0495 1114 2225 2328 4394
4830 5765 6457 6875 9255
5th Prize Rs.100/-
0435 1938 3224 4271 6458
6754 7076 7099 7943 8684
6th Prize Rs.50/-
0014 1085 3483 5431 7059 8529
0136 1104 3487 5441 7072 8580
0176 1153 3567 5454 7108 8673
0235 1287 3615 5551 7151 8727
0242 1424 3663 5558 7179 8771
0250 1682 3791 5679 7509 8772
0296 1699 3950 5753 7559 8785
0411 1754 4024 5842 7676 8975
0473 1773 4135 6288 7822 8995
0561 1990 4468 6303 7906 9234
0641 2082 4502 6314 7963 9266
0656 2672 4555 6361 8045 9417
0659 2741 4630 6572 8054 9551
0674 3098 4693 6621 8221 9940
0949 3102 4842 6642 8248 9944
1017 3242 5189 6830 8255
1051 3311 5313 6858 8428

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 453243
2nd Prize Rs.7000/- 44841
3rd Prize Rs.3500/-
07947 17922 34799 49415 50110
50865 65981 67994 80229 91290
4th Prize Rs.200/-
1533 3231 3494 5068 5232
5443 5575 5811 7584 9114
5th Prize Rs.100/-
0045 0251 1601 3925 4519
6251 6566 7336 7856 9822
6th Prize Rs.50/-
0062 1515 3755 5118 6583 8148
0149 1540 3774 5144 6658 8232
0228 1631 3809 5230 6793 8299
0274 1676 3902 5255 6879 8593
0347 1801 4036 5390 6935 8730
0428 1803 4133 5412 6944 8754
0430 1963 4149 5417 7088 8894
0545 2304 4171 5592 7172 8986
0643 2368 4286 5736 7244 9185
0705 2384 4367 5801 7309 9358
0798 2393 4385 5912 7372 9544
0925 2527 4427 6003 7693 9701
0983 2586 4554 6259 7708 9784
1133 2643 4655 6285 7735 9885
1219 2716 4692 6293 7903 9939
1333 3313 4853 6315 8039
1337 3471 4944 6332 8075

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 328342
2nd Prize Rs.7000/- 46306
3rd Prize Rs.3500/-
36643 38575 50613 59814 69718
74893 76818 84580 84985 90303
4th Prize Rs.200/-
0748 1917 3626 3645 4158
4324 4863 6383 7200 8505
5th Prize Rs.100/-
0417 0672 2489 3373 4494
5403 7191 8064 8750 9598
6th Prize Rs.50/-
0003 2148 3419 5557 7249 8283
0204 2252 3499 5914 7322 8370
0223 2277 3515 5939 7325 8398
0562 2288 3675 5943 7338 8794
0604 2543 3859 5991 7509 9048
0866 2571 4249 6100 7654 9194
1133 2626 4529 6238 7701 9243
1296 2637 4833 6279 7716 9272
1446 2661 4887 6463 7722 9346
1505 2742 4920 6682 7728 9395
1648 2897 5064 6723 7744 9427
1708 2975 5102 6763 7860 9827
1814 3064 5188 6779 7880 9924
1871 3153 5241 6813 8045 9941
2043 3260 5274 6838 8197 9997
2057 3274 5422 7231 8214
2145 3302 5495 7233 8237

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 751638
2nd Prize Rs.7000/- 64459
3rd Prize Rs.3500/-
03213 18409 26882 39039 45306
48186 53959 57661 89317 98794
4th Prize Rs.200/-
0286 0746 1007 1311 1874
4344 4720 5374 6060 7564
5th Prize Rs.100/-
0993 1464 3140 5176 6608
7793 8013 9006 9384 9966
6th Prize Rs.50/-
0139 1672 3573 5311 6592 7882
0547 1820 3658 5465 6631 7914
0658 1962 3706 5491 6770 8057
0858 2044 3731 5495 6837 8270
0872 2098 3942 5633 6919 8609
0887 2291 3995 5734 6920 8867
0951 2466 4036 5852 7059 8986
0974 2601 4238 5887 7153 9022
1102 2636 4472 5894 7292 9093
1130 2647 4489 5957 7430 9294
1147 3129 4568 5976 7572 9385
1236 3171 4590 5993 7625 9466
1244 3172 4970 6025 7652 9642
1255 3380 5101 6150 7707 9650
1467 3458 5217 6444 7721 9907
1528 3535 5294 6460 7821
1567 3552 5295 6474 7827

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 526319
2nd Prize Rs.7000/- 68432
3rd Prize Rs.3500/-
11456 29941 45009 69583 81955
82907 87392 94680 98160 98687
4th Prize Rs.200/-
0283 0927 2152 3852 4170
5849 6238 7732 8982 9954
5th Prize Rs.100/-
0498 3316 3946 4932 5067
6409 7840 7987 9147 9979
6th Prize Rs.50/-
0136 2014 3386 4668 6763 8869
0195 2032 3477 4831 7212 8965
0333 2121 3611 4941 7229 9148
0726 2156 3780 5078 7441 9150
0880 2271 3813 5106 7857 9179
0899 2369 3880 5286 7900 9200
0905 2443 3936 5331 7998 9215
1141 2572 3945 5630 8020 9353
1288 2651 3954 5759 8080 9360
1352 2727 3963 5965 8106 9446
1520 2814 4019 6146 8313 9517
1620 2835 4157 6148 8458 9767
1636 2879 4338 6194 8468 9812
1650 2989 4381 6251 8528 9927
1766 3163 4465 6331 8593 9983
1811 3249 4522 6376 8695
1914 3289 4559 6544 8768

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 942401
2nd Prize Rs.7000/- 58944
3rd Prize Rs.3500/-
12335 27325 28855 34648 63498
73028 76350 88608 89905 91297
4th Prize Rs.200/-
0364 0955 2199 2616 3475
3506 3762 4764 6046 8035
5th Prize Rs.100/-
1181 2078 4048 5606 6432
6657 6970 7135 8808 9459
6th Prize Rs.50/-
0112 2178 3787 5132 6790 8512
0233 2191 3831 5362 6799 8549
0282 2329 3922 5376 6963 8832
0324 2553 3971 5409 7013 8852
0451 2624 4139 5434 7052 8868
0464 2665 4149 5552 7368 8937
0510 2673 4297 5568 7484 8967
0653 2718 4306 5579 7540 9033
0684 2953 4332 5665 7545 9369
1043 2975 4387 5750 7692 9422
1052 3062 4480 6088 7832 9708
1098 3099 4625 6108 7908 9724
1243 3172 4773 6404 8134 9777
1319 3230 4793 6419 8435 9780
1561 3347 4807 6472 8438 9875
1998 3387 4860 6678 8464
2021 3476 5019 6763 8501

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 218517
2nd Prize Rs.7000/- 75281
3rd Prize Rs.3500/-
29144 31208 31474 42843 53336
64277 64903 75723 86389 97351
4th Prize Rs.200/-
0599 1778 3753 5804 5813
6403 7200 8003 8029 8864
5th Prize Rs.100/-
0413 0537 0777 2040 7774
8577 8632 9005 9333 9821
6th Prize Rs.50/-
0156 1387 3280 4720 6671 8316
0192 1714 3305 4769 6701 8338
0252 1765 3308 4819 6763 8351
0300 1859 3498 5105 6892 8366
0647 2295 3667 5211 7227 8396
0762 2306 3697 5224 7273 8706
0833 2578 3732 5302 7507 8711
0897 2595 3825 5498 7609 9041
0949 2749 3845 5521 7656 9145
1113 2778 3875 5921 7838 9479
1125 2858 3983 5948 8078 9631
1173 2898 4086 6005 8152 9658
1190 3003 4311 6021 8181 9748
1222 3069 4315 6274 8209 9873
1269 3089 4410 6297 8218 9889
1317 3108 4580 6352 8224
1363 3149 4694 6569 8233

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 417115
2nd Prize Rs.7000/- 85147
3rd Prize Rs.3500/-
17728 28220 28545 39894 41334
52485 63489 74877 85942 96477
4th Prize Rs.200/-
0239 0845 1607 1700 2709
3272 5703 8651 8807 9985
5th Prize Rs.100/-
0494 1511 3053 4228 4736
5385 6881 7839 7988 8386
6th Prize Rs.50/-
0053 2249 3483 4846 6327 8604
0084 2334 3522 4935 6403 8669
0098 2379 3576 5058 6414 8881
0113 2386 3586 5094 6424 8977
0495 2475 3670 5107 6428 9151
0500 2682 3699 5299 6537 9175
0786 2703 3712 5314 6538 9211
1007 2711 3816 5416 6588 9218
1239 2795 3953 5504 6714 9239
1324 2797 3956 5621 6723 9471
1328 2812 4146 5645 7018 9589
1422 2840 4225 5935 7108 9715
1453 2875 4421 5944 7303 9790
1527 3036 4442 5989 7829 9795
1596 3095 4667 6011 8275 9888
1850 3106 4751 6256 8486
2158 3336 4771 6316 8566

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:18/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 262740
2nd Prize Rs.1000000/- 866979
3rd Prize Rs.7000/- 33107
4th Prize Rs.3500/-
00593 08381 09054 17458 19206
40742 52666 52826 71067 75372
5th Prize Rs.200/-
1232 1515 1682 1874 2400
3558 4455 4594 5036 5966
6th Prize Rs.100/-
2821 2998 3677 3861 3875
4476 6168 6562 7362 7642
7th Prize Rs.50/-
069 108 260 348 470
534 630 710 886 943
8st Prize Rs.100000/- 262740
9st Prize Rs. 50000/- 62740
10st Prize Rs. 30000/- 2740
11st Prize Rs. 1000/- 740
12st Prize Rs. 100/- 40
13st Prize Rs. 10/- 0

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 250651
2nd Prize Rs.1000000/- 443241
3rd Prize Rs.7000/- 01647
4th Prize Rs.3500/-
16040 17240 27068 34566 39038
47429 51468 60989 62716 81950
5th Prize Rs.200/-
0495 0685 0994 2218 3988
4045 4632 4954 5232 6733
6th Prize Rs.100/-
1181 3248 3960 4234 6146
6174 8684 8780 8839 9348
7th Prize Rs.50/-
037 182 219 302 443
563 658 769 865 987
8st Prize Rs.100000/- 250651
9st Prize Rs. 50000/- 50651
10st Prize Rs. 30000/- 0651
11st Prize Rs. 1000/- 651
12st Prize Rs. 100/- 51
13st Prize Rs. 10/- 1

# ఆస్ట్రేలియాలో ఇద్దరు తెలుగు యువకులు దుర్మరణం



**ఒంగోలు - ప్రభాతవార్త ప్రతినిధి:** అందమైన అనుభూతిని పంచే అనువైన జలపాత ప్రదేశాలు ఆస్ట్రేలియాలో పర్యాటకులను మరింత కనువిందు చేస్తుంటాయి. అందమైన ప్రదేశాలను తిలకించడమే కాకుండా వాటిలో మునగాలన్న ప్రయత్నం చేస్తూ ఎంతో మంది బలౌతున్నారు. కొండల నుండి జాలువారే జలపాతాలు ఆస్వాదిస్తుంటే ఓ తీయటి మధురానుభూతి కలుగుతుంది. ఆస్ట్రేలియా దేశంలోని క్రీన్‌ల్యాండ్ ప్రాంతంలో జరిగిన ఘోర విషాద సంఘటన ఇద్దరు తెలుగు యువకులను బలితీసుకుంది. జలపాతాన్ని ఆస్వాదిస్తునే ముగ్గురు యువకులు జలపాతంలోకి దిగారు. ఒకరిని రక్షించబోయి ఒకరు ఇద్దరు మృత్యువాత పడగా మరొక స్నేహితుడు కొన ఊపిరితో ప్రాణాపాయం నుండి బయట పడ్డారు. ఇద్దరు తెలుగు యువకులు మృత్యువాత సంఘటన విషాధచాయలోకి నెట్టివేసింది. ఇద్దరు యువకులు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారిగా ఆస్ట్రేలియా గుర్తించింది. సెలవుదినం కావడంతో ఆస్ట్రేలియాలో ఉన్న క్రీన్‌ల్యా ఒడ్ తిలకించ వెళ్లి ఆ ఇద్దరు యువకులు మృత్యువాతకు గురైనారు. మృతి చెందిన వారిలో కందుకూరికి చెందిన చైతన్య(35) గుంటూరులో బిటెక్ పూర్తి చేసి ఎంఎస్ కోసం ఆస్ట్రేలియాకువెళ్లారు. చదువు పూర్తి అయిన తరువాత వృత్తిరీత్యా అక్కడే స్థిరపడ్డారు. గుంటూరుకు చెందిన యువతిని వివాహమాడిన చైతన్య అక్కడే ఉద్యోగం చూస్తూ స్థిరపడిపోయారు. చైతన్యతో పాటు బాపట్ల జిల్లాకు చెందిన సూర్యతేజ జలపాతంలో దిగి ప్రమాదంలో చిక్కుకోవడంతో అతనిని కాపాడే ప్రయత్నంలో చైతన్యతో పాటు ఇద్దరు మునిగి కొట్టుకుపోయారు. పోలీసులు హెలికాప్టర్ ద్వారా గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహాలు లభ్యమయ్యాయి. ఈ దుర్ఘటన వివరాలు పూర్తి స్థాయిలో తెలియాల్సి ఉంది.

# పట్టాలు తప్పిన రైలు

>> 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మొత్తం23 కోచ్‌లలో 21 కోచ్‌లు పట్టాలనుంచి తప్పడంతో ఈ ప్రమాదం జరిగిందని చెపుతున్నారు. వీటిలో ఐదు ఎసి కోచ్‌లు ఒక జనరల్ కంపార్టుమెంట్, ప్యాంట్రీకార్‌కూడా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో ఈప్రమాదం సంభవించింది. ప్రమాదానికి గలకారణాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంతో ఇదే రూటులో వెళుతున్న 11 రైళ్లను బదలాయించారు. రెండు రైళ్లను రద్దుచేసారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలలోని చండీగఢ్, డిబ్రూగర్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. గురువారం మధ్యాహ్నం 2.35 గం.ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు మృతిచెందగా దాదాపు 20మందికి పైగా గాయపడినట్లు యూపీ ఉపముఖ్యమంత్రి బ్రజేశ్ పాథక్ తెలిపారు. ఈ రైలు చండీగఢ్ స్టేషన్ నుంచి అస్సాంలోని డిబ్రూగర్‌కు బయల్దేరింది. గురువారం మధ్యాహ్నం యూపీలోని ఝులాహి రైల్వేస్టేషన్‌కు కొన్ని కిలోమీటర్ల దూరంలో ప్రమాదానికి గురైంది. నాలుగు ఏసీ బోగీలు సహా 12 బోగీలు పట్టాలు తప్పాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. సమాచారమందుకున్న స్థానిక పోలీసులు, అధికారులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. 15 అంబులెన్స్‌లు, మెడికల్ బృందాన్ని సిద్ధంగా ఉంచారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం గురించి తెలియగానే యూపీ ముఖ్యమంత్రి యోగిఆదిత్యనాథ్ సంబంధిత యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. అటు అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ కూడా దీనిపై స్పందించారు. పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదం కారణంగా ఈ మార్గంలో ఇతర రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

అలాగే ఉత్తరప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో సహాయ కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రత్యేకమొబైల్ నంబర్లు కూడా ఇచ్చారు. గోండా, లక్నో, మరియాని, సిమాల్‌గురి, టిన్సుకియా, దిబ్రూఘర్ ప్రాంతాల్లో ఈ సహాయ కేంద్రాల్లో నిరంతరం సమాచారం అందిస్తుంటారని రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. గోండా గోరక్‌పూర్ ప్యాసింజర్ రైలును రద్దుచేసారు. గోండా గోరక్‌పూర్ రెండో ప్యాసింజర్‌సర్వీసు కూడా రద్దయింది. న్యూఢిల్లీ వైశాలి ఎక్స్‌ప్రెస్, సప్త క్రాంతి ఎక్స్‌ప్రెస్, హైరా ఖాగోడామ్‌బాగ్ ఎక్స్‌ప్రెస్, రక్సౌల్ ఆనంద్ విహార్ సత్యాగ్రహ ఎక్స్‌ప్రెస్, దర్భంగా న్యూఢిల్లీ బీహార్ సంపర్క్‌క్రాంతి ఎక్స్‌ప్రెస్, గోరక్‌పూర్ భటిండా గోరక్‌దామ్ ఎక్స్‌ప్రెస్, కటిహార్ అమృత్‌సర్ ఆమ్రపాలి ఎక్స్‌ప్రెస్, జయానగర్ అమృత్‌సర్ ఎక్స్‌ప్రెస్, రక్సౌల్ ఆనంద్ విహార్ టెర్మినల్ సత్యాగ్రహ ఎక్స్‌ప్రెస్, గౌహతి జమ్ము తావి అమర్‌నాథ్ ఎక్స్‌ప్రెస్‌ల రూట్లను మార్చి నడిపించారు. ఈ ప్రమాదం కారణంగా ఈరూటులో రైళ్లరాకపోకల్లో విపరీత జాప్యం నెలకొంది. ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించారు.

మృతుల కుటుంబాలకు పదిలక్షల రూపాయలు, తీవ్రస్థాయి గాయాలయిన వారికి 2.5 లక్షలు, స్వల్పగాయాలపాలయినవారికి 50 వేల రూపాయలు చొప్పున పరిహారం అందించేందుకు ఆదేశాలు జారీ అయ్యాయి.

## వారం - వర్జ్యం

తేది : 19-07-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
త్రయోదశి రా.7.42
మూల రా.2.54
వర్జ్యం రా.11.14-12.48, 2) రా.1.21-2.55
దు.ఉ.8.27-9.19, 2) మ.12.48-1.40
శుభసమయం : ఉ.9.15-10.05,
సా.6.00-6.45
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి. ఇంటాబయటా ఎదురైన చికాకులు తొలుగుతాయి.

**వృషభం :** మానసిక ప్రశాంతత పొందుతారు. పనులలో విజయం సాధిస్తారు.

**మిథునం:** మీ మాటకు విలువ పెరుగుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు.

**కర్కాటకం :** పనులలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**సింహం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల నుండి శుభవార్తలు వింటారు.

**కన్య :** దూర ప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. భూ, గృహ యోగాలు పొందుతారు.

**తుల :** రుణాలు తీరుస్తారు. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయి. పనుల్లో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆత్మీయులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**ధనుస్సు:** కొత్త పనులకు శ్రీకారం చుడతారు. ఆర్థిక ప్రగతి సాధిస్తారు. మీ మాటకు పలుకుబడి పెరుగుతుంది.

**మకరం:** నూతన పరిచయాలు కలుగుతాయి. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా వుంటాయి. పనుల్లో జాప్యం జరుగుతుంది.

**మీనం :** పనులు పూర్తి చేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సాగునీటి పనులపై జలవనరుల శాఖ దృష్టి

## మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు



**విజయవాడ, జూలై 18,ప్రభాతవార్తప్రతినిధి:** సాగునీటి అత్యవసర పనులపై జలవనరుల శాఖ దృష్టి సారించిందని ఏపీ జలవనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మలరామానాయుడు తెలిపారు.గత ప్రభుత్వ రాష్ట్రంలో సాగునీటి వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చిచిందన్నారు.ఐదేళ్లుగా జగన్ ప్రభుత్వం అనేక నిర్వహణ పనులనూ నిర్లక్ష్యం చేసింది. ఏ ప్రాజెక్టులోనూ గేట్లకు గ్రీజు కూడా పూయని పరిస్థితులు ఉన్నాయి. మంత్రి డాక్టర్ నిమ్మల మీడియాతో మాట్లాడుతూ పట్టిసీమ పథకాన్ని గత ప్రభుత్వం మూలన పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం పట్టిసీమ ద్వారానే డెల్టాకు మంచినీరు.సాగునీరు అందిస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టు సంబంధించి పనులు ముమ్మరం చేసే దిశలో చర్యలు జరుగుతున్నాయన్నారు.ఇందుకు సంబంధించి విదేశీనిపుణుల నివేదిక రావాల్సి ఉందన్నారు.ఈ పరిస్థితుల్లో వర్షాలు పెరిగి వరదలు రాకముందే, కాలువలకు నీళ్లు వదలక ముందే అత్యవసర పనులు చేయాలని నిర్ణయించారు.అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయినప్పుడు ఉన్న అధికారులు ఎవరు,పింఛా ప్రాజెక్టు నిండిపోయి అన్నమయ్యకు అంచనాకు మించి వరద వస్తుంటే ఎందుకు చూస్తూ కూర్చున్నారు. ప్రవాహం ఎప్పుడు వస్తుందో, డ్యాం గేట్లు ఎప్పుడు ఎత్తాలో అధికారులకు తెలుసు కదా, డ్యాం కింద ఇసుక నిల్వలు ఉన్నాయని, పొక్లెయిన్లు, వాహనాలు ఉన్నాయని తెలియదా, గేట్లు ఎత్తకపోవడం వల్ల రెండు ఊళ్లు కొట్టుకుపోయాయి 30 మందికి పైగా చనిపోయారు. బాధ్యతాయుతమైన అధికారులు ఇలా ఉంటే ఎలా అని అనే దిశలో ఆలోచన చేసామన్నారు.జలవనరుల శాఖను ప్రక్షాళన చేస్తామన్నారు. ప్రకాశం బ్యారేజీకి అది బ్యాలెన్సింగ్ జలాశయం. మొత్తం 45 టీఎంసీల పూర్తిస్థాయి నిల్వఉండాల్సిన ప్రాజెక్టులో 0.5 టీఎంసీలే ఉన్నాయి. రాజకీయాల కోసం నీళ్లను ఇలా ఇష్టమొచ్చినట్లు వాడేయడం తప్పు కాదా, మంచి నీటికి నీళ్లు దాచుకోకుండా ఇలా ఎమ్మెల్యేలు చెప్పారని నీళ్లు ఇచ్చేస్తే ఎలా అని ఆయన ప్రశ్నించారు. వర్షాలు లేకపోవడం వల్ల పులిచింతల ఖాళీ అయిందని అధికారులు సమాధానం చెప్పారు. పట్టిసీమను ఉపయోగించుకుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా అని మంత్రి రామానాయుడు నిలదీశారు. చంద్రబాబు అప్పట్లో ముందుచూపుతో పట్టిసీమ నిర్మించినందున ఇప్పుడు కృష్ణా డెల్టాకు మంచినీళ్లు ఇవ్వగలుగుతున్నామని, లేకపోతే ఎంత దారుణ పరిస్థితులు ఉండేవని ఆయన అధికారులను ప్రశ్నించారు. పులిచింతల, గుండ్లకమ్మ గేట్లు కొట్టుకుపోవడం తదితర అంశాలపై అధికారులకు కీలకాదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.సాగునీటి వ్యవస్థను గాడిలో పెడతామని,పెండింగ్ ప్రాజెక్టులను సీఎం చంద్రబాబుతో చర్చించిన తరువాత ఒక క్రమపద్ధతిలో ఉపయుక్తంలోకి తీసుకుని వస్తామన్నారు.

# ఇంజనీరింగ్ కనీస ఫీజు రూ.3వేలు పెంపు

**విజయవాడ.జూలై18,ప్రభాతవార్తప్రతినిధి:**ఇంజినీరింగ్ కళాశాలలకు కనీస ఫీజును ప్రభుత్వం రూ.43 వేలకు పెంచింది. గత ప్రభుత్వంలో ఫీజులు తగ్గించడంపై యాజమాన్యాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. ఉన్నత విద్య నియంత్రణ పర్యవేక్షణ కమిషన్ గతేడాది జూన్‌లో సిఫారసు చేసిన ఫీజులను అమలు చేయాలని న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. కనీస ఫీజు రూ.45 వేలు ఇవ్వాలని యాజమాన్యాలు కోరగా రూ.43 వేలు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ఈ నెల 7న కనీస ఫీజు రూ.40 వేలుగా నిర్ణయిస్తూ మొదట ఉత్తర్వులు జారీ చేసింది. దీని ప్రకారమే కౌన్సెలింగ్‌లో కళాశాలల ఫీజులను పెట్టారు. సీట్లు కేటాయించడానికి ఒక రోజు ముందు ప్రభుత్వం కనీసం ఫీజును రూ.43 వేలు చేసేందుకు అంగీకరించడంతో కౌన్సెలింగ్‌లో ఫీజులను ఈ మార్పు చేశారు. సీట్లు పొందిన అభ్యర్థులకు ఇచ్చిన లేఖల్లో కనీస ఫీజు రూ.43 వేలుగా ప్రభుత్వం పేర్కొంది.

# తిరుమల సమాచారం

## కపిలేశ్వరుని పవిత్రోత్సవాలు ఆరంభం



**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్‌కు అనుబంధంగా ఉన్న ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో గురువారం పవిత్రోత్సవాలు వేడుకగా ఆరంభమయ్యాయి. మూడురోజులు జరిగే ఈ పవిత్రోత్సవాల్లో తొలిరోజు గురువారం పంచమూర్తులైన కపిలేశ్వరస్వామి, కామాక్షిఅమ్మ, విఘ్నేశ్వరస్వామి, సుబ్రమణ్య స్వామి, చండికేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు పాలు,పెరుగు, తేనె,చందనం, కొబ్బరిజలంతో సుగంధద్రవ్యాలతో విశేషంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం పవిత్రప్రతిష్టచేశారు. ఉత్సవాల్లో తెలిసీ తెలియక అర్చకులు, అధికారులు, భక్తులవల్ల జరిగిన దోషాల నివారణకు, ఆలయ పవిత్రతకు ఈ ఉత్సవాలు జరిపిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్ర బాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ కృష్ణవర్మ, ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

# ఎఎన్‌యు ఇన్‌చార్జి వైస్ చాన్సలర్‌గా ప్రొఫెసర్ గంగాధర్‌రావు నియామకం



**ఆచార్య నాగార్జున విశ్వ విద్యా లయం, జూలై 18,ప్రభాతవార్త** : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి నూతన ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్‌గా సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ కంచర్ల గంగాధరరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.ఈ మేరకు గురువారం ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరభ్ గౌర్ జీవో ఆర్‌టి నెంబర్ 122 విడుదల చేశారు.తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ప్రొఫెసర్ గంగాధరరావు ఇన్‌చార్జ్ వైస్‌చాన్సలర్‌గా విధులు నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీల వైస్ చాన్సలర్‌లు స్వచ్ఛందంగా తమ పదవులకు రాజీనామా చేసిననేపథ్యంలో ప్రభుత్వం వారి స్థానాల్లో తాత్కాలికంగా పలువురు సీనియర్ ప్రొఫెసర్లను ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్లుగా నియమించింది.ఈ క్రమంలో ఏఎన్యూలో సీనియర్ ప్రొఫెసర్‌గా ఉన్న గంగాధర్‌రావు ఇక్కడ నియమితులయ్యారు. నూతన వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గంగాధరరావు 1964లో జన్మించారు.1990నవంబర్ 9వ తేదిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అధ్యాపక వృత్తిని చేపట్టారు.2011లో ఆయన "ఎనాలసిస్ అండ్ గేమ్ థీరటికల్ అప్రోచ్ ఆఫ్ టిసిపి ఎస్‌వై ఎన్ ఫ్లూడింగ్ ఫర్ వెబ్ సర్వర్స్" అనే అంశంపై పిహెచ్‌డి పొందారు.

క్లౌడ్ కంప్యూటింగ్, కంప్యూటర్ నెట్‌వర్క్స్,సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, ఆపరేటింగ్ సిస్టమ్స్,మిషన్ లెర్నింగ్ వంటి అంశాలపై ఆయన విరివిగా పరిశోధనలు చేశారు.ఇప్పటికే 10మంది ఆయన నుంచి పరిశోధన డిగ్రీలను పొందగా మరో 12మంది పిహెచ్‌డిలు చేస్తున్నారు.అండర్ గ్రాడ్యుయేషన్ స్థాయిలోనే శనగల ప్రమీల డిగ్రీ కళాశాల నుంచి బెస్ట్ స్టూడెంట్‌గా అవార్డును పొందారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ

## - చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవాలని ప్రయత్నిస్తే కఠినచర్యలు :హోంమంత్రి అనిత



హోంమంత్రి వంగలపూడి అనిత

**సచివాలయం,జూలై 18,ప్రభాతవార్త** : ప్రజలు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు చట్టాన్ని ఉల్లంఘించకుండా సంయమనం పాటించాలని హోంమంత్రి వంగలపూడి అనిత వివరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు (లా అండ్ అర్డర్) ఆటంకం కలిగించేందుకు అరాచక శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని,అలాంటి వారు ఎవరైనా ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి అన్నారని హోంమంత్రి అనిత తెలిపారు. క్రిమినల్స్‌ను దండించే విషయంలో పార్టీలు, కులాలను పరిగణనలోనికి తీసుకునే ప్రసక్తే లేదని,శాంతి భద్రతల పరిరక్షణకోసం కఠినచర్యలు తీసుకుంటామని చెప్పారు. సామాన్య ప్రజల జీవనానికి ఎటువంటి ఆటంకం లేకుండా పోలీసులు రక్షణ కల్పించాలని, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు.మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలపై క్షుణ్ణంగా అధ్యాయనం చేస్తున్నామని,ఎక్కువగా దగ్గరి బంధువుల ద్వారానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు.మహిళా, శిశు సంక్షేమ,విద్యా,పోలీసు శాఖల సమన్వయంతో స్పెషల్ డ్రైవ్‌కు కమిటిని నియమించి, విద్యార్థినులతో పాటు తల్లిదండ్రులకు కూడా అత్యాచారాలకు ఆస్కారం ఉన్న కారణాలపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు మంత్రి అనిత తెలిపారు.

# తిరుమలకొండపై కుళ్లిన కూరగాయలు, నాసిరకం ఆహారపదార్థాలు

## - బాలాజీభవన్ హోటల్ వంటగది మూసివేత



**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** నాసిరకం ఆహారం...నాణ్యత లేని కూరగాయలు, పరిశుభ్రత పాటించిన హోటళ్ళు...ఇదీ పుణ్యక్షేత్రం తిరుమలకొండపై జరుగుతున్న వ్యాపారుల అక్రమాలు. వరుసగా వీటిపై భక్తుల నుండి టిటిడి అధికారులకు ఈమెయిల్ ఫిర్యాదులు రావడంతో ఏకంగా టిటిడి ఇఒ జె.శ్యామలరావు, ఫుడ్‌సేఫ్టీ విభాగం ఎఫ్‌ఎస్‌డి డైరెక్టర్ పూర్ణచంద్రరావుతో కలసి తిరుమల లోని కౌస్తుభం విశ్రాంతి భవనం సమీపంలోని బాలాజీ భవన్ హోటల్‌ను గురువారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో హోటల్‌లో తయారుచేస్తున్న ఆహారపదార్థాలు, ముడిసరుకుల నిల్వ, బంగాళాదుంపలు, కాలీఫ్లవర్, కొన్ని కిరాణా సామాగ్రితో సహా నాసిరకంగా ఉన్నట్లు గుర్తించారు.ఈ హోటల్‌లో భోజనం చేసిన భక్తులు అస్వస్థతకు గురయ్యారని, యాత్రికుల నుండి ఫిర్యాదు రావడంతో వెంటనే హోటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశామన్నారు. నాణ్యత, శుభ్రత పాటించడంలేదని అపరిశుభ్రత మధ్య హోటల్ నిర్వహిస్తున్నారని ఇఒ శ్యామలరావు తెలిపారు. భక్తులకు తిరుమలలోని హోటల్ యాజమాన్యం రుచికరమైన ,శుభ్రతతో కూడిన ఆహారపదార్థాలు అందించాలని, తినుబండారాల తయారీలో నిబంధనలు పాటించాలన్నారు. ఈ హోటల్‌లో పూర్తిగా ఆహారభద్రతా నిబంధనలు పాటించడంలేదని గుర్తించామన్నారు. కుళ్ళిన కూరగాయలు, ముందురోజు వండిన ఆహారం, పలుమార్లు ఉపయోగించిన వంటనూనె.ఎఫ్ఎస్‌డి అధికారుల నిబందనలకు విరుద్ధంగా ఉండటం గమనించారు. తదుపరి హోటల్ వంటగదిని మూసివేసినట్లు ఇఒ తెలిపారు. తిరుమలలో భద్రత నియమాలు పాటించేలా చూడటానికి 'ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్'ను ప్రారంభించారు. ఈ ప్రత్యేకమైన వాహనం ఆహారం, తాగునీటిని పరీక్షించేందుకు ల్యాబ్‌ను కలిగిఉంది. ఈ తనిఖీల్లో టిటిడి ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్టేట్ అధికారిణి విజయలక్ష్మి, ఎఇఒ రెవెన్యూ నారాయణచౌదరి, తిరుపతి జిల్లా ఫుడ్‌కంట్రోలర్ వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్‌జిల్లా ఫుడ్ కంట్రోలర్ గౌస్ మొహియుద్దీన్, పశ్చిమ గోదావరి జిల్లా ఫుడ్‌కంట్రోలర్ శ్రీనివాసరావు, తిరుమల ఫుడ్ సేఫ్టీ అధికారి జగదీష్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ రాక్షస పాలన కొనసాగుతోంది

## - వినుకొండలో పార్టీ యువజన నాయకుడి హత్య కిరాతకం
## - వైఎస్సార్సీ నేత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



**ఉరవకొండ, జూలై 18 ప్రభాతవార్త** రాష్ట్రంలో టీడీపీ-బీజేపీ-జనసేన కూటమి ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తోందని అధికారంలోకి వచ్చిన రోజు నుండే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను టార్గెట్‌గా చేసుకొని దాడులు జరుగుతున్నాయని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి వాపోయారు. గురువారం ఆయన ఈ మేరకు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. పుంగనూరులో మాజీ పార్లమెంటు సభ్యుడు రెడ్డప్పను పరామర్శించడానికి పార్లమెంటు సభ్యుడు మిధున్‌రెడ్డి ఆయన ఇంటికి వెళ్లగా ఎంపీ, మాజీ ఎంపీలపై టీడీపీ మూకలు దాడి చేయడం హేయమైన చర్యన్నారు. వినుకొండలో పట్టపగలే రోడ్డు మీద వైఎస్సార్ సీపీ యువజన విభాగం నాయకుడు రషీద్‌ను అతి కిరాతకంగా చంపడం దారుణ మన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై రోజూ అనేక దాడులు జరుగుతున్నాయని రాష్ట్రంలో శాంతి భద్రతలు కనబడటం లేదన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడులు చేసిన వారిపై కేసులు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని వై.విశ్వేశ్వర రెడ్డి డిమాండ్ చేశారు.

# మండపేటలో భారీవర్షం - విద్యార్థులు, ఉద్యోగుల అవస్థలు

**కోనసీమ జిల్లా బ్యూరో, జూలై 18, ప్రభాతవార్త :** మండపేటలో గురువారం ఎడతెరిపి లేని వాన కురిసింది. ఈ భారీవర్షంకు లోతట్టు ప్రాంతాలు, వీధులు జలమయం అయ్యాయి. ముఖ్యంగా గాంధీనగర్, పార్థసారథి నగర్, బిక్కిన అమ్మన్న నగర్, వాటర్ వర్క్స్ ఏరియా, కొండయ్య బిటు, రైతుబజార్, సైదనిపేటలోని కొన్ని వీధులు వర్షంతో నిండిపోయాయి. డ్రైన్లో నీరు వెళ్లకపోవడంతో మురుగునీరు పొంగి రోడ్‌లు, హైవేలపై ప్రవహించింది. చెత్తాచెదారాలు, ప్లాస్టిక్ కవర్లు అడ్డుపడి నీరు కదల్లేదు. ఇక పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు వర్షంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సరిగ్గా స్కూల్‌కు వెళ్లే సమయంలో జోరున వర్షం కురిసింది. పిల్లలు, వారి తల్లిదండ్రులు వర్షంలో తడిసి ముద్దవుతూ పాఠశాలలకు వెళ్ళిన పరిస్థితి కనిపించింది. ఇక ఉద్యోగులు, రోజు వారీ కూలీ పనులకు వెళ్లే వారు సైతం వర్షం వల్ల తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొద్దిగా వర్షం తెరిపి ఇచ్చినప్పటికీ గురు, శుక్ర వారాల్లో మండపేటకు భారీ వర్షాలు ముంచెత్తే అవకాశం ఉంటుందని వాతావరణ నిపుణులు


# ఇక శ్రీవాణి బ్రేక్ దర్శనాలు పరిమితం !

## - ఆఫ్‌లైన్‌లో ఐదునెలలుగా జారీచేసిన అపరిమితానికి కోత
## - 22నుండి ఆఫ్‌లైన్‌లో వెయ్యిటిక్కెట్లు మాత్రమే

**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామిని మరింత దగ్గరగా, సంతృప్తికరంగా దర్శనం చేసుకునేందుకు వీలుగా తిరుమల తిరుపతి దేవస్థానమ్ దాతలైన భక్తులకు కల్పించిన శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలు ఇకపై పరిమితంగానే జారీచేయనుంది. రోజువారీగా ఆఫ్‌లైన్‌లో వెయ్యిటిక్కెట్లు మాత్రమే జారీచేసి ఇందులో రేణిగుంట విమానాశ్రయంలో 100 టిక్కెట్లు, తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో కౌంటర్లవద్ద మొదట వచ్చిన వారికి మొదట ప్రాతిపదికన 900 టిక్కెట్లు మాత్రమే జారీ చేయనున్నారు. ఈ పరిమితం గత ఐదునెలల తరువాత యథాథధంగా అమలు చేసేందుకు టిటిడి అధికారులు నిర్ణయించారు. ప్రతిరోజూ కలియుగప్రత్యక్ష దైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని 90వేలమంది వరకు భక్తులు దర్శనం చేసుకుంటున్నారు. వీరిలో ఆర్జితసేవలు, విఐపి బ్రేక్ దర్శనాలు, ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ ,ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శనాలు ఇలా శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలు భక్తులు పొందుతున్నారు. వీటిలో శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలు కోసం డబ్బున్న ధనవంతులు 10వేల రూపాయలు విరాళాల రూపంలో, 500 రూపాయలు బ్రేక్ దర్శనం టిక్కెట్ కోసం ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో చెల్లిస్తారు. అయితే గత మార్చినెలలో ఎన్నికల కోడ్ అమలుకావడంతో ,రాజ్యాంగపరిధిలోని ప్రముఖుల , ప్రజాప్రతినిధులసిఫార్సు లేఖలపై ఎలాంటి విఐపి బ్రేక్ దర్శనాలు, దర్శనాలు జారీచేయబడలేదు. దీంతో కేంద్ర ఎన్నికల సంఘం అనుమతితో శ్రీవాణి ట్రస్ట్‌బ్రేక్ దర్శనాలను రోజుకు కేటాయించే వెయ్యి టిక్కెట్లను అపరిమితంగా ఎంతమంది వచ్చినా రోజువారీగా 2వేల టిక్కెట్లు వరకు ప్రముఖులకు జారీచేశారు. గత ఐదునెలలుగా ఈ విధానం అమలైంది. డబ్బున్న ధనవంతులు తిరుమలకు చేరుకుని తమకు ఇష్టమైన సమయంలో శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు పొంది శ్రీవారిని దర్శనం చేసుకుంటూ వచ్చారు. రోజుకు సరాసరి 2,500వేల నుండి 3వేల వరకు శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు జారీచేసి భక్తులు దర్శనం చేసుకున్నారు. ఇప్పుడు తిరుమలకు వస్తున్న సామాన్య భక్తులసంఖ్య అనూహ్యంగా పెరుగుతుండటం, సర్వదర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లో వేచిఉండటం, విఐపి బ్రేక్ దర్శనాల సమయం పెరుగుతుండటం వంటి కారణాలతో శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాల టిక్కెట్లుకోత వేయాలని భావించారు. ఇదివరకు అపరి మితంగా జారీ చేస్తూ వచ్చిన శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లను 22వతేదీ సోమవారం నుండి పరిమితంగా ఆఫ్‌లైన్‌లో రోజుకు తిరుమలలోని జెఇఒ కార్యాలయం, రేణిగుంట విమానాశ్రయంలో మాత్రమే వెయ్యి జారీచేస్తారు. ఈ టిక్కెట్లను కరెంట్ బుకింగ్ కౌంటర్‌లో అందుబాటులో ఉన్న వరకు భక్తులు పొందే వీలుకలుగుతుంది. ఇక ఆన్‌లైన్‌లో రోజుకు 500 టిక్కెట్లు శ్రీవాణి మూడు నెలలముందుగానే జారీచేస్తున్న విషయం విదితమే. ఇప్పుడు శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలను 22వతేదీ నుండి రోజుకు తిరుమలలో 900 టిక్కెట్లు మాత్రమే జారీచేస్తారు.

# స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉంది

## - రాష్ట్రానికి అన్ని విధాలా సాయం :కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ



**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ ప్రజలకు సంక్షేమపథకాలు అమలుచేసి,అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నారని కేంద్రరోడ్లు, జాతీయరహదారుల శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ తెలిపారు. రాష్ట్రానికి అన్ని విధాలా కేంద్రం సాయం అందిస్తుందని, రోడ్ల అభివృద్ధికి సహకారం ఇస్తామన్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు ఎంతో సంతోషంగా ఉందని, స్వామి ఆశీస్సులతో ప్రజలకు అంతా శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు గడ్కరీ తెలిపారు. గురువారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. కేంద్రమంత్రి వెంట బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.

# శ్రీవారి ఆశీస్సులందుకున్నా

## - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్



**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్ తెలిపారు. గురువారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానివి అన్నీ మంచిపనులే

## - తెలంగాణ ప్రజాప్రతినిధులు



**తిరుమల,జులై 18ప్రభాత వార్తప్రతినిధి:** తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిపాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, మరిన్ని సంక్షేమ పథకాలు, హామీల అమలు జరుగుతాయని ఎం ఎల్ సిలు అన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం తిరుమల ఆలయంలోనికి తెలంగాణా ఎంఎల్‌సి ప్రభాకర్‌రావు, మహీందర్‌రెడ్డి కుటుంబసభ్యులతో కలసి వేర్వేరుగా పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి చెరువుల స్థిరీకరణ ముఖ్యం

## ఐదేళ్లుగా ఒక్క రూపాయి వెచ్చించలేదా? తెలుగుగంగ సమీక్షల్లో ఎమ్మెల్యే



ఇరిగేషన్ ప్రాజెక్టుల సమీక్షల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అధికారులు

**శ్రీకాళహస్తి,జూలై 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యవసాయక ప్రధాన ప్రాంతం ఉమ్మడి చిత్తూరుజిల్లాల్లో అత్యధిక పాడిపంటలు పండించేప్రాంతాలు. ఇక్కడ ఏటా రైతులు ంరెండుమూడు పంటలు పండిస్తున్నారు. ఇక్కడ వ్యవసాయం చెరువులు, బోర్ల మీద ఆధారపడి సాగుతుందని కాబట్టి రైతుల సంక్షేమానికి చెరువులను స్థిరికరణ చేయటం ఎంతో ముఖ్యమని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం పంచాయతీరాజ్ అతిథి గృహంలోని సమావేశ మందిరంలో ఇరిగేషన్, తెలుగు గంగ శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. ఇరిగేషన్ సమీక్షా సమావేశంలో అధికారులు అందించిన నివేదికలను పరిశీలించిన శాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఐదేళ్ళుగా ఒక్కరూపాయి వెచ్చించిలేదా? అని ప్రశ్నించారు. లేదు అని అధికారులు వివరించారు. అంతేకాక మీడియం ఇరిగేషన్ కు సంబంధించిన ంరెండు ప్రాజెక్టులకు సంబంధించి చేసిన పనులకు బిల్లులుచెల్లించకపోవటంతో కాంట్రాక్టర్లు పనులు ఆపేశారని అధికారులు వివరించారు. దాంతో శాసనసభ్యుడు అవాక్కయ్యారు. ఇంత దారుణమా? అని ఆవేదన వ్యక్తం చేసారు.ఎస్ ఎస్ కెనాల్‌కు సంబంధించి స్థాయిని ప్రశ్నించారు.ఇక మల్లిమడుగు రిజర్వాయర్ పనులకు సంబంధించి వివరాలు అడిగారు. శ్రీకాళహస్తిని సస్యశ్యామలం చేయటానికి సంబంధించిన వాలగల మంద ప్రాజెక్టుకు సంబంధించి రూ.1.5కోట్లుతో పను చేపట్టారని రూ.50లక్షలు పనులు చేసారని అయితే చెల్లింపుల్లేక పోవవటంతో కాంట్రాక్టర్ పనులు ఆపేశారన్నారు. ఇక తొండమనాడు చెరువుకు సంబంధించి రూ.3కోట్లతో పనులు చేపట్టారన్నారు. రెండు సంవత్సరాలుగా చెల్లింపుల్లేకపోవటంతో కాంట్రాక్టర్ పనులు ఆపేశారన్నారు. రూ.1.5 కోట్లు బిల్లులు రావాల్సి ఉందని ఇఇ మదన గోపాల్ వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని స్వర్ణముఖి ఆనకట్ట వద్ద అభివృద్ధికి సంబంధించి గతంలో జపాన్ నిధులతో రూ.43కోట్లతో ఆధునీకరణకు టెండర్లు పిలిచి ఖరారు చేసారని ఇఇ మదనగోపాల్ ఎంఎల్‌ఏ దృష్టికి తెచ్చారు.అయితే ఎన్నికల తరువాత ప్రభుత్వం మారటంతో కాంట్రాక్టర్ జాప్యం చేసారని వివరించారు. ప్రస్తుతం పనులు చేపట్టటానికి కాంట్రాక్టర్ సిద్ధంగా ఉన్నారని వివరించారు. మెగా సంస్థ చేపట్టిన మేర్లపాక లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు సంబంధించి శాసనసభ్యుడు ప్రశ్నించగా రూ.260కోట్ల పనులు వివిధ దశల్లో ఉందని డిఇఇ విజయకుమార్ వివరించారు.

వార్త

పని చేయడం అలవాటైతే ఆ తరువాత అది లేకుండా ఉండడం కష్టమవుతుంది. ఈ ప్రపంచంలో ప్రతి విషయం పనిమీదే ఆధారపడి ఉంటుంది.

-థామస్ ఫుల్లర్

# భయపెడుతున్న వీధికుక్కలు!

వీధి కుక్కలు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఎప్పుడు,ఎక్కడ,ఎవరిమీద దాడి చేస్తాయోఊహాకందని పరిస్థితులు నెలకొన్నాయి. గత నాలుగైదు నెలలుగా దేశవ్యాప్తంగానూ, ప్రధానంగా తెలంగాణలో ఈ కుక్కలదాడులు పెరిగిపోతున్నా నియంత్రించాల్సిన అధికారగణం సమీక్షలు,సమావేశాలతో కాలం గడుపుతూ చేతులు దులుపుకుంటున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. చివరకు ఈ విషయంలో న్యాయస్థానాలు జోక్యం చేసుకున్నా పరిస్థితి మెరుగుపడడం లేదు. గత ఏడునెలల్లో ఒక్క తెలంగాణ రాష్ట్రంలో దాదాపు పదిహేను మందికిపైగా కుక్కల దాడుల్లో మరణించారు.ఇది యేడాది యేడాదికి కుక్కకాటు కేసులు పెరిగిపోతున్నాయి. 2022లో 19వేలకుపైగా కేసులు నమోదుకాగా 2023లో 26వేలకుపైగా చేరుకున్నట్లు ఈ యేడాది జరుగుతున్న సంఘటనలు పరిస్థితులను పరిశీలిస్తే అది ముప్పైవేలకు దాటినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. తాజాగా హైదరాబాద్ శివారులోని జవహర్‌నగర్‌లో వీధికుక్కలు ఒకబాలుడిపై దాడిచేసి చంపిన సంఘటనపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు.ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని బుధవారం అధికారులను ఆదేశించారు. మరోపక్క బుధవారమే హుజురాబాద్ పట్టణంలో సాయంత్రం నుంచి రాత్రివరకు వీధికుక్కలు చేసిన దాడిలో దాదాపు ఇరవైఐదు మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. అందులో ఒకరిద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్సకోసం వరంగల్ ఆస్పత్రికి తరలించారు. అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా కుక్కకాట్లు పెరిగిపోతున్నాయి. శ్రీకాకుళం జిల్లా జి.సింగడాం మండలంలో మంచంపై నిద్రిస్తున్న ఒకటిన్నర సంవత్సర పసిపాపను గొంతుపట్టుకొని ఈడ్చికెళ్లి హతమార్చాయి. అమరావతికి కూతవేటు దూరంలో ఉన్న ఒక గ్రామంలో పట్టపగలు అందరు చూస్తుండగానే కుక్కలు నాలుగేళ్ల బాలుడిని పొట్టన పెట్టుకున్నాయి. రెక్కాడితేకానీ డొక్కాడని దంపతులు ఇద్దరు కూలిపనికోసం వెళ్లిన సమయంలో వారి నాలుగేళ్ల కుమారుడు ఆడుకుంటుండగా కుక్కల గుంపు దాడికి తెగబడింది. ఎక్కడపడితే అక్కడ కొరికివేశాయి. విచక్షణారహితంగా కరుస్తుంటే ఆ బాలుడు చేస్తున్న ఆర్తనాదాలు ఎవరి గుండెను కరిగించలేకపోయాయి. ఎవరూ అడ్డుకొని కాపాడలేకపోయారు. తీరాఅడ్డుకునేసరికి జరగాల్సింది జరిగిపోయింది. ప్రాణాలు పోయాయి. చిత్తూరు జిల్లాలో ఓ పిచ్చికుక్క స్వైరవిహారం దాటికి ఒకే రోజు నలభైమందికిపైగా క్షతగాత్రులయ్యారు. దేశవ్యాప్తంగా 2023లో ఇరవైయేడు లక్షల కుక్కకాట్లు నమోదైనట్లు కేంద్ర, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ నివేదిక వెల్లడించింది. గతయేడాది తెలంగాణలో లక్ష, ఆంధ్రప్రదేశ్‌లో లక్షాఎనభై తొమ్మిదివేలు కుక్కకాట్లు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్‌లో ఈయేడాది తొలి మూడున్నర నెలల్లోనే తొమ్మిదివేల మందికిపైగా శునకాల పంటిగాట్లకు గురయ్యారు. ప్రపంచవ్యాప్తంగా కుక్కకాటు వల్ల సంక్రమించే రేబీస్‌వ్యాధి వల్ల యేటా దాదాపు యాభై తొమ్మిదివేల మంది ప్రాణాలు కోల్పోతుండగా అందులో ముప్పైఆరు శాతంపైగా భారతీయులే ఉన్నారు. కుక్క కాటుకు గురైన సందర్భంలో సరైన వైద్యం అందక మరికొన్ని ప్రాంతాల్లో యాంటిరేబీస్ టీకాలు లేక నాటువైద్యాన్ని ఆశ్రయించి ఎందరో అభాగ్యులు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. భారతదేశం నుంచి ఈ రేబీస్ వ్యాధిని 2030నాటికి పూర్తిగా నిర్మూలించాలని కేంద్రం లక్ష్యంగానిర్ణయించింది. కానీ ఆమేరకు నిధులు కేటాయించకపోవడం చర్యలు చేపట్టకపోవడంతో లక్ష్యాన్ని చేరుకునే అవకాశాలు కన్పించడంలేదు. మరోకపక్క కుక్కలకు శస్త్రచికిత్స ద్వారాపెంపుదలను నియంత్రించాలని లక్ష్యంగా కొంత మేరకు చర్యలు చేపడుతున్నా చాలావరకు రికార్డులకే పరిమితమవుతున్నాయన్న విమర్శలను కొట్టివేయలేం. జనంపై పడి విచక్షణారహితంగా కరిచే పిచ్చికుక్కలనుపట్టి దూరంగా వదిలివచ్చే శిక్షణ కలిగిన సిబ్బంది కొరత తీవ్రంగానే ఉంది. రేబీస్ నిరోధక టీకాల కొనుగోలు, సరఫరా అంతా ఒకమిధ్యగా మారిపోతున్నది.కోట్లాది రూపాయలు వ్యయంచేసికొన్నట్లు చెప్తున్నా మందులు మాత్రం అందుబాటులో లేవు.అలాగే కుక్కల సంఖ్యపెరిగిపోకుండా తీసుకోవాల్సిన చర్యలు కూడా నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. టీకాల ధరల విషయంలో కూడా పెద్దఎత్తున అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కుక్కల నియంత్రణకు సంబంధించి అటు మున్సిపాలిటీలు కానీ,ఇటు పంచాయితీలు కానీ నిర్దిష్టమైన కార్యక్రమాలు తీసుకోకపోవడం అంతకంతకు పెరిగిపోతున్నాయి.ప్రధానంగా సీజన్ మారినప్పుడు కొత్తనీరు వచ్చినప్పుడు కుక్కలకువ్యాధులుప్రబలిపోతున్నాయి.అంతేకాదు కుక్కల నియంత్రణకు సంబంధించి స్థానికసంస్థల కార్యాలయాలకు స్పష్టమైన నిబంధనలు ఏమీలేవని చెప్పొచ్చు. ఉన్నా కాలంచెల్లిన వాటిని ఏమాత్రం అమలుచేయడంలేదు.ప్రపంచ ఆరోగ్య సంస్థతో పాటు దేశంలోని కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్ జనరల్ కార్యాలయం రూపొందించిన మార్గదర్శక సూత్రాలు త్రికరణశుద్ధిగా అమలుకు అన్నిస్థాయిల్లో ప్రయత్నం జరగాలి. ఇప్పటికైనా పాలకులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకోవాల్సిన అవసరంఉంది. ప్రధానంగా కుక్కకాటుకుగురైన వారికి తక్షణ వైద్యసహాయం అందించే ఏర్పాటుచేయాలి. రేబీస్ చికిత్సకు అవసరమైన అన్నిమందులు మండల కేంద్రాల్లోని ఆస్పత్రుల్లోఉంచాలి.ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా కుక్కకాట్లు,తద్వారా వచ్చే రేబీస్ వ్యాధితో పాటు మరెన్నో వ్యాధులు ఎందరినో కబళించకతప్పదు.

యాచించడం నేర్పకూడదు. జీవించడం నేర్పాలి. పరులపై ఆధారపడ్డం నేర్పొద్దు. సొంత కాళ్లపై నిలబడ్డం నేర్పాలి.



మహాత్మాగాంధీ

లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వొద్దు.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### భద్రతా వైఫల్యం

**అత్యంత** శక్తివంతమైన దేశంగా గణతికెక్కిన అమెరికాలో మరోసారిడొల్లతనం బయటపడింది.అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం జరిగింది. ఈ దాడి ఖండించదగినది. ఇది ముమ్మాటికీ వారిలో భద్రతా వైఫల్యాలుగా చెప్పవచ్చు.గతంలో అమెరికాలో కాల్పులలో అధ్యక్షులే ప్రాణాలు కోల్పోయారు. అయినా అమెరికా భద్రతావ్యవస్థలో మార్పురాలేదు. నాడు సెప్టెంబర్ 11న జరిగిన ఉగ్రదాడిలో ట్విన్ టవర్స్ ధ్వంసం అయ్యాయి. అప్పటి నుండి ఇప్పటివరకు అమెరికా లాంటి గొప్ప దేశంలో భద్రతడొల్లతనం కనిపిస్తోంది.మనదేశంలో విఐపిలను సామాన్యులను భద్రతా పేరుతోఅవమానించే అమెరికా. ఇప్పుడు తమదేశ పౌరుడే జరిపిన ఈ దాడిని ఎలా సమర్థిస్తుంది.ప్రపంచానికి తమ శక్తిని ఎలా ప్రకటిస్తుంది. ఇకనైనాఅమెరికా భద్రతావ్యవస్థలో మార్పులుజరగాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### వలసల కార్మికుల పట్ల అలసత్వం తగదు

**మనదేశంలో** వలస కార్మికులకు రేషన్ కార్డులు మంజూరులోప్రభుత్వాలు ఉదాసీనత వహిస్తున్నాయి.ఫలితంగా పొట్ట చేతపట్టుకుని బతుకుతెరువు కోసంఊరుగాని ఊరు, పట్నం కాని పట్టణానికి వెళ్లి పనులు చేసుకునే కూలీలకు వెళ్లిన చోటఒక్కోసారి అతివృష్టివల్లనో, ప్రకృతి వైపరీత్యాల వల్లనో పనులకు అంతరాయం ఏర్పడితే వారికి పస్తులే గతి. అన్న మోరామచంద్రా అని ఆకలితోఅల్లాడిపోవాల్సిందే. ఎనిమిది కోట్ల మంది వలస కార్మికులున్నారు. వీరికి ఈ శ్రమ పోర్టల్ ద్వారా తక్షణమే రేషన్‌కార్డులు మంజూరు చేయాలి. కేంద్రం మన రాష్ట్రప్రభుత్వాలు జాప్యం చేయకుండా వీరికి రేషన్ కార్డులు ఇచ్చినప్పుడే వలస కూలీలకు వెతలు తీరుతాయి.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

### డ్రైనేజీలను క్లీన్ చేయాలి

**వర్షాకాలం**మొదలైపోయింది. గ్రామీణ,నగర, మున్సిపాలిటీ, పట్టణ ప్రాంతాలలో అక్కడక్కడ డ్రైనేజీ పొంగుతుంది. డ్రైనేజీసైడ్ కాలువలు,పైప్‌లైన్‌లలో పేరుకు పోయిన చెత్త, వ్యర్థాలను తొలగించి ప్రజలకు ఇబ్బందు లు కలగకుండా చూస్తూ మ్యాన్‌ఓల్స్‌ను మూసివేయాలి. అదే విధరా రోడ్లపై గుంతల దగ్గర సూచిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలి.

-ఎం. సురేష్, నాగర్‌కర్నూల్ జిల్లా

### పాఠశాలల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

**జూన్** ఒకటో తేదీ నుండి బడిబాట కార్యక్రమానికి సర్కారు శ్రీకారంచుట్టింది.ప్రభుత్వపాఠశాలలవైపునకు పిల్లలను, తల్లిదండ్రులను ఆకర్షించేందుకు ప్రణాళిక ప్రకటించింది. దీన్ని మరింత క్రియాశీలకంగా ఆచరణలో పెట్టడమే రాష్ట్ర ప్రభుత్వం ముందున్న తక్షణకర్తవ్యం. ఇందులో భాగంగా సమయానికి పాఠ్యపుస్తకాలు అందరికీ చేరేలా చర్యలు చేపట్టాలి. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో రుతుస్రావం మొదలైన ఆడపిల్లలు స్కూళ్లకు వచ్చేందుకు అయిష్టత చూపుతున్నారు. దీనికి కారణం వారి అవసరాలకు తగిన పరిశుభ్రమైన మరుగుదొడ్లు లేకపోవడం. కనుక ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి సారించాలి. ఇప్పటికీ చెట్ల కింద పాఠాలు బోధిస్తున్న పాఠశాలలు రాష్ట్రంలో ఎన్నో. ఇలా సవాలక్ష సమస్యల్లో కునారిల్లుతున్న బడులకు ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లలను ఏధైర్యంతో పంపిస్తారోప్రభుత్వం ఆలోచించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఉక్రెయిన్ సరికొత్త ఆలోచన

**దాదాపు** రెండున్నర ఏళ్లుగా సాగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగిపోతుందనే ఆశలు లేనేలేవు. ఇది మరింత ఉధృతంగా సాగవచ్చు. ఎవరూ వెనక్కి తగ్గటం లేదు. ఉక్రెయిన్‌కు ఆయుధాలు పశ్చిమ దేశాలు సమకూరుస్తూనే ఉన్నాయి. యుద్ధంలో ఎవరిదిపైచేయో తేలడంలేదు. అటు రష్యా కూడా చిన్న దేశంపై ఇంతకాలం యుద్ధం చేయడం అందరిని ఆశ్చర్యపరుస్తోంది.రెండుదేశాలలో నష్టం ఇరువురికివచ్చినారష్యాతో పోల్చుకుంటే ఉక్రెయిన్‌కు భారీ నష్టం కలిగింది. యుద్ధంలో మిలిటరీ సిబ్బందిని చాలా పోగొట్టుకుంది. సైనికుల నష్టం అపారంగా ఉంది. ఇప్పుడు రష్యాతో యుద్ధం చేయాలంటే సైనిక సిబ్బంది కొరతతో ఉక్రెయిన్ అల్లాడుతూ ఉంది. ఎవరిది గెలుపో కొద్ది రోజులలో తేలిపోతుంది. లేకపోతే యుద్ధం దీర్ఘకాలం కొనసాగుతుందో వేచి చూడాలి. యుద్ధం కొనసాగకూడదు అని శాంతి ప్రేమికులు కోరుకుంటున్నారు.

-కనుమ ఎల్లారెడ్డి, తాడిపత్రి

### తొలగించాలి

**లంచాలకు** అలవాటుపడి,లంచాలు తీసుకుంటున్న ఉద్యోగుల్ని అధికారులు ఎంత మంది పట్టుకుంటున్నా, లంచాలకు అలవాటుపడ్డవాళ్లలో మార్పు ఏమాత్రం రావడం లేదు. లంచాలు తీసుకోవడం మానడం లేదు. వాళ్లని ఉద్యోగాల నుంచి నిర్దాక్షిణ్యంగా తొలగించాలి. అప్పుడే మార్పు వస్తుంది. లంచం తీసుకోవాలంటే భయపడతారు.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పల్లె ప్రగతితోనే అభివృద్ధి భారత్

*వాణిజ్య, పారిశ్రామిక రంగాలతో పాటు దేశ జనాభాలో సగంమందికి ఉపాధికల్పించే వ్యవసాయం, పశుపోషణ, చేపలు, కోళ్ల పెంపకం ఆక్వా రంగాల రైతులకు వచ్చే బడ్జెట్లో కేంద్రఆర్థిక మంత్రి తగు ప్రోత్సాహకం కల్పించి ఆదుకోవాలి. ఐ.టి రంగంలో ఎన్నో విధాన నిర్ణయాలు తీసుకుని మన యువత అంతర్జాతీయంగా అగ్రగామిగా నిలిచి తమను తాము పోషించుకుంటూ కుటుంబాలను ఆదుకుంటూ దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుదలకి ఎంతో తోడ్పడుతున్నారు. సేద్యం, అనుబంధరంగాలను కేంద్రం ప్రోత్సహిస్తే, వంటనూనెలు, పండ్లు, కూరగాయలు, పప్పుదినుసులు, చేపలు, మాంసం ఉత్పత్తిలో మన అన్నదాతలు అగ్రగాములుగా నిలిచి ఎగుమతులకు తోడ్పడి, 2047 నాటికి అభివృద్ధి భారత్ నిర్మాణ లక్ష్యాన్ని సాకారం చేస్తారని పాలకులు గుర్తించి ఆ దిశగా విధాన నిర్ణయాలు తీసుకోవాలి.*



పతకమూరు దామోదర్ ప్రసాద్
సీనియర్ జర్నలిస్టు

భారత సేద్యపురంగం అనేక సమస్యలతో సతమతమవుతూ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దేశానికి స్వాతంత్ర్యం లభించి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి అభివృద్ధి భారత్‌గా మార్చాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. అయితే భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా మార్చాలంటే పల్లె ప్రజల జీవితాలలో గణనీయమైన మార్పులు తేవడానికి, వారి ఆదాయాలు పెంచడానికి రహదారులు, కమ్యూనికేషన్లు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం విధానపరమైన చర్యలు చేపట్టవలసి ఉంది. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా తమ ప్రాంతాల నిర్దిష్ట భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా పంటల ఉత్పత్తి పెంచడం ఉపాధి కల్పన, విద్య తదితర రంగాలలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఇటీవల మూడు నెలలపాటు విస్తృత ప్రచారం తర్వాత మెజారిటీ తగ్గినా తెలుగుదేశం, జెడియు వంటి మిత్రపక్షాల సహకారంతో నరేంద్రమోడీ మూడవ సారి ప్రధానిగా, ఎన్డీయే ప్రభుత్వం కొత్త ఢిల్లీలో కొలువుదీరింది. ఇప్పటివరకు వాణిజ్య పారిశ్రామిక వర్గాలు, నగరాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్న మోడీ ప్రభుత్వం రైతులు, బిసిలు, మైనారిటీలు దూరమైన వాస్తవాన్ని ఆలస్యంగా గుర్తించింది. 142కోట్ల దేశజనాభాలో ఇప్పటికీ 80 కోట్లకుపైగా ప్రజలు పల్లెల్లో సేద్యం దాని అనుబంధ రంగాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. భారత్ ఆత్మ పల్లెల్లో ఉందని, పల్లెల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని జాతిపిత మహాత్మాగాంధీ దశాబ్దాల క్రితమే సూచించారు. అందువల్ల మన పాలకులు ఇప్పటికైనా కళ్లు తెరచి గ్రామసీమల ప్రగతికి ప్రణాళికబద్ధ విధాన నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం అవసరం. గ్రామీణ ఆర్థికవ్యవస్థ మెరుగుపడటం అటుంచితే ఎదుగూబొదుగూ లేని స్థితిలో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. 80 కోట్లకుపైగాప్రజలు సేద్యం, అనుబంధ రంగాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వారి ఆదాయాలు వస్తుసేవల వినియోగాన్ని పెంచడానికి భారత ప్రభుత్వం మరింత శ్రద్ధ వహించాలి. గత వేసవి నుండి ఇప్పటివరకు వాతావరణ పెనుమార్పుల వల్ల తీవ్ర వడగాల్పులు, తాగుసాగు నీటి కొరతతో ప్రజలు తల్లడిల్లారు. అందుకే ఆహార పదార్థాల ధరలుపెరిగి టోకుధరల సూచీ గత 15 నెలల్లో ఎన్నడూ లేనంతగా పైపైకిపోయి ద్రవ్యోల్బణం పెరిగింది.ఆహార పదార్థాలు వస్తువులు ఉత్పత్తి స్థానం నుండి వినియోగదార్లకు చేరేవరకు వివిధ స్థాయిలలో వచ్చే ఖర్చులు లాభాల ఆధారంగా ఈ ఆహార ద్రవ్యోల్బణాన్ని లెక్కిస్తారు. ఇటీవల కూరగాయల ధరలు 30 నుండి 50 శాతం వరకూ పెరిగాయి. కేజి బీన్స్ ధర రూ.100కి పెరగడం గమనార్హం. 10 కేజీల బరువు ఉండే పొట్టేలు, గొర్రె హైదరాబాద్ వంటి నగరాలలో రూ.25వేలు పలుకుతోంది. మే నెలలో వీచిన వడగాల్పుల వల్ల కూరగాయల ద్రవ్యోల్బణం రేటుగత 9నెలల్లో ఎన్నడూ లేనంతగా 32.4 శాతం అత్యధికస్థాయికి పెరిగింది.పండ్ల ధరలు ఆరు నెలల్లో గరిష్టంగా 8.5 శాతానికి పెరిగాయి. రిజర్వుబ్యాంకు నిర్దేశించిన నాలుగు శాతానికి మించి చిల్లరద్రవ్యోల్బణం పెరుగుతూనే ఉంది. టోకు ధరల సూచీ ఉత్పత్తివ్యయాల పెరుగుదలను సూచిస్తోంది. ఈ వివరాలను పరిశీలిస్తే కొన్నేళ్లక్రితం వరకూ జీవనాడికి తోడ్పడిన సేద్యం ఇంకెంతమాత్రం లాభసాటిగా లేకపోగా అన్నదాతలు పెట్టిన సాగుఖర్చులు కూడా రావడం లేదని స్పష్టం అవుతోంది. అది కనీస జీవనానికి



కూడా చాలదు. పల్లెల్లో ఉపాధిలేక వేరే మార్గం లేక పట్టణాలు, నగరాలలో నిర్మాణ తదితర రంగాలలో రోజువారి కూలీకి వెళ్లిన వారు అక్కడ పనుల్లేక మళ్లీ పల్లెబాట పట్టి కూలీపనులకు వెళుతున్నారు. శ్రామికుల తాకిడి పెరిగినా వారి జీవనానికి గ్రామీణ రంగమే ఆలంబన. మరోపక్క రైతాంగం కూడా పెరిగిన కూలీ రేట్లను భరించే స్థితిలో లేదు. ఇప్పటికే పెట్రోలు, డీజిల్ ధరలు,ట్రాక్టర్ బాడుగలు, ఎరువులు, పురుగుమందుల ధరలు సాగుఖర్చు తడిసిమోపెడై అన్నదాతలకు భారమైనా వేరే దారిలేక సాగురంగంలో కొనసాగక తప్పడం లేదు. ఇది పల్లె ప్రజల వస్తువుల కొనుగోలు, వినియోగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రైవేట్ వినియోగం, గిరాకీ పెరిగితేనే దేశ ఆర్థికవ్యవస్థ మెరుగవుతుంది. పల్లెల్లో వినియోగం, చేసే ఖర్చులు తగ్గడం వల్ల అది జాతీయ వినియోగం, గిరాకీలపై తీవ్రప్రభావం చూపుతోంది. దేశంలో నిరుద్యోగం, పాక్షిక నిరుద్యోగం పెరుగుతున్నది.రాజకీయ పార్టీలు, నాయకులు ఏ కొందరోతప్ప ఎన్నికల వేళ తాము ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన మొక్కుబడి హామీలను అధికారంలోకి వచ్చాక వాటి అమలుకు నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక చేపట్టి అమలు చేయడం లేదు. ఆహార రంగంలో మనదేశం స్వయం సమృద్ధి సాధించడానికి అన్నదాతలు ఆరుగాలం శ్రమించి ఇబ్బడిముబ్బడిగా పంటలు పండిస్తున్నా వారి ఆర్థిక స్థాయి జీవన ప్రమాణాలు మాత్రం నానాటికీ క్షీణిస్తున్నాయి. కేంద్ర పాలకుల ఆలోచనా పరిధి కనీస మద్దతు ధర స్థాయిని దాటడం లేదు. పంటల సాగులో రాబడులు బాగా తగ్గడమేకాక, వాతావరణంలో సంభవించే ఒడిదుడుకులు, ప్రతికూల ప్రభావాల వల్ల అన్నదాతలు తరచూ పంటనష్టాలు ఎదుర్కోక తప్పడం లేదు. దేశంలో రైతుల ఆదాయాన్ని 2021 కల్లా రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ సహా కమలం పార్టీ నేతలు2015 నుండి ఊదరగొడుతూనే ఉన్నా ఆచరణలో చేసిందిశూన్యం. అందువల్లనే కడుపు మండిన అన్నదాతలు తరచూ దేశ రాజధాని ఢిల్లీ నగర శివార్లలో పంటలకు గిట్టుబాటు కనీస మద్దతు ధర కోసం ఆందోళనలకు దిగాల్సివస్తోంది.మార్కెట్ రైతులకు అనుకూలంగా లేదు.అందువల్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సేద్యం అనుకూల విధానాలతో రైతాంగాన్ని ఆదుకోవడం అవసరం. అయితే వినియోగదారుల ధరల సూచీలు పెరగకుండా చూస్తున్న ప్రభుత్వం కొన్ని ఆహార పదార్థాల దిగుమతులకు అనుమతించి దేశంలో రైతులు పండించిన పంటలకు తగిన ధరలు రాకుండా చేస్తోందని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి.విదేశాలలో మన మిర్చికి మంచి గిరాకీ ఉన్నా, రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశంఉన్నా ఎగుమతులపై ఆంక్షలు విధించడం వల్ల సాగుకు భారీగా ఖర్చు చేసిన వేలాది మంది రైతులు సరుకు అమ్ముకోలేక అష్టకష్టాలు పడుతున్నారు. భారత ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి, పంటల బీమా వంటి పథకాలు రూపొందించినా వాటి వల్ల రైతులకు అందేసాయం తక్కువే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 200వరకూ ఇలాంటి పథకాలు ప్రకటించినా అవి 15శాతం అన్నదాతలకు కూడా అందడం లేదు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈనెల 23న 2024-25 బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు. తాజా ఆర్థిక సర్వేకు అనుగుణంగా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి, అన్నదాతలను గట్టెక్కించడానికి, వారికి ప్రయోజనం కలిగించే పథకాలను ప్రకటించి అమలు చేయాలి. మనదేశంలో ఆహార రంగంలో స్వయం సమృద్ధి సాధనకు 1960-70 దశకాలలో అమలు చేసిన హరిత విప్లవపథకం ఉత్తరాదిలో పంజాబ్,హర్యానా, పశ్చిమ యూపికే పరిమితం. దేశంలో ఎక్కువ సాగు వర్షాధారమే. గత యేడాది దేశంలో చాలా ప్రాంతాల్లో దుర్భిక్ష పరిస్థితులు నెలకొని రైతులు వేలకోట్ల పంట నష్టపోయారు. గత రబీ సీజన్‌లోపంటలు నష్టపోయిన రైతులకు తెలుగు రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు బీమా గానీ, పరిహారం గానీ చెల్లించలేదు. వాణిజ్య, పారిశ్రామిక రంగాలతో పాటు దేశ జనాభాలో సగంమందికి ఉపాధికల్పించే వ్యవసాయం, పశుపోషణ, చేపలు, కోళ్ల పెంపకం ఆక్వా రంగాల రైతులకు వచ్చే బడ్జెట్లో కేంద్రఆర్థిక మంత్రి తగు ప్రోత్సాహకం కల్పించి ఆదుకోవాలి. ఐ.టి రంగంలో ఎన్నో విధాన నిర్ణయాలు తీసుకుని మన యువత అంతర్జాతీయంగా అగ్రగామిగా నిలిచి తమను తాము పోషించుకుంటూ కుటుంబాలను ఆదుకుంటూ దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుదలకి ఎంతో తోడ్పడుతున్నారు. సేద్యం, అనుబంధరంగాలను కేంద్రం ప్రోత్సహిస్తే, వంటనూనెలు, పండ్లు, కూరగాయలు, పప్పుదినుసులు, చేపలు, మాంసం ఉత్పత్తిలో మన అన్నదాతలు అగ్రగాములుగా నిలిచి ఎగుమతులకు తోడ్పడి,2047నాటికి అభివృద్ధి భారత్ నిర్మాణ లక్ష్యాన్ని సాకారంచేస్తారని పాలకులు గుర్తించి ఆ దిశగా విధాన నిర్ణయాలు తీసుకోవాలి. ●

# మహిళా జనాభా తగ్గితే సమాజానికి ప్రమాదమే!

అడపా నాగదుర్గారావు

అత్యధిక జనాభా కలిగిన దేశాల్లో మహిళల సంఖ్య తగ్గుముఖం పట్టడం ఆందోళన కలిగిస్తుంది. జనాభాకు సంబంధించి రానురాను లింగనిష్పత్తిలో వస్తున్న వ్యత్యాసం ప్రమాదఘంటికలు మోగిస్తుంది. గత దశాబ్దకాలంపైగా అనేక దేశాల్లో అమ్మాయిల సంఖ్య తగ్గుముఖం పట్టడంతో వివాహం కాని బ్రహ్మచారుల సంఖ్య పెరుగుతూ వస్తుంది. అనేక దేశాల్లో అమ్మాయిల సంఖ్య తగ్గడంపై జనాభాలో చైతన్యంరాకపోతే భవిష్యత్‌లో వివాహ వ్యవస్థేకాదు సామాజిక సమతుల్యత కూడా దెబ్బతినే అవకాశం ఉందనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి.ఆడపిల్ల పుడితే సహించలేని తత్వంతో భ్రూణహత్యలకు పాల్పడటం, ఒకే బిడ్డ విధానానికి తల్లిదండ్రులు మొగ్గుచూపడం, కుటుంబ ఆర్థిక పరిస్థితులతో బిడ్డలు కనడంపై ఆచితూచి ముందుకువెళ్లడం లాంటి కారణాలు అమ్మాయిల కొరతకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. ఏవయస్సులో జరగాల్సిన ముచ్చట ఆ వయస్సులో జరగాలి అని గతంలో పెద్దలు పిల్లలు పెళ్లీడుకు వచ్చిన సమయంలో చెప్పిన మాట. కానీ ప్రస్తుత తరుణంలో అనేక దేశాల్లో పెళ్లి వయస్సు మూడు పదుల నుండి నాలుగు పదులు దాటుతున్నా అమ్మాయిల కొరతతో పెళ్లి కాని ప్రసాదుల సంఖ్య గణనీయంగా పెరిగిపోతుంది. ప్రపంచంలోని అత్యధిక జనాభా గల చైనా లాంటి దేశంలో అమ్మాయిలు లేకపోవడంతో 30మిలియన్ల మంది బ్రహ్మచారులుగా మిగిలిపోయినట్లు 2021 మే 14న ఆ దేశ జనాభా లెక్కలు విడుదల సందర్భంగా ప్రకటించారు. సగటున ఈ దేశంలో 111 మంది పురుషులు ఉంటే కేవలం వంద మంది మాత్రమే అమ్మాయిలు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. చైనాలో తల్లిదండ్రులు ఒకే బిడ్డ విధానాన్ని అనుసరించడం, అబ్బాయిలనే ఇష్టపడే తీరు కారణంగా ఆడబిడ్డల సంఖ్య అక్కడ గణనీయంగా తగ్గుతుంది. ఆ దేశంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆడపిల్లల పట్ల విముఖత కారణంగా విపరీత పరిణామాలు జరుగుతున్నాయనే వార్తలు వెలువడుతున్నాయి. ఆడపిల్లల కొరతతో ఇతర దేశాల నుండి బాలికలను అక్రమరవాణా చేయడం, పొరుగు దేశాల నుండి అమ్మాయిలను కొనుగోలు చేసే పరిస్థితి దాపురించింది. మనదేశంలో కూడా ఆడపిల్లల పట్ల కొన్ని వర్గాల్లో ఉన్న అహేతుకమైన భావనతో నేడు లింగ నిష్పత్తిలో యువతులసంఖ్య తగ్గిపోవడానికి కారణమవుతుంది.ఒక అంచనాప్రకారం వెయ్యిమంది యువకులుంటే కేవలం 928 మంది మాత్రమే యువతులున్నారు. గుజరాత్‌లో బలమైన పటేళ్ల సామాజిక వర్గంలో ముఖ్యంగా పటేళ్లవర్గంలో స్త్రీ, పురుష నిష్పత్తిలో వ్యత్యాసం అనేక సమస్యలను సృష్టిస్తుంది. గతంలో సామాజిక కట్టుబాట్లు, ఆచారాలు, శాఖలు అంటూ చెప్పుకొచ్చే ఆయా సామాజికవర్గాల వారు అన్నిటిని బ్రేక్ చేసి అబ్బాయిలకు అమ్మాయిలు దొరికితే చాలు పెళ్లి చేద్దాం అనే పరిస్థితికి వచ్చారు. అమ్మాయిల కొరతతో ఎదురవుతున్న పరిస్థితులపై సమాజంలో మార్పు రావలసిన అవసరం ఉంది. భ్రూణహత్యలను అరికట్టడంతోపాటు తల్లిదండ్రుల్లో అవగాహన రావాల్సిన అవసరం ఉంది.ఒకే బిడ్డ చాలు అనేభావన వీడాల్సిన అవసరం ఉంది. పరిస్థితుల్లో మార్పు రాకపోతే ప్రపంచవ్యాప్తంగా లింగనిష్పత్తిలో వచ్చే వ్యత్యాసం కారణంగా ఆడపిల్లల సంఖ్య గణనీయంగా తగ్గి దుష్ఫలితాలు తలెత్తే అవకాశాలున్నాయి. ●

# సమకాలీన జ్ఞానంపై 'ఫోకస్' పెట్టాలి



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ఇజ్రాయిల్, పాలస్తీనాల మధ్య వైర్యం పాతది. అది చాలా కాలంగా కొనసాగుతోంది. తాజాగా అక్కడ యుద్ధం జరుగుతోంది. తీవ్రవాద సంస్థ 'హమాస్'పై ఇజ్రాయిల్ విరుచుకుపడుతోంది. గాజా నగరంలో తిష్టవేసిన హమాస్ తీవ్రవాదులను ఏరివేసేందుకు ఇజ్రాయిల్ భద్రతాబలగాలు కంకణం కట్టుకున్నాయి. హమాస్‌తో పాటు లెబనాన్‌కు చెందిన హెచ్‌బొల్లా తీవ్రవాదులు ఇజ్రాయిల్‌పై సాయుధ దాడులు జరుపుతూ రెచ్చగొడుతున్నారు. దాంతో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా కనిపిస్తున్నాయి. పరస్పర ప్రతీకారదాడులతో ఆ ప్రాంతం దద్దరిల్లుతోంది. ఇజ్రాయిల్ ప్రధానంగా యూదుల దేశం.యూదులు తెలివైన వారనే మాట వాడుకలో ఉంది. అందుకు అనేక ఉదాహరణలు కనిపిస్తాయి. అంతర్జాతీయ యవనికపై ఎందరో ప్రముఖ యూదులు కనిపిస్తారు.తాజాగా గూగుల్ వ్యవస్థాపకులు లారీపేజ్‌ను చెప్పుకోవచ్చు. ఇజ్రాయిల్ వందల మంది బిలియనీర్లను తయారు చేసిందని చెబుతారు. ప్రస్తుతం అమెరికాలోని సంపన్నుల్లో యూదులే ఎక్కువ మంది కనిపిస్తారు. సంపద సృష్టి వారికి వెన్నతో పెట్టిన విద్య. ఇది పెట్టుబడిదారుల ప్రపంచమని చాటిన కారల్‌మార్క్స్ సైతం యూదుడు కావడం గమనార్హం.వాస్తవానికి యూదుల సంప్రదాయ జీవన విధానం సమష్టితత్వం. వారి మతం జుడాయిజం. అందులోంచి వచ్చినదే 'జియోనిజం' అంటే సమష్టి జీవనం. ఇది పూర్తిగా సంప్రదాయ సోషలిస్టు విధానం. సమష్టి సహకార వ్యవసాయ క్షేత్రాలను సమష్టికుటీర పరిశ్రమల క్షేత్రాలను వారు కిబుట్జ్‌లని పిలుస్తారు. ఇది గొప్ప ఆదర్శప్రాయమైన జీవన విధానం సమష్టితత్వానికి ప్రతీక. కారల్ మార్క్స్ ప్రవచించిన సోషలిజం,కమ్యూనిజం మూలాలు ఈ కిబుట్జ్‌లో కనిపిస్తాయి. పాతికేళ్ల క్రితం అప్పటి ప్రముఖ భారత కమ్యూనిస్టు నాయకుడు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి జ్యోతిబసు ఇజ్రాయిల్ వెళ్లినప్పుడు అక్కడి ఈ సమష్టి క్షేత్రాలను సందర్శించి ముగ్ధుడయ్యాడు. 'దిస్ ఈజ్ ది వర్కింగ్ మోడల్ ఆఫ్ కమ్యూనిజం' అని శ్లాఘించారు. అభినందించారు. విచిత్రమేమిటంటే ఇజ్రాయిల్‌ను కీర్తించడం, శ్లాఘించడం, అభినందించడం కమ్యూనిస్టులకు, నక్సలైట్లకు, మావోయిస్టులకు అప్పటికీ ఇప్పటికీ నచ్చదు.ఆదేశాన్ని ఆదేశ విధానాలను వీరు పూర్తిగా వ్యతిరేకిస్తారు. జ్యోతిబసు ఆ ప్రకటనను సైతం ఆరోజుల్లో ఆయన సహచరులు తీవ్రంగా తప్పుపట్టారంటే వారి అవగాహన లోతు ఆలోచనలబలిమి ఏపాటితో అర్థమవుతుంది. కిబుట్జ్‌లోని మూలతత్వాన్ని మార్క్స్ తన రచనల్లో చూపితే అవి శాస్త్రీయం, సైన్స్ అంతటి స్వచ్ఛమైనవి, ప్రపంచమంతా అనుసరించి ఆచరించ దగ్గవిగా కనిపించాయి. ఈ కిబుట్జ్‌ల ప్రభావం వివిధ రూపాల్లో యూరప్‌లోని ఆయా సమాజాల్లో కనిపిస్తోంది. బ్రిటన్, ఫ్రాన్స్, తదితర దేశాల్లో సమష్టి సహకార పద్ధతులు ఆరోజుల్లో విరివిగాకొనసాగాయి.ప్రజలు సుఖశాంతులతో జీవించారు.ఫ్రెంచి విప్లవానికి పూర్వం ఫ్రాన్స్‌లో సమష్టి సహకార వ్యవసాయక్షేత్రాలు, కుటీర పరిశ్రమలున్నాయి. కొనసాగాయి. ప్రజలు సాధికారతతో జీవించారు. బ్రిటన్‌కు చెందిన ఓ పారిశ్రామికవేత్త రాబర్ట్ ఓవెన్స్ ఈ ఆలోచనలతో అభిప్రాయాలతో మానవాభ్యుదయానికి ఎంతో కృషి చేశాడు. శ్రమించాడు. ఇదంతా కారల్ మార్క్స్ కమ్యూనిస్టు ప్రణాళిక వెలువడక ముందేనన్న విషయం విస్మరించరాదు. దీన్ని మార్క్సిస్టులు మావోయిస్టులు ప్రస్తావించరు. తొక్కిపెడతారు. భారత్‌లోనూ ఈ సహకారోద్యమ ప్రభావం కనిపిస్తోంది. ప్రముఖ ఇంగ్లీషు రచయిత రస్కిన్ రచనల ప్రభావంతో మహాత్మాగాంధీ మహారాష్ట్రలోని వార్ధా కేంద్రంగా ఈ భావజాలాన్ని భారత్‌లో ప్రముఖంగా విస్తరింపచేశారు. ఆ తరువాత జయప్రకాశ్ నారాయణ్, వినోబాభావే తదితరులు తమదైన శైలిలో ముందుకు తీసుకెళ్లారు. ఇది భారతీయ ఆత్మకు దగ్గరైంది. కాని 1917లో రష్యాలో కమ్యూనిస్టు నాయకుడు లెనిన్ నేతృత్వంలో రక్తపాత విప్లవం విజయంసాధించడంలో కమ్యూనిజాన్నిప్రపంచవ్యాప్తం చేయాలని,అంతర్జాతీయ కమ్యూనిస్టు వేదికపుట్టుకొచ్చింది.అది లగాయితు కిబుట్జ్‌తత్వం, సహకారోద్యమం, సమష్టితత్వం,సౌభ్రాతృత్వం, సాత్త్విక విధానం, వ్యవహారం, సామరస్యం సన్నగిల్లసాగింది. దాని స్థానంలో రాజ్యాధికారయావ,ప్రతీకారేచ్ఛ, ప్రకోపం,పరుషపదజాలం పెచ్చరిల్లసాగింది.ఈ వాతావరణానికి కమ్యూనిస్టు భావజాలం మరింత ఆజ్యంపోసింది. కలహాలు,కల్లోలం,కల్మషం,ప్రతీకార భావన పెరిగి మానవ ఆలోచనల్లో,మానవ సంబంధాల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకొనసాగాయి. వర్తమానంలో అది పరాకాష్ఠకు చేరింది.ఈ పరిణామాన్ని రూపాంతరాన్ని ఎవరి దృక్కోణంలో వారు తిలకిస్తూ పరికిస్తూఉన్నారు. ముఖ్యంగా భారతదేశంలో 1904నాటి సహకార, సర్వోదయ ఉద్యమం ఊపందుకుని విస్తృతమై అనేకమంది శ్రమజీవుల ఆకాంక్షలు నెరవేరుతున్న సమయంలో1920-25ప్రాంతంలో కమ్యూనిస్టు భావజాల కెరటం ఎం.ఎస్.రాయ్ నేతృత్వంలో తాకడంతో సాత్త్వికత,సామరస్యం, స్నేహశీలత,సౌభాతృత్వ భావన, మానవీయ విలువల్ని కాపాడే లక్షణం క్రమంగా లుప్తమై ప్రతీకారం, సమ్మెలు, ధర్నాలు,తిరుగుబాట్లు, సంఘర్షణ, సాయుధదాడుల మనస్తత్వం పెరగసాగింది.దాని అత్యున్నత రూపం వర్తమానంలో దండకారణ్యంలో మావోయిస్టుల రూపంలోకనిపిస్తోంది. ప్రతీకార్చేతో కూడిన సోషలిస్టు ఈ వందేళ్లలో భారత్‌లో ఈభావజాలం గొప్పఆదర్శ సమాజాన్ని ఏర్పాటు చేసిందా?అని ప్రశ్నించుకుంటే లేదనే సమాధానమే వస్తోంది.మరి జరిగిందేమిటంటే విద్వేషం,విధ్వంసం,హింస, అసహనం, జ్ఞానానికి దూరంకావడం, సహేతుక దర్శనానికి మరింత దూరం జరగడం. ఇది వర్గసమాజం కాబట్టి దీన్ని ధ్వంసంచేసి వర్గరహిత సమసమాజంకోసం పాటుపడదామని ప్రతీ కార్చేతో రెచ్చిపోతే ఆ 'కల' సాకారమవుతుందా? సకారాత్మక పద్ధతిలో కదంతొక్కితే ఆ కలనెరవేరేదా? అన్న విచక్షణాజ్ఞా నాన్ని తుంగలోతొక్కి శతాబ్దానికిపైగా త్యాగాల పేర జీవితాలను బలిపెట్టడం,బలిఇవ్వడం ఏ మేరకు సమంజసం?ఈడిజిటల్ యుగంలో మరింత లోతుగా అధ్యయనం చేయాలి. వర్తమాన జ్ఞానప్రపంచాన్ని డిజిటల్ ప్రపంచాన్ని అన్వయించుకుని ముందుకుసాగితే మానవాళికి మంచి రోజులొస్తాయి.దండకారణ్యాన్ని నమ్ముకుని ప్రజలుప్రతీకారంతో రగిలిపోతేమాత్రం మిగిలేది బూడిద.దీన్ని వర్తమానతరం తిరస్కరిస్తున్న 'దృశ్యం' స్పష్టంగా కనిపిస్తోంది. వచ్చే తరాలైతే అటువైపు దృష్టి సారించేందుకు ఇష్టపడటంలేదు. మరి మావోలు తమ 'ఫోకస్' జ్ఞానంపై నిలపాలి కదా? ●


# వలసలతో అజిత్ శిబిరంలో కలకలం!



## మరో 20 మంది మాజీ కౌన్సిలర్లు, మేయర్లు కూడా...

**ముంబయి,జులై 18:** మహారాష్ట్ర డిప్యూటి సిఎం అజిత్‌పవార్ శిబిరంలో కలకలం బయలుదేరింది. వరుసవెంబడి తమ కూటమిలోని సీనియర్లు రాజీనామాలుచేసి పార్టీ వ్యవస్థాపకుడు శరద్ పవార్ శిబిరంలోకి చేరిపోవడంతో అజిత శిబిరంలో ఆందోళన బయలుదేరింది. సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాభవం ఎదురయిన తర్వాత నుంచే నాయకుల వలసలు భారీగా పెరిగాయి. ఎన్సీపీకి కంచుకోటగా ఉన్న పింప్రిచించ్ వాడ్‌ప్రాంతానికి చెందిన 20 మంది మాజీ కార్పొరేటర్లు, మేయర్లు, యూనిట్ చీఫ్‌లు సీనియర్ పవార్ శిబిరంలోకి వెళ్లిపోయారు. వచ్చినవారి నందరినీ ఆహ్వానిస్తామని, పార్టీప్రతిష్టను దెబ్బతీసిన వారిని మాత్రంచేర్చుకోమని, పార్టీ నేతలను సంప్రదించిన తర్వాతనే వారికి అనుమతి ఉంటుందని శరద్‌పవార్ తెగేసి చెప్పారు. అయితే నాయకుల వలసలు మాత్రం ఎక్కడా ఆగకపోవడంతో అజిత్‌శిబిరంలో అంతర్మథనం బయలుదేరింది. అక్టోబరులో మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీలు తమతమ ఓటుబ్యాంకును, పార్టీని క్షేత్రస్థాయినుంచి బలోపేతంచేసుకునే పనిలో పడ్డాయి. డిప్యూటిసిఎంగా ఉన్న అజిత్‌పవార్ పార్టీ పటిష్టతపై దృష్టిపెట్టడంలేదని ఈ వలసలు స్పష్టంచేస్తున్నాయి. ప్రత్యేకించి నలుగురు పూణెకు చెందిన నాయకులు రాజీనామాచేసి మరీ శరద్‌పవార్ శిబిరంలోకి వెళ్లిపోవడం అజిత్‌శిబిరాన్ని కలవరపాటుకు గురిచేసింది. ఎన్సీపీ మాజీ పింప్రిచీఫ్ అజిత్ దవ్‌హానే, స్థానిక నాయకులు రాహుల్ భోసాలే, పంకజ్ భాలేకర్; యష్‌సానేలు ముందురోజు పార్టీ శిబిరాన్ని వీడివెళ్లిపోయిన సంగతి తెలిసిందే. సార్వత్రిక ఎన్నికల్లో శరద్‌పవార్ కూటమి పదిస్థానాల్లో ఎనిమిది సీట్లు గెలుచుకున్న సంగతి తెలిసిందే. దీనితో అజిత్‌శిబిరం అసంతృప్తికి లోనయింది. కేవలం ఒకే ఒక్కస్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. నాలుగుస్థానాలకు పోటీచేసిన మూడింట ఓటమి చవిచూసింది. ఈ ఫలితాలు సీనియర్‌పవార్‌కు మహారాష్ట్రలో ఉన్న పట్టును స్పష్టంచేసాయి. 1999లో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీని స్థాపించిన శరద్‌పవార్ గత ఏడాది తన రక్తసంబంధీకుడే అయిన అజిత్‌పవార్ ఇచ్చిన షాక్‌కు కొంతమేర పార్టీ నాశనం అయిన సంగతి తెలిసిందే. శివసేన బిజెపి ప్రభుత్వంతో కలిసి డిప్యూటి సీఎం పదవిని దక్కించుకున్నారు. అంతేకాకుండా వృద్ధనేతకు పార్టీ పేరు, గుర్తుకూడా లేకుండా చేయడం ప్రజల్లోకి బలంగా వెళ్లింది. అయినా కూడా శరద్‌జీ వెనక్కి తగ్గకుండా ఎన్సీపీ(ఎస్పీ)విభాగంగా పార్టీని పునర్నిర్మించారు. సార్వత్రిక ఎన్నికల్లో పదిస్థానాల్లో పోటీచేస్తే శరద్‌పవార్ వర్గం ఎనిమిది స్థానాల్లో గెలిచింది. అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో రాజకీయ నాయకులు పోల్‌పాస్‌లు సాధించుకునేందుకు తమతమ వంతు ప్రయత్నాలు, కసరత్తులు ఇప్పటినుంచేప్రారంభించారు. లోక్‌సభలో ఎక్కువ స్థానాలు గెలవడంతో ఇపుడు ఎన్సీపీ చీలకవర్గం నాయకులందరూ పవార్‌వైపు మొగ్గుచూపిస్తున్నారు. ఇదేపరిస్థితి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా పునరావృతం అయితే ఇక భవిష్యత్తు ఉండదని భావించిన అజిత్‌వర్గం నాయకులు భారీ సంఖ్యలోనే శరద్‌పవార్‌వైపునకు మళ్లుతున్నారు. అంతేకాకుండా స్థానిక పరిస్థితులు కూడా కొంత కారణమని కొందరునేతలు చెపుతున్నారు. లోక్‌సభ ఎంపి పార్టీ అధ్యక్షురాలు సుప్రియా సూలే మాట్లాడుతూ శరద్‌సాబ్ 60 ఏళ్లుగా మహారాష్ట్ర అభివృద్ధికోసం పని చేస్తున్నారని అన్నారు. పవార్‌జీ సిద్ధాంతాలు, ఆలోచనలను మేం గౌరవిస్తామని, విపక్షాల్లో ఉన్న నాయకులు కూడా శరద్‌పవార్ వ్యూహాలను గౌరవిస్తారన్నారు. అందువల్లనే ఇపుడు శరద్‌సాబ్‌తో కలిసివెళతామని నాయకులు వస్తున్నారన్నారు.

నాయకుల వలసలపై ఎన్సీపీల్లో గుసగుసలు కూడా పెరిగాయి. అయితే పార్టీ నేతలతో చర్చించిన తర్వాత నిర్ణయం చెపుతామన్నారు. అజిత్ పవార్ బిజెపి, షిండే శివసేనలతో కలిసి వెళ్లడమే లోక్‌సభ ఎన్నికల్లో ఆయనపార్టీకి విఘాతం కలిగింది. ఆయన ఇపుడు డిప్యూటి ముఖ్య మంత్రి అయినా లోక్‌సభలోమాత్రం ఒకేఒక్క స్థానంతో ఉన్నారు. ఈ సంక్షోభ సమయంలో అజిత్‌పవార్‌కు అసెంబ్లీ ఎన్నికలు నెగ్గుకురావడం ఒక పెద్ద సవాల్ వంటిదేనని చెప్పాలి.



## అమెరికా అధ్యక్ష బరిలో కమలా హారిస్ - జోబైడెన్ హింట్!

**వాషింగ్టన్, జులై 18:** అమెరికా అధ్యక్ష ఎన్నికల నుంచి జో బైడెన్ తప్పుకోవాలనే డిమాండ్ వస్తున్న వేళ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. యుఎస్ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్.. అధ్యక్షపదవికి అర్హురాలు అంటూ బైడెన్ వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. దీంతో, అధ్యక్ష రేసు నుంచి బైడెన్ తప్పుకుంటున్నారనే చర్చ మొదలైంది. కాగా, తాజాగా అధ్యక్షుడు జో బైడెన్ నేషనల్ అసోసియేషన్ ఫర్ ది అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ కలర్డ్ పీపుల్స్ (ఎన్ఎఎసిపి) అన్వాల్ కన్వేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైడెన్ మాట్లాడుతూ.. కమలాహారిస్ కేవలం గొప్ప ఉపాధ్యక్షురాలు మాత్రమే కాదు. ఆమె అమెరికా ప్రెసిడెంట్‌కూడా కావచ్చు అనిచెప్పుకొచ్చారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు విన్న డెమోక్రాట్స్ ఆనందం వ్యక్తం చేస్తూ చప్పట్లు కొట్టారు. ఇక బైడెన్ వ్యాఖ్యలపై రాజకీయంగా చర్చ మొదలైంది.

ఇదిలా ఉండగా.. ఇటీవల ట్రంప్‌తో భేటీ సందర్భంగా బైడెన్ తేలిపోవాలి. దీంతో, బైడెన్ అమెరికా అధ్యక్ష రేసు నుంచి తప్పుకోవాలని డెమోక్రటిక్ పార్టీలోనే కొందరునేతలు వ్యాఖ్యలు చేశారు. బైడెన్ స్థానంలో కమలాహారిస్‌కు అవకాశం ఇవ్వాలని మరికొందరు వ్యాఖ్యలు చేశారు. ఇక పలు సర్వేల్లో ట్రంప్‌కు పోటీగా కమలా హారిస్ బెటర్ అనే ఫలితాలు వెలువడిన విషయం తెలిసిందే. సిఎన్ఎన్ సర్వేల్లో కమలాహారిస్‌కు 45 శాతం ఓట్లు రాగా ట్రంప్‌కు మాత్రం 47 శాతం ఓటింగ్ వచ్చింది.

# ఉష చిలుకూరి మూలాలు ఉయ్యూరులోనే!



## అమెరికా వైస్ అభ్యర్థి సతీమణిపై నెటిజన్ల ఆరా..

**న్యూఢిల్లీ,జులై 18:** అమెరికా ఉపాధ్యక్షపదవికి ఓహియో సెనేటర్ జెడీవాన్స్ పేరును రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ప్రకటించగానే ఆయన భార్య ఉష చిలుకూరి వాన్స్ పేరు ఇపుడు అమెరికాలోనే కాకుండా భారత్‌లో కూడా మారుమోగుతోంది. ఆమె వంశవృక్షంపై పలువురు ఆరా తీస్తున్నారు. ఉష చిలుకూరి కృష్ణా జిల్లా ఆడపడుచు. ఆమె మూలాలు ఉయ్యూరు మండలం సాయిపురం గ్రామంలో ఉన్నాయి. ఉషకు తాతవరుసఅయిన చిలుకూరి రామ్మోహనరావు కుటుంబం ప్రస్తుతం ఇక్కడ నివసిస్తోంది. ఉష పూర్వీకులు కృష్ణా జిల్లానుంచి దశాబ్దాల కిందటే ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. సాయిపురంలో 18వ శతాబ్దంలో చిలుకూరి బుచ్చిపాపయ్యశాస్త్రి నివసించారు. ఆయన సంతానమే శాఖోపశాఖలుగా మారి ఉషవరకూ విస్తరించింది. ఆమె ముత్తాత వీరావధాన్లు, ఆయనకు రామశాస్త్రి, సూర్యనారాయణశాస్త్రి, సుబ్రహ్మణ్య శాస్త్రి వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ మూర్తి అని ఐదుగురు సంతానం. వీరిలో రామశాస్త్రి ఎప్పుడో మద్రాసు వెళ్లిపోయారు ఐఐటి మద్రాసులో ఆయన ప్రొఫెసర్. ఆయనభార్య బాలాత్రిపురసుందరి, వీరికి అవధాని, నారాయణశాస్త్రి, రాధాకృష్ణ ముగ్గురు కుమారులు. శారద కుమార్తె. ముగ్గురు కుమారులూ అమెరికాలో స్థిరపడగా శారద చెన్నైలో ఉంటున్నారు. రాధాకృష్ణ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చేసారు. శాన్‌డియాగో విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నారు. ఆయన పామర్రుకు చెందిన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరి సంతానమే ఉష. సాయిపురానికి చెందిన రామ్మోహనరావు మాట్లాడుతూ ఉషతాత రామశాస్త్రి చిన్నసోదరుడు గోపాలకృష్ణశాస్త్రి తాను తోడల్లుళ్లం అని ఒక ఇంటి ఆడపడుచులనే వివాహాలుచేసుకున్నామని వివరించారు. ఇటీవలే తమ వంశవృక్షం రూపొందించినట్లు కూడా ఆయన చెప్పారు. ఉషకు విశాఖపట్నంలో ఇప్పటికీ బంధువులున్నారు. 90 ఏళ్లవయసులోనూ విద్యార్థులకు పాఠాలు చెప్పడంతోపాటు పరిశోధనలుచేస్తున్న ప్రొఫెసర్ శాంతమ్మకు ఉష మనవరాలి వరస అవుతారు. శాంతమ్మభర్త చిలుకూరి సుబ్రహ్మణ్య శాస్త్రి. తెలుగు ప్రొఫెసర్‌గా పనిచేసిన ఆయన కొన్నేళ్లక్రితం మరణించారు. సుబ్రహ్మణ్యశాస్త్రి సోదరుడు రామశాస్త్రి ఆయన కుమారుడు రాధాకృష్ణ శాస్త్రి సంతానమే ఉష. చెన్నైలో వైద్యురాలిగా ఉన్న ఉష మేనత్త శారద తాము వాన్స్ ఉషల వివాహానికి కూడా వెళ్లామని గుర్తుచేసుకున్నారు. మాబంధువులు అమెరికాలో వివిధ సంస్థల్లో ఉన్నతస్థానాల్లో పనిచేస్తున్నారు. ఉష దంపతులు ఈస్థాయికి వెళ్లారని తెలియగానే సంతోషంగా గర్వంగా అనిపించింది. నా ఆశీస్సులు వారికిఎప్పుడూ ఉంటాయిఅని శాంతమ్మ అన్నారు. ఎన్నికల తర్వాత వాన్స్ దంపతులను విశాఖకు ఆహ్వానిస్తామని 98 ఏళ్లప్రొఫెసర్ శాంతమ్మ చెపుతున్నారు. గత ఏడాదివరకూ విశాఖపట్టణం నుంచి విజయనగరంలోని సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో బోధనలు చేసేందుకువెళ్లేవారు. ప్రస్తుతం పరిశోధక విద్యార్థులకు మార్గదర్శకురాలిగా ఉన్నారు.

# ట్రంప్‌ను ఓడించడం నీవల్ల కాదు బైడెన్



## నేరుగా ఫోన్ చేసి చెప్పిన నాన్సీపెలోసీ!

**వాషింగ్టన్, జులై18:** జోబైడెన్ అధ్యక్ష రేసు నుంచి వైదొలగాలని సొంతపార్టీ కీలక నేతలే డిమాండ్లను తీవ్రం చేశారు. తాజాగా డెమోక్రటిక్ సీనియర్ నాన్సీ పెలోసీ ఆయనకు ఫోన్ చేసి మరీ రేసు నుంచి వైదొలగాలని కోరినట్లు సమాచారం. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌పై సొంత పార్టీ నుంచే ముప్పెటలా ఒత్తిడి పెరిగిపోతోంది. డెమోక్రటిక్ పార్టీ సీనియర్ నేత, మాజీ హౌస్ స్పీకర్ నాన్సీ పెలోసీ కూడా బైడెన్‌పై నేరుగా అసంతృప్తి వ్యక్తం చేసినట్లు అమెరికా పత్రికల్లో కథనాలు వెలువడుతున్నాయి. ఆమె నేరుగా బైడెన్‌కే ఫోన్ చేసి.. 2024లో నువ్వు ట్రంప్‌ను ఓడించలేవని ఎన్నికల సూచనలు వెల్లడిస్తున్నాయి' అని చెప్పినట్లు తెలుస్తోంది. దీంతోపాటు 81 ఏళ్ల బైడెన్ కనుక అధ్యక్ష రేసులో కొనసాగితే .. నవంబర్ ఎన్నికల్లో ప్రతినిధుల సభలో కూడా డెమోక్రాట్ల అవకాశాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేసినట్లు ఆంగ్ల పత్రిక సిఎన్ఎన్ కథనంలో పేర్కొంది.

మరోవైపు బైడెన్‌మాత్రం తాను చూసిన పోలింగ్ అంచనాలు మొత్తం తనకు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నట్లు ఆ కథనంలో వెల్లడించారు. ఇప్పటికే బైడెన్ అభ్యర్థిత్వంపై ఒబామాతో కలిసి గతవారం పెలోసీ ప్రైవేటుగా పలువురి వద్ద ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసందే. డెమోక్రాట్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వం మార్పుపై మాట్లాడిన పెద్ద నేతల్లో పెలోసీ నాలుగో వారు.

సెనేట్ నేత చాక్ స్కూమర్ కూడా బైడెన్ వైదొలగాలని గత వారం డిమాండ్ చేసినట్లు కథనాలొచ్చాయి. కాలిఫోర్నియా డెమోక్రటిక్ ప్రతినిధి ఆడమ్ షిఫ్ కూడా బైడెన్ రేసు నుంచి వెనక్కి తగ్గాలని కోరారు. ఈ ప్రకటనతో పార్టీ ప్రతినిధి తొలిసారిగా బహిరంగంగా పిలుపు నిచ్చినట్లు అయింది. 'నవంబర్‌లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌ను బైడెన్ ఓడించగలరా అనేది నాకు తీవ్రమైన ఆందోళన కలిగిస్తోంది. పోటీ నుంచి తప్పుకోవాలా .. వద్దా అనే నిర్ణయాన్ని ఆయన మాత్రమే తీసుకోగలరు' అని షిఫ్ పేర్కొన్నారు. మరోవైపు జోబైడెన్‌కు కొవిడ్ సోకినట్లు తేలింది. దీంతో ప్రస్తుతం ఏకాంతంలో ఉన్నారు.



## మాల్‌కు ఏడు రోజులు తాళం..

### రైతుకు అవమానంపై కర్ణాటక చర్యలు

**బెంగళూరు, జులై 18:** పంచెకట్టుతో వచ్చిన ఓ అన్నదాతను బెంగళూరులోని ఓ మాల్‌లోకి రానివ్వకపోవడంతో తీవ్ర విమర్శలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై కర్ణాటక ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఏడు రోజుల పాటు మాల్‌ను మూసివేయాలంటూ ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రవర్తన వ్యక్తి గౌరవానికి భంగం కలిగించడం కిందికే వస్తుందంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. మాగడి రోడ్డు జిటి మాల్‌లోని మల్టీప్లెక్స్‌లో కుమారుడితో కలిసి సినిమా చూసేందుకు వచ్చిన హావేరికి చెందిన ఫకీరప్ప అనే రైతును అక్కడి కాపలాదారు గోపాల్ అడ్డుకున్నాడు. పంచెకట్టుకుని వచ్చిన ఆయన్ను లోపలికి అనుమతించలేదు.

ఈ ఘటనపై రైతు సంఘాల నాయకులు తీవ్రంగా స్పందించారు. మాల్ యాజమాన్యం క్షమాపణలు చెప్పకపోతే, పంచెకట్టుతో వేల మంది రైతులు వచ్చి మాల్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. దాంతో దిగొచ్చిన మాల్ యాజమాన్యం రైతుకు శాలువా కప్పి సత్కరించింది. అందరి ముందు క్షమాపణలు కోరింది. ఇకపై ఇటువంటి పొరపాటు చేయబోమని ప్రకటించింది.

# బంగ్లాదేశ్ వర్సిటీల్లో ఘర్షణలు

## పర్యటనలకు వెళ్లొద్దని భారతీయులకు సూచన



**ఢాకా,జులై 18:** ఉద్యోగాల్లో కోటాపై బంగ్లాదేశ్ వర్సిటీల్లో ఘర్షణలు కొనసాగుతున్న నేపథ్యంలో అక్కడి భారతీయులకు ఇండియన్ ఎంబసీ అడ్వైజరీ జారీ చేసింది. అనవసర ప్రయాణాల వద్దని సూచించింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విధానాన్ని సంస్కరించి.. ప్రతిభకు పట్టం కట్టాలని డిమాండు చేస్తూ బంగ్లాదేశ్‌లోని విశ్వవిద్యాలయాల్లో గత కొన్ని రోజులుగా ఆందోళనలు జరుగుతున్నాయి. ఇవి కాస్తా హింసాత్మకంగా మారిన నేపథ్యంలో అక్కడి దేశ పౌరులకు భారత ఎంబసీ గురువారం అడ్వైజరీ జారీ చేసింది. ప్రయాణాలను తగ్గించుకోవాలని సూచించింది. 'బంగ్లాదేశ్‌లో ప్రస్తుతమున్న పరిస్థితుల నేపథ్యంలో భారత కమ్యూనిటీకి చెందిన పౌరులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి. అనవసర ప్రయాణాలు చేయొద్దు. బయటకు వెళ్లాల్సిన పరిస్థితులు ఎదురైతే సాయం కోసం వెంటనే హైకమిషన్, అసిస్టెంట్ కమిషన్స్‌ను సంప్రదించండి' అని ఎంబసీ తమ అడ్వైజరీలో వెల్లడించింది. 24 గంటల ఎమర్జెన్సీ నంబర్లను కూడా విడుదల చేసింది. ప్రస్తుత కోటా విధానం ప్రకారం.. 1971లో బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో అశువులు బాసిన వారి పిల్లలకు, మనవళ్లు, మనవరాళ్లకు 30 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. 10 శాతం స్థానిక పరిపాలన జిల్లాల వారికి, 10శాతం మహిళలకు, 5శాతం మైనారిటీ తెగల వారికి, 1శాతం దివ్యాంగులకు ఇస్తున్నారు. ఈ పద్ధతిని సంస్కరించి.. ప్రతిభ ఆధారంగా మొదటి, రెండోశ్రేణి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీచేయాలని డిమాండ్ చేస్తూ బంగ్లాదేశ్‌లోని ప్రధాన నగరాలైన ఢాకా, రాజ్‌షాహీ, ఖుల్నా, చత్తోగ్రాంలలో పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. దీనికి ఢాకా విశ్వవిద్యాలయ విద్యార్థులు నాయకత్వం వహిస్తున్నారు. ఇటీవల ఆందోళనకారులకు, వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన అధికార అవామీలీగ్ పార్టీ విద్యార్థి సంఘాల నేతలకు మధ్య జరిగిన ఘర్షణల్లో ఆరుగురు మృతి చెందగా 100 మందికి పైగా గాయపడ్డారు. దీంతో పారామిలిటరీ బలగాను రంగంలోకి దించి దేశవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు.



ఉత్తరాఖండ్‌లోని చంపావత్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా కొండ చరియలు భారీగా విరిగిపడిన దృశ్యం

# పరీక్ష కేంద్రాల వారీగా 'నీట్' ఫలితాలు ప్రకటించండి

## ఎన్టీయేకు సుప్రీం ఆదేశాలు, తిరిగి 22కి వాయిదా




**న్యూఢిల్లీ, జులై 18:** నీట్, యుజి పేపర్ లీకేజీ, పరీక్ష నిర్వహణలో అవకతవకలపై విచారణ జరుపుతోన్న భారత సర్వోన్నత న్యాయస్థానం పరీక్ష కేంద్రం, నగరాల వారీగా వాటి ఫలితాలు ప్రకటించాలని ఎన్టీఎను ఆదేశించింది. ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు వాటిని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని పేర్కొంది. నీట్, యూజి సంబంధిత పిటిషన్లను జులై 22న తిరిగి విచారిస్తామని సుప్రీం కోర్టు పేర్కొంది. పరీక్ష కేంద్రాల వారీగా ఫలితాలను వెల్లడించేటప్పుడు విద్యార్థుల వివరాలను కనిపించకుండా చూడాలని సూచించింది. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ యుజి పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. విస్తృత స్థాయిలో పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని గుర్తిస్తేనే రీటెస్ట్‌కు ఆదేశించగల మని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా తీవ్ర వాదనలు కొనసాగాయి. ప్రాథమిక ఆధారాల ప్రకారం, ప్రశ్నపత్రం లీకేజీ కేవలం పాట్నా, హజారీబాగ్‌లకే పరిమితమైనట్లు కనిపిస్తోందని కోర్టు పేర్కొంది. అయితే గుజరాత్‌లో అలాంటి దేమీ జరగలేదని చెప్పలేమని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో పేపర్‌లీక్ కొన్ని కేంద్రాలకే పరిమితమైందా?లేదా ఇతర కేంద్రాలు, దేశ వ్యాప్తంగా వ్యాపించిందా? అనే విషయాలు తెలిసేందుకు ఫలితాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంచడం కీలకమని వ్యాఖ్యానించింది. అయితే విద్యార్థుల గోప్యత దృష్ట్యా వారి వివరాలు కనిపించకుండా ఉంచాలని తెలిపింది.

# చాందిపుర వైరస్ బాధితుల ఆరోగ్యం విషమం

## మరో నాలుగేళ్ల బాలిక వైరస్‌బారిన పడి మృతి

**అహ్మదాబాద్,జులై 18:** గుజరాత్‌లో ప్రబలుతున్న చాందిపుర వైరస్ మరో నాలుగేళ్ల బాలికను బలితీసుకుంది. ఇప్పటికే ఆరుగురు ఈ వైరస్ బారినపడి మృతిచెందగా మరో 14 మందికి ఈ వైరస్ సోకడంతో వారంతా ఆసుపత్రుల్లోచేరి విషమపరిస్థితుల్లో ఉన్నట్లు ఆరోగ్యశాఖ అధికారులు చెపుతున్నారు. ఇప్పటివరకూ రాష్ట్రంలో 29 కేసులు చాందిపుర వైరస్ సోకినట్లు నమోదయ్యాయయని, ఈ వైరస్‌కు జ్వరం, ఫ్లువంటి లక్షణాలే ఉంటాయని, తీవ్రస్థాయిలో మెదడులో మంటలు మండుతున్నట్లు అనిపిస్తుంది అంటే ఎన్‌సెఫలిటిస్ తరహా లక్షణాలు పెరుగుతాయని అన్నారు. ఆరవల్లి జిల్లాలోని మోటాకంథారియా గ్రామంలో నాలుగేళ్ల బాలికనుంచి నమూనాలు సేకరించామని సబర్‌కాంత జిల్లాలోని హింత్‌నగర్ ఆసుపత్రిలో ఈ బాలిక చనిపోయిందని జిల్లా ఆరోగ్యధికారి సిడిహెచ్ఒ రాజ్ సుతారియా చెప్పారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌కు చెందిన ఒకరోగికి ఈ వైరస్ వచ్చిందని, ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగానే చనిపోయినట్లు ఆయన చెప్పారు. మరో 12కేసులు తీవ్రస్థాయిలో ఉన్నాయని, సబర్‌కాంతలో రెండు, ఆరవల్లిలో రెండు, వమిసాగర్‌లో ఒకటి, మెహసానాలో ఒకటి, రాజ్‌కోట్‌లో రెండు, సురేంద్రనగర్‌లో ఒకటి, అహ్మదాబాద్‌లో ఒకటి, మోర్బిలో రెండు, జిఎంసిలో ఒకటి చొప్పున ఉన్నట్లు తేలింది. మొత్తం 29 కేసులు అనుమానంగా నమోదయితే వీటిలో 15 కేసుల్లో వైరస్ ఉన్నట్లు తేలింది. తాజాగా ఒకరు చనిపోవడంతో మృతులసంఖ్య ఏడుకుపెరిగింది.



# జ్యోతిర్మఠ్ స్వామీజీ వ్యాఖ్యలపై ఎంపి కంగనా ఫైర్!

**న్యూఢిల్లీ,జులై 18:** మహారాష్ట్రలోని ఎంవిఎ కూటమిలోని థాకరే శివసేనకు మద్దతుగా జ్యోతిర్మఠ్ స్వామీజీ స్వామి అవిముక్తేశ్వరానంద్ సరస్వతి చేసినవ్యాఖ్యలను ఎంపి కంగనారనౌత్ తీవ్రంగా ఖండించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేను విశ్వాసఘాతకుడు అన్నట్లు మాట్లాడారని, ఇలాంటి వ్యాఖ్యలతో మొత్తం హిందూ సెంటిమెంట్లనుకూడా స్వామీజి అవమానించారని బిజెపి ఎంపి కంగనారనౌత్ ధ్వజమెత్తారు. షిండేనుద్దేశించి జ్యోతిర్మఠం శంకరాచార్యలు ఎవరైతే విశ్వాసఘాతుకానికి పాల్పడ్డారో వారు హిందువులు కానేకాదని అన్నారు. మనమంతా హిందువులమని సనాతన ధర్మాన్ని పాటించేవారమని పాపపుణ్యాలను విశ్వసిస్తామని, వీటన్నింటికంటే విశ్వాసఘాతకం అనేది అతిపెద్ద పాపం వంటిదని ఆయన అన్నారు. మహారాష్ట్రలో ఇపుడు అదే జరిగిందని స్వామీజీ పేర్కొన్నారు థాకరేకు విశ్వాసఘాతుకం జరిగిందని, మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేంతవరకూ ఈ బాధ మనలో తగ్గదనికూడా చెప్పినట్లు స్వామీజీ అన్నారు. మహారాష్ట్ర ప్రజలు ఈ విశ్వాసఘాతుకాన్ని సహించలేదని, అందుకే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి 30స్థానాలు ఇచ్చారని, అదే ఎన్డీయేకు 21స్థానాలు మాత్రమే ఇచ్చారన్నారు. రాజకీయాలతో మాకు సంబంధం లేదని, హిందూత్వంలో నమ్మకద్రోహం క్షమించరానిదని ఆమోదించలేనిదని శంకరాచార్య అన్నారు. అయితే స్వామీజీ వ్యాఖ్యలను కంగనా రనౌత్ తీవ్రంగా ఖండించారు. రాజకీయ నాయకులు రాజకీయాలు చేయకపోతే గోల్‌గప్పాలు అమ్ముతారా అని ప్రశ్నించారు. రాజ్యాంగంలోనే కూటములు, ఒప్పందాలు అనేవి ఉంటాయని రాసి ఉందని, కాంగ్రెస్ పార్టీ 1907లో చీలిందని, మళ్లీ 1971లో కూడా చీలిందని ఆమె తన సోషల్‌మీడియా హ్యాండిల్‌పై గుర్తుచేసారు. స్వామి శంకరాచార్య హిందూ సెంటిమెంట్లకు విఘాతం కలిగించారని షిండేను నమ్మకద్రోహి, విశ్వాసఘాతకుడని చెప్పి హిందూయిజంపై దెబ్బకొట్టారని చెప్పిన ఆమె స్వామీజి హిందూమతాన్ని అవమానించారని దెప్పిపొడిచారు.

# భారత్ శక్తిమంతమైన దేశం..

## వారి ప్రజల ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం: రష్యా

**న్యూయార్క్, జులై 18:** బయటి శక్తుల ప్రభావం లేకుండా దేశ ప్రయోజనాలు, తమ భాగస్వాములను స్వయంగా నిర్దేశించుకోగల శక్తిమంతమైన దేశం భారత్ అని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ అన్నారు. మాస్కోతో ఉన్న చమురు సహకారం వల్ల భారత్ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోందని తెలిపారు. ఇటీవల ప్రధాన మంత్రి మోడీ రష్యా పర్యటనపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని కొట్టిపారేశారు.

రష్యా ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి అధ్యక్ష హోదాలో ఉంది. ఈ నేపథ్యంలో వివిధ సమావేశాలకు అధ్యక్షత వహించేందుకు లావ్రోవ్ న్యూయార్క్‌లో ఉన్నారు. ఈ సందర్భంగా ఇటీవల మోడీ రష్యా పర్యటన, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై వస్తున్న విమర్శల గురించి విలేకరులు ఆయన వద్ద ప్రస్తావించగా పైవ్యాఖ్యలు చేశారు. మోడీ ఈ నెల 8, 9 తేదీల్లో రష్యాలో పర్యటించిన విషయం తెలిసిందే. ఆ దేశ అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలు జరిపిన ఆయన పలు ద్వైపాక్షిక అంశాలపై సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.

భారత్ చమురు అవసరాల గురించి విదేశాంగ మంత్రి జైశంకర్ గతంలోనే స్పష్టంగా వివరించారని ఈ సందర్భంగా లావ్రోవ్ గుర్తు చేశారు. ఏయే దేశాలు రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తున్నాయో.. అది కాలానుగుణంగా ఎంతమేర పెరిగిందో ఆయన గణాంకాలతో సహా వివరించినట్లు స్పష్టం చేశారు.

# వరదనీటి ఉధృతితో కొట్టుకుపోయిన రహదారి బాట

## - వరద పోటును పరిశీలించిన ఎమ్మెల్యే గిడ్డి - అప్రమత్తమైన అధికార యంత్రాంగం - మూడు చోట్ల బోట్లు ఏర్పాటు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 18, ప్రభాతవార్త :** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నది వరద పోటుతో ఉరకలేసోంది. పి.గన్నవరం మండలంలోని గంటి పెదపూడి గ్రామం బూరుగులంక వద్ద గోదావరి వరద నీటి ఉధృతి పెరగడంతో వైనతేయ నదిపాయ మీదుగా లంక గ్రామాలకు వెళ్లేందుకు గ్రామస్థులు ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక రహదారి బాట గురువారం కొట్టుకు పోయింది. ఈ నేపథ్యంలో స్థానిక లంక గ్రామాలైన గంటి పెదపూడి లంక, ఊడిమూడి లంక, అరిగెలవారి పేటలతో బాటు బూరుగులంక గ్రామ ప్రజలు కూడా ఇకపై రాకపోకలు సాగించేందుకు నాటు పడవలపై ఆధారపడాల్సిన పరిస్థితి వచ్చింది. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ గురువారం సాయంత్రం బూరుగులంక వద్ద గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు. హుటాహుటీన అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి లంక గ్రామ వాసులు, విద్యార్థులు, రైతులకు ఇబ్బందులకు గురికాకుండా రాకపోకలు సాగించేందుకు మూడు బోట్లను సిద్ధం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 4 మండలాలలో గోదావరి పరివాహక ప్రాంతాలలో ఉన్న ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా వరద సహాయక చర్యలను అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నాలుగు మండలాల తహసీల్దార్లు అప్రమత్తంగా ఉండాలని సూచించామన్నారు. వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గనిసెట్టి నాగలక్ష్మి, స్థానిక సర్పంచి దంగేటి అన్నవరం, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి వాసంశెట్టి కుమార్, ఎంపిటిసి పల్లి మోషే, జనసేన, భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సాధనాల శ్రీ వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి సాయిబాబు, నాయకులు యడ్ల ఏసు

# డ్రైన్ల పూడికతీత పనులకు రూ.50కోట్లు విడుదల



## - సీజనల్ వ్యాధుల నియంత్రణకు తాగునీరు కలుషితం కాకుండా చర్యలు
## - నిరుపేదలకు తక్కువకే ఆహారాన్ని అందించే అన్నా క్యాంటిన్లు ఆగస్టు 15నుంచి ప్రారంభం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పురపాలక మంత్రి నారాయణ

**సచివాలయం,జూలై 18,ప్రభాతవార్త :** మునిసిపాలిటీల్లో డ్రైన్ల పూడికతీత పనులకు రూ.50కోట్లు విడుదల చేసినట్లు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.వచ్చే 10రోజుల్లో అన్ని డ్రైన్లలో నూరుశాతం పూడికతీత పనులు పూర్తిచేయాలని మున్సిపల్ కమీషనర్లను ఆదేశించినట్లు తెలిపార.గురువారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని 106మున్సిపాలిటీలు, 17మున్సిపల్ కార్పొరేషన్ల కమీషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రస్తుత సీజన్‌లో ఎలాంటి వ్యాధులు ప్రభలకుండా ఉండేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు.ఈ మధ్యకాలంలో పిడుగురాళ్ళ మున్సిపాలిటీలోని లెనిన్‌నగర్,మారుతీనగర్‌ల్లో డయేరియా కేసులు ఎక్కువగా నమోదయ్యాయని అందుకు ఆయా ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ఆర్‌ఓ ప్లాంట్లు,బోరు బావుల్లో కలుషితమైన నీటిని తాగడమే కారణమనే విషయాన్ని గుర్తించి,వాటిని ఆపేయడం వల్ల డయేరియా తగ్గిందన్నారు.పైప్ లైన్ల మరమ్మత్తు పనులు,డ్రైన్‌లలో పూడిక తొలగింపు పనులను యుద్ధప్రాతిపదికన నిర్వహిస్తున్న నేపథ్యంలో కాచి చల్లార్చిన నీటినే తాగాలని ప్రజలు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. నిరుపేదలకు అతి తక్కువ రేట్లకే నాణ్యమైన ఆహారాన్ని ఆహ్లాదకర వాతావరణంలో అందించే అన్నా క్యాంటిన్లు ఆగస్టు 15నుంచి ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో 203అన్నా క్యాంటీన్లు ప్రారంభించినప్పటికీ 183క్యాంటీన్లు మాత్రమే ఫంక్షనింగ్‌లోకి వచ్చాయని,వాటి ద్వారా రోజుకి దాదాపు 2.25లక్షల మంది భోంచేసేవారని తెలిపారు.మిగిలిన 20క్యాంటీన్లలో 18క్యాంటిన్లు భవనాలు పూర్తవ్వగా,2క్యాంటీన్లు భవనాలు ప్రాధమిక దశలోనే నిలిచిపోయాయన్నారు.గత ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను అన్నింటిని మూసేసి వాటిలో కొన్ని వార్డు సచివాలయాలుగా, మరికొన్ని స్టోరేజ్ రూమ్‌లుగా వినియోగించుకోవడం జరిగిందన్నారు.గతంలో అక్షయపాత్ర సంస్థ ఎంతో చక్కగా నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేసేదని,అదేతరహాలో అదే రేట్లకు ఈ సారి కూడా ఆహారాన్ని సరఫరా చేసేందుకు టెండర్లను కూడా స్వీకరించడడం జరిగిందని, వాటిని ఈనెల 22వ తేదిన ఓపెన్ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌వెస్ట్‌మెంట్ బ్యాంకు ప్రాజెక్టు గడువు జూన్ నెలాఖరుకు ముగిసిందని,మా ప్రభుత్వ విజ్ఞప్తిపై మరో మాసం ఆ ప్రాజెక్టు గడువును ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు

# నరసాపురం ఎంపిడిఒ ఆచూకీ కోసం కొనసాగుతున్న గాలింపు

## - ఎంపిడిఒ కుటుంబసభ్యులతో ఫోన్‌లో మాట్లాడిన సిఎం చంద్రబాబు
## - నరసాపురం ఎంపిడిఒ అదృశ్యం పై విచారణ చేపట్టండి : డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



సిఎం చంద్రబాబుకు ఫోన్‌లో తన భర్త గురించి వివరిస్తున్న ఎంపీడీవో వెంకరమణ భార్య,ఇన్‌సెట్ చంద్రబాబు

**విజయవాడ,జూలై18,ప్రభాతవార్తప్రతినిధి:** నరసాపురం ఎంపీడీవో ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. విజయవాడలోని ఏలూరు కాలువలో నాలుగు రోజులుగా గాలింపు చేపట్టారు. ఈ నేపథ్యంలో గురువారం సీఎం చంద్రబాబు వెంకటరమణరావు కుటుబసభ్యులతో ఫోన్‌లో మాట్లాడారు.రమణరావు చివరిగా ఇంటికి వెళ్ళేటప్పుడు ఏమీ చెప్పారు,ఆయర ఒత్తిడికి గల కారణాలను అడిగి తెలసుకున్నారు.కొద్దిరోజులుగా తన భర్త తీవ్రవత్తిడిలో ఉన్నారని వెంకటరమణ భార్య సునీత చంద్రబాబుకు ఫోన్‌లో చెప్పారు.ఉద్యోగ సంబంధ విషయాల్లో ఆయన బాధపడ్డారని తెలిపారు.నిజాయితీ పరుడైన వెంకటరమణ ఆచూకీ లేకుండా పోవడం పట్ల చంద్రబాబు విచారం వ్యక్తం చేసారు.ఆయన కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు.ఆయన కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేసారు.ఎంపీడీవో చివరిసారిగా మచిలీపట్నం రైల్వేస్టేషన్ నుంచి నేరుగా మధురానగర్ స్టేషన్‌లో దిగినట్లు పోలీసులు గుర్తించారు. రైల్వేస్టేషన్ నుంచి కాల్వకట్ట వరకు సుమారు 2 కిలోమీటర్లు ఆయన నడిచినట్లు చెప్పారు. అర్ధరాత్రి సమయంలో కాలువలోకి దూకి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఫోన్ సిగ్నల్ ఆధారంగా ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఒక వ్యక్తి నీళ్లలో దూకినట్లుగా పెద్దగా శబ్దం వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. తండ్రి ఆచూకీ కోసం గత రెండురోజులుగాగా ఆయన కుమారులు ఏలూరు కాల్వ కట్టపైనే ఎదురుచేశారు. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది కేసరపల్లి నుంచి విజయవాడ వైపు గాలిస్తున్నారు. రెండు బోట్లలో 30 మంది సిబ్బంది ఇందుకోసం పనిచేస్తున్నారు.ఎంపీడీవో అదృశ్యం పై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు. ఈ కేసు విచారణ వేగవంతం చేయాలని ఆదేశించారు. అదృశ్యానికి కారకులైనవారిని కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. నరసాపురం ఎంపీడీవోగా పనిచేస్తున్న వెంకటరమణరావు (వెంకటరమణ) విజయవాడ నగర శివారుల్లోని కానూరు మహాదేవపురం కాలనీలో నివాసముంటున్నారు.ఆయన సెలవు రోజుల్లో ఇంటికి వస్తుంటారు.ఈ నెల 10వ తేదినుంచి 20వ తారీఖు వరకు ఆయన సెలవు పెట్టి కానూరు వచ్చారు.ఈ నెల 15న మచిలీపట్టణంలో పని ఉందంటూ ఇంట్లో చెప్పి వెళ్ళారు. ఆ రోజు రాత్రి 10గంటలకు ఇంటికి ఫోన్ చేసి,తాను బందరులో ఉన్నానని తెలిపారు.రావడం ఆలస్యమవుతందని తెలిపారు.తరువాత ఆయన ఆచూకీ తెలియలేదు.ఆయన ఫోన్‌కుడా పనిచేయలేదు.,అర్ధరాత్రి దాటాక " నా పుట్టిన రోజైన 16వ తేదీయే,నేను చనిపోయే రోజు కుడా,అందరు జాగ్రత్త" అని భార్యకు ఫోన్ మెసేజ్ పంపించారు.దాంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఈ నెల 16వ తేదిన పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేసారు.వెంటనే దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు రమణారావు వాహనం మచిలీపట్టణం రైల్వే స్టేషన్‌లో ఉన్నట్లు గుర్తించారు.దాంతో వారు విజయవాడ,మచిలీపట్టణం ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు.ఎంపీడీవో అదృశ్యం వెనుక మాధవాయిపాలెం పెర్రీ రేవు పాటదారు రూ.లక్షలో బకాయిలు ఉండటమే కారణమంటున్నారు.నరసాపురం పరిధిలోని ఈ రేవుపై పంటు నిర్వహణలో నరసాపురం,బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటి పల్లి మండల పరిషత్తులకు భాగస్వామ్యం ఉంది.

# నేటినుండి శాకంబరి ఉత్సవాలు, భక్తులను అనుగ్రహించనున్న దుర్గమ్మ

**ఇంద్రకీలాద్రి, జూలై 18, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ శాకంబరి మాతగా నేటినుండి దర్శనమిచ్చి భక్తులను అనుగ్రహించనుంది. ఈ మేరకు దుర్గమ్మ ఆలయం సుందరంగా ముస్తాబైంది. పలు రకాల కూరలు, పండ్లు, పూలతో ఆలయాన్ని చూడముచ్చటగా అలంకరించారు. ముందుగా ఇఒ లాంఛనప్రాయంగా కాయగూరలు గుచ్చే పనులను పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా అలంకరణకు సిద్ధమైన కూరలుపండ్లు దండలను ఇఒ పరిశీలించారు. ఈనెల 21 శుక్రవారం త్రయోదశి నుండి ఆదివారం 23వ తేదీ పౌర్ణమి వరకు ఉత్సవాలు నిర్వహిస్తారు. 19వ తేదీ ఉదయం 8 గంటలకు విఘ్నేశ్వరపూజ, రుత్విక్‌వరుణ, పుణ్యాహవచనము, అఖండ దీపారాదన, అంకురార్పణ జరుగుతాయన్నారు. సాయంత్రం 4 గంటలకు కలశస్థాపన, అగ్ని ప్రతిష్టాపన, మండపారాధన హారతి, మంత్రపుష్పము, ప్రసాదవితరణ జరుగుతాయన్నారు. 20వ తేదీ శనివారం ఉదయం 8 గంటలకు సప్తశతీ పారాయణం, మహావిద్యా పారాయణము, హోమములు, సాయంత్రం 5 గంటలకు మూలమంత్ర హవనములు, మండపపూజ, హారతి, మంత్రపుష్పము, ప్రసాద వితరణ వుంటాయన్నారు. 21వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు సప్తశతీపారాయణము, మహావిద్యా పారాయణము, మరియు హోమము, శాంతి పౌష్టిక హోమములు, మండపపూజ, అనంతరం 9.30 గంటలకు మహాపూర్ణాహుతి, కలశోద్వాశన, మార్జనము, ప్రసాద వితరణము, ఉత్సవ సమాప్తి జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా శాకంబరి ఉత్సవాలు నిర్వహించబోయే మూడు రోజుల పాటు భక్తులకు కదంబం ప్రసాదం అందజేస్తామని ఇఒ తెలిపారు. ఈ కార్యక్రమాలను భక్తులు పరోక్ష సేవ ద్వారా ఇంటివద్దనుండే ఆన్‌లైన్లో బుక్ చేసుకొని సేవలు, పూజలు, తమ గోత్ర నామాలతో కోరిన రోజున జరిపించుకుని, వెబ్‌సైట్ ద్వారా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.కనకదుర్గమ్మ.ఓఆర్‌జి యూట్యూబ్ చానల్‌లో వీక్షించవచ్చన్నారు.





నిత్యాన్నదానంకు విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మచిత్రపటం అందజేస్తున్న దృశ్యం

- దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి: దుర్గమ్మను గురువారం నాడు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎవి రవీంద్రబాబు తమ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం వారికి శ్రీ దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.
- దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు: దుర్గమ్మను పాండిచ్చేరి హోంమంత్రి ఎ నమశ్శివాయం తమ కుటుంసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అలాగే సినీనటుడు వరుణ్‌సందేశ్ గురువారం దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన తదుపరి వారికి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.
- నిత్యాన్నదానికి విరాళం: విజయవాడకు చెందిన జెఎం కృష్ణారావు కుటుంబసభ్యులు రు.1,11,111ల విరాళాన్ని, కోట ఉమాదేవి రు. 50,116ల విరాళాన్ని గురువారం దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విరాళంగా అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.
- వైభవంగా ఆషాడం సారె: ఆషాడమాసం సందర్భంగా దుర్గమ్మకు ఆషాడం సారె సమర్పించడానికి వస్తున్న భక్తజనం గురువారం వైభవంగా నిర్వహిస్తూ సారెను సమర్పించారు. ఆషాడం సారె తెచ్చిన భక్తబృందాలకు ఇఒ కెఎస్ రామారావు మంగళ వాయిద్యాలు, మేళతాళాలు, వేదమంత్ర పఠనాలతో స్వాగతాలు పలికారు. భక్తబృందాలవారు దుర్గమ్మ దర్శనాన్ని చేసుకున్నారు.

# 'జనసేన' కీలక సభ్యత్వం ఓ ఎమోషన్

## -కార్యకర్తల క్షేమమే ధ్యేయం - పవన్‌కల్యాణ్ నిస్వార్థ పోరాటానికి ప్రజల ఆదరణ
## -'జనసేన' క్రియాశీలక సభ్యత్వ నమోదులో మంత్రి నాదెండ్ల మనోహర్



జనసేన పార్టీ సభ్యత్వ నమోదులో మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి, జూలై 18, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం ఒక భావోద్వేగంతో కూడుకున్న అంశమని, పార్టీ కసం కష్టపడిన ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యునిగా స్వీకరించి కష్టకాలంలో వారికి అండగా నిలవాలన్న మహోన్నత లక్ష్యంతో జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ మూడేళ్ల క్రితం ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చారని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. జనసైనికులు, వీర మహిళలు సైతం ఈ అద్భుత కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. అది ఈ రోజున పెద్ద దిక్కు కోల్పోయిన 344 కుటుంబాలకు అండగా నిలిచేలా చేసిందని మంత్రి మనోహర్ పేర్కొన్నారు. సంక్షేమమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తున్నామని అన్నారు. జనసేన క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం ఆవశ్యకతను ప్రజలకు వివరించి వారిని కూడా ఈ బృహోత్తమ కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలని పిలుపునిచ్చారు. గురువారం ఉదయం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోన నాలుగో విడత జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. .విజయవాడకు చెందిన జనసైనికుడు పటాల హరిప్రసాద్ , నాగమణి దంపతులకు తొలి సభ్యత్వాన్ని అందజేశారు. రాజగిరి సోమేశ్వరరావు, కమ్మిల్ల సోమనాధంలకు సభ్యత్వాలను అందజేశారు. అనంతరం మంత్రి మనోహర్ మాట్లాడారు. కార్యకర్తల కోసం భారతదేశంలో ఏ రాజకీయ పార్టీట చేయని విధంగా వారి కుటుంబాలను రక్షణ కల్పించేందుకు , ధైర్యం నింపేందుకు వారిని గౌరవించుకోవాలన్న పవన్ ఆలోచన నుంచి పుట్టిన కార్యక్రమం క్రియాశీలక సభ్యత్వం అని అన్నారు. కోవిడ్ సమమం వంటి కష్టకాలంలో మొదలుపెట్టిన ఈ కార్యక్రమం మొదటి ఏడాది లక్ష, రెండో ఏడాది మూడున్నర లక్షలు, గత ఏడాది 6.47 లక్షల సభ్యత్వాలు నమోదయ్యాయని తెలిపారు. ఈఏడాది 10 లక్షలకు పైగా సభ్యత్వాలు నమోదు లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. గడచిన మూడేళ్లలో రూ.20 కోట్లు పరిహారంగా ఆయా కుటుంబాలకు అందజేశామని మంత్రి మనోహర్ తెలిపారు. గత మూడేళ్లుగా విజయవాడలో ఈ కార్యక్రమానిన ప్రారంభించటం ఆనవాయితీగా వస్తోందని, ఆ ఆనవాయితీని కొనసాగించేందుకే తెనాలి కంటే ముందు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు వచ్చామని తెలిపిఆరు. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10 వేల సభ్యత్వాలు నమోదు చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గత పదేళ్లుగా తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ కష్టార్జితంతో పార్టీని నడిపిస్తున్నారని అన్నారు. అందుకే గత ఆరేళ్లుగా మనం చేస్తున్న పోరాటాలను ప్రజలు కూడా ఆదరించారని అన్నారు. ఇపుడు మనం ప్రభుత్వంలో ఉన్నామని, జనసైనికులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా నిలబడాలని అన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన తెచ్చుకోవాలన్నారు. సిఎం చంద్రబాబు నాయకత్వంలో ఏర్పాటైన కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందన్నారు. అయినప్పటికీ గత నెల రోజుల పాలనలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తూ, ప్రజలకు అండగా నిలబడుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం , జనసేన భవిష్యత్తులో మరింత బలంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టనుందని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలకు అర్ధమయ్యే విధంగా చెప్పాలన్నారు. ప్రజల కోసం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. విజయవాడలో మనకు నష్టం జరిగిందని, నమ్ముకున్న వ్యక్తి పార్టీని వదిలి వెళ్లిపోయారని కొంత మంది అడిగారని అన్నారు. ఆ నష్టానినన భర్తీ చేసేలా నూతన నాయకత్వాన్ని బలోపేతం చేస్తామన్నారు. పార్టీకి వ్యక్తులుముఖ్యమే కానీ వ్యక్తుల వల్లే వ్యవస్థ నిలబడదు అని అన్నారు. నిజాయితీగా నిలబడిన వారికి వ్యవస్థ అండగా నిలుస్తుందని అన్నారు. వ్యక్తిగత స్వార్థాలకు పోయి దూషించే ప్రణాళికలతో ముందుకు వెళ్తే నష్టం వారికే అని అన్నారు.

# ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల ప్రజలపై పిడుగు

## - పలు రైళ్లను నంద్యాల-ఎర్రగుంట్లమీదుగా మళ్లించాలి - రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు అనకాపల్లి ఎంపి డాక్టర్ సిఎం రమేష్ లేఖ

**గుంతకల్లు రైల్వే, జులై 18 ప్రభాతవార్త** రాష్ట్ర రాజధానిగా అమరావతినే కొనసాగిస్తామని ప్రకటించి, ఆ దిశగా అభివృద్ధి వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ పక్క ముందుకు వెళ్తుంటే, మరోపక్క ఉమ్మడి అనంతపురం, కర్నూలు, జిల్లాల వాసులు రాష్ట్ర రాజధానికి తమ అవసరాల నిమితం రాకపోకలు సాగించేందుకు ప్రజల డిమాండ్‌కు తగ్గ రైళ్లు లేక ఓ పక్క నానా అవస్తలు పడుతూ, చాలీ చాలని బోగీల్లో అష్టకష్టాలు పడుతూ నెట్టుకొస్తున్న సమయంలో మరో పిడుగు పడింది. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కేంద్రం మీదుగా ప్రస్తుతం తిరుగుతున్న ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలుతోపాటు మరికొన్ని రైలు సర్వీసులను నంద్యాల-ఎర్రగుంట్ల మార్గం మీదుగా మళ్లించాలని అనకాపల్లి ఎంపి డాక్టర్ సిఎం రమేష్ రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాశారు. నెంబర్ 17211 కొండవీడు ఎక్స్‌ప్రెస్‌తోపాటు, నెంబర్ 18463 ప్రశాంతిఎక్స్ ప్రెస్‌ను నెంబర్ 22883 గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్‌ను నెంబర్ 02811 భువనేశ్వర్-యశ్వంతపూర్ స్పెషల్, నెంబర్ 02863 హౌరా-యశ్వంతపూర్ స్పెషల్ రైల్వే సర్వీసులను ప్రస్తుతం తిరుగుతున్న నంద్యాల, ద్రోణాచలం మీదుగా కాకుండా, నంద్యాల- ఎర్రగుంట్ల మార్గం మీదుగా మళ్లించాలని, ఆయన రైల్వే మంత్రికి రాసిన తన లేఖ(ఆర్.సి నెంబర్.4/సి ఎంఆర్-కెడిపి/2024 తేది : 14-07-2024)లో కోరారు. అయితే కడప జిల్లా ప్రజల సౌకర్యార్థం కడప నుంచి బెంగుళూరుకు కొత్త రైళ్లను మంజూరు చేసుకొనేందుకు కేంద్రంలో అధికారంలో తమ పార్టీ అధికారంలో ఉండగా రైళ్లను మంజూరు కోరుకుంటే సముచితంగా, న్యాయబద్ధంగా ఉండేది. కానీ అలా కాకుండా ఉమ్మడి కర్నూలు అనంతపురం జిల్లాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఈ రైలు సర్వీసులను కడప జిల్లా మీదుగా మళ్లించాలని కోరుకోవడం ఎంత వరకు న్యాయమని పలువురు ప్రశ్నించారు. ఈ విషయమై ప్రజల్లో అభ్యంతరాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. ఈ అభ్యంతరాలు కాస్త నిరసనలు కాకముందే ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు ముఖ్యంగా ఎంపిలు,

ఎంఎల్ఏలు తక్షణం స్పందించి ఈ రైలు సర్వీసులు దారి మళ్లించకుండా జోక్యం చేసుకుని రైళ్ల దారి మళ్లింపు జరుగకుండా బ్రేకులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో రాష్ట్ర రాజధానికి వెళ్లేందుకు ఉన్న ఈ కొద్ది రైళ్లు సైతం కోల్పోతే ఉమ్మడి అనంతురం, కర్నూలు జిల్లాల ప్రజానికం తీవ్రంగా నష్టపోవాల్సి ఉంటుంది. నిత్యం రద్దీగా ఉండే ఈ రైళ్లు దారి మళ్లింపుకు గురికాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ ప్రాంతవాసులపై ఎంతైనా ఉంది.

# వైద్య కళాశాలల్లో గత ఏడాది ఫీజులే కొనసాగింపు!

**విజయవాడ,జూలై18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ వైద్య కళాశాలల్లో 2023-24విద్యా సంత్సరంలో ఫీజుల విధానాన్నే ఈ విద్యా సంవత్సరం (2024-25) కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రైవేటు వైద్య కళాశాలల్లో 2020-23 (బ్లాక్ పీరియడ్)లో యూజీలో కన్వీనర్ కోటాలో రూ.15 వేలు, బి-కేటగిరిలో రూ.12 లక్షలు, సి-కేటగిరీలో రూ.36 లక్షల ఫీజు తీసుకుంటున్నారు. మూడేళ్ల బ్లాక్ పీరియడ్ ముగిసినందున ఈ విద్యా సంవత్సరం నుంచి ఫీజులు మారాలి. అయితే కోర్టు కేసులు, ఇతర కారణాలతో గత విద్యాసంవత్సరం కన్వీనర్ కోటాలో 20%, యాజమాన్య కోటాలో 10% మేర ఫీజులు పెంచారు. ఇలాగే పీజీ ఫీజుల్లోనూ మార్పులు జరిగాయి. కిందటి విద్యా సంవత్సరంలో జరిగిన మార్పులను యథావిధిగా 2024-25 లోనూ అనుసరించే అవకాశం ఉంది. 2023-24లో ప్రారంభమైన 5 ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని 'బి' (సెల్ఫ్ ఫైనాన్సింగ్), సి (ఎన్నారై) కేటగిరీ సీట్లకు గత విద్యాసంవత్సర ఫీజులనే యథావిధిగా కొనసాగించబోతున్నారు. మరోవైపు 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసిన పాడేరు, పులివెందుల, ఆదోని, నంద్యాల, మదనపల్లె కళాశాలలకు ఎన్ఎంసీ అనుమతి నిరాకరించింది. గత వైకాపా ప్రభుత్వ నిర్వాకంతో ఫ్యాకల్టీ నియామకాలు పూర్తిస్థాయిలో, నిర్మాణాలు జరగకపోవడంతో ఎన్ఎంసీ ప్రవేశాలకు అనుమతించలేదు.

# రాంకో సిమెంట్స్ ఫ్యాక్టరీలో కార్మికుడు మృతి

**జగ్గయ్యపేట, జూలై 18, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని ధర్మవరప్పాడు తండ గ్రామ పరిధిలోగల రాంకో సిమెంట్స్ ఫ్యాక్టరీలో గురువారం జరిగిన ప్రమాదంలో మూడావత్ నాగులు (40) మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఫ్యాక్టరీలోని గ్యారేజీలో ఐవిసి రోడ్ క్లీన్‌చేసే మిషన్ రివర్స్‌గా వస్తున్న సందర్భంలో ప్రమాదం జరిగిన నాగులు తీవ్రగాయాలకు గురికాగా ప్రధమ చికిత్సచేసి విజయవాడకు తరలించారు. అయితే మార్గమధ్యంలోనే నాగులు మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు హతాశులయ్యారు. ఇరువురు ఆడపిల్లలు కలిగివున్న నాగులు కుటుంబానికి అన్యాయం జరిగిందంటూ గ్రామస్తులు ఫ్యాక్టరీ గేటు వద్ద నిరసన వ్యక్తంచేశారు. ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదం కాబట్టి తగిన పరిహారం చెల్లించి నాగులు కుటుంబాన్ని ఆదుకోవాలని నినాదాలుచేశారు. కేసు నమోదుచేసి చిల్లకల్లు పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# ఎయూ ఇంచార్జి విసిగా ఆచార్య జి.శశిభూషణరావు

**విశాఖపట్నం,జూలై 18 ప్రభాతవార్త** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇచార్జివీసీగా ఆచార్య జి.శశిభూషణరావు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ఉన్నత విద్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం ఆచార్య శశిభూషణరావు ఏయూలో ఇంచార్జి వీసీగా పదవీ బాధ్యతలను స్వీకరించారు.రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. అనంతరం ప్రిన్సిపల్స్ ఆచార్య ఏ.నరసింహారావు , ఎం.వి.ఆర్.రాజు, జి.గౌరీశంకర్, ఎస్.విజయ్ మోహన్, ఆచార్య చల్లా రామకృష్ణ , వర్సిటీ ఆచార్యలు, పరిశోధకులు. విద్యార్థులు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఏయూ ఈసీఈ విభాగం సీనియర్ అచార్యునిగా ,ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య జి.శశిభూషణరావు బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఆయన 35 సంవత్సరాల సుదీర్ఘభోధన అనుభవం కలిగి ఉన్నారు. ఏయూలో నుంచి ఈసిఈలో బిటెక్, జెఎన్‌టియూనుంచి ఎంటెక్, ఉస్మానియా వర్శిటి నుంచి పిహెచ్‌డిలను పూర్తి చేశారు. ఆచార్య శశిభూషణ రావుకు 5 పేటెంట్‌లు సైతం ఉన్నాయి. ఆయన పర్యవేక్షణలో 51 మంది డాక్టరేట్‌లను అందుకున్నారు.

# రైల్వే లైన్ భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయండి: కలెక్టర్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 18, ప్రభాతవార్త :** కోటిపల్లి- నరసాపురం రైల్వే లైన్ పూర్తయితే నేరుగా కాకినాడ నుండి విజయవాడ చేరుకునేందుకు ప్రత్యామ్నాయ ఎలక్ట్రిఫైడ్ రైలు మార్గం ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు రైల్వే, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్ భూసేకరణ ప్రక్రియపై సమీక్షించారు. అమలాపురం - నరసాపురం రైల్వే లైన్ నిర్మాణం కొరకు భూసేకరణ సర్వేను రైల్వే, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా ప్రణాళికా బద్ధంగా జాప్యాలకు తావు లేకుండా చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ యొక్క రైల్వేలైన్ భూసేకరణ ప్రక్రియలో ఉత్పన్నమవుతున్న సమస్యలను జిల్లా కలెక్టర్ స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు సంబంధిత తహసీలార్లను అడిగి తెల్సుకున్నారు. అదేవిధంగా రైల్వే అధికారులు కూడా పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటివరకు కోటిపల్లి-అమలాపురం భూసేకరణ ప్రక్రియ పూర్తయిందని రెవెన్యూ రికార్డులను మ్యూటేషన్ ప్రక్రియ చేయాలని రైల్వే అధికారులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. అమలాపురం నరసాపురం రైల్వేలైన్ కొరకు భూసేకరణ సర్వే చేయాల్సిందని రైల్వే అధికారులు జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. కొన్నిచోట్ల భూస్వాముల నుండి అభ్యంతరాలు వస్తున్నట్లు వారు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుసూర్ అజయ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, రైల్వేశాఖ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణ, రైల్వే ఏఎక్స్ ఈఎన్ రామలింగరాజు, స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి జి.కేశవర్ధనరెడ్డి, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ చిన్నబాబు,

# 18వ రోజు 'ప్రజాదర్బార్'లో మంత్రి లోకేష్‌కు బాధితుల వినతులు



**అమరావతి, జూలై 18, ప్రభాతవార్త ప్రతినిధి:** కష్టాల్లో ఉన్నవారికి నేనున్నానంటూ మంత్రి నారా లోకేష్ భరోసా ఇస్తున్నారు. సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్నారు. దీంతో తమ సమస్యలు చెప్పుకునేందుకు మంగళగిరితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి ప్రజలు 'ప్రజాదర్బార్'కు పెద్దఎత్తున తరలివచ్చారు. గురువారం ఉండవల్లిలోని నివాసంలో 18వ రోజు ప్రజా దర్బార్‌లో ప్రతి ఒక్కరిని కలిసిన మంత్రి నారా లోకేష్ వారి నుంచి వినతులు స్వీకరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని భరోసా నిచ్చారు. నందిగం సురేష్ టిప్పర్‌లారీ నా మనువడిని బలితీసుకుంది..మాజీఎంపి నందిగం సురేష్‌కు చెందిన టిప్పర్ లారీ ఢీకొన్ని నాలుగేళ్ల తన మనుమడు దుర్మరణం పాలయ్యాడని, తగిన న్యాయం చేయాలని మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లికి చెందిన తాళ్ల నాగరాజు మంత్రి నారా లోకేష్‌ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. పాఠశాల నుంచి తన మనవడిని ద్విచక్రవాహనంపై తీసుకొస్తుండగా, ఉండవల్లి సెంటర్ వద్ద టిప్పర్ లారీ ఢీకొనటంతో అక్కడికక్కడే మృతిచెందాడని, ప్రమాదంలో తన కాలు విరిగిందని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు.

నందిగం సురేష్ పేరు చెప్పి డ్రైవర్ బెదిరించాడని వాపోయాడు. విచారణ జరిపి దోషులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తప్పుడు దస్తావేజులతో స్థలాన్ని విక్రయించారు: తప్పుడు దస్తావేజులతో తమ నివాస స్థలాన్ని విక్రయించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉండవల్లికి చెందిన భవనాశి రాజరాజేశ్వరి మంత్రి లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు.

# శ్రీకాళహస్తిలో శాంతి భద్రతలకు ప్రాధాన్యత: ఎస్‌పి ఎల్.సుబ్బరాయుడు



**శ్రీకాళహస్తి,జూలై 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పని చేయాలని జిల్లా ఎస్పి సుబ్బరాయుడు పిలుపు నిచ్చారు. తిరుపతి జిల్లాఎస్పిగా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పి మొదట పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో పోలీసుల పని తీరు, ఇక్కడ స్టేషన్ల పరిస్థితి, నేర చరిత్రలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తికిదేశ నలుమూలల నుంచి భక్తులు వస్తుంటారని వారి భద్రత పోలీసులపై ఉందన్నారు. ఇందుకుఅనుగుణంగా ఇక్కడ పని చేసే సిబ్బంది తీరు ఉండాలని సూచించారు. పోలీసులకు అవసరమైన సదుపాయాలు కల్పించుటకు ప్రభుత్వం సిద్దంగా ఉంది. అలాగే పోలీసులు కూడా ప్రభుత్వానికిజవాబుదారి తనంతో పని చేయాలి అందుకుతగ్గట్టు సిబ్బంది పనితీరు ఉండాలని పిలుపు నిచ్చారు. ఆయన శ్రీకాళహస్తిలోని వన్‌టౌన్, టూ టౌన్, తొట్టంబేడు పోలీసు స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసారు. పుణ్యక్షేత్రంలో నేర నియంత్రణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించి మంచిపేరు సంపాదించాలన్నారు. పోలీసులూ జనంలోల ఒక భాగమే అని పని చేయాలన్నారు. ప్రజలతో మమేకమై సత్ సంబంధాలు కల్గి ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించుటకు కృషి చేయాలని సూచించారు. ఇక్కడ శాంతి భద్రతల పరిరక్షణలో ఏవైనా సమస్యలున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు.

పోలీసు స్టేషన్లు:క్వార్టర్లు పూర్తి చేస్తాం: శ్రీకాళహస్తిలోని రూరల్,తొట్టంబేడు పోలీసు స్టేషన్ల సముదాయాన్ని పరిశీలించానని అక్కడ నిర్మాణం అర్థాంతంగా ఆగి ఉన్నట్లు గుర్తించామన్నారు. అవి టూటౌన్,డివైయస్‌పి కార్యాలయ సముదాయాలని తన సిబ్బంది తెలిపారన్నారు. అయితే ఏ కారణాల చేత ఆగి ఉన్నాయో పరిశీలించి వాటిని పూర్తి చేస్తామని ఎస్‌పి వివరించారు. ప్రస్తుతం టూటౌన్ పోలీసు స్టేషన్ అద్దెభవనంలో నిర్వహించబడుతుందని అదికూడా పట్టణానికి దూరంగా ఉందని ఎస్‌పి అభిప్రాయపడ్డారు. ఈ నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఇక ఇక్కడ పని చేస్తున్న పోలీసులకు సంబంధించిన క్వార్టర్లను పరిశీలించామని అయితే రాబోయే కాలంలో అవసరాన్ని బట్టి కొత్త క్వార్టర్ల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి అనుమతి సాధిస్తామన్నారు.

ట్రాఫిక్ మెరుగు: సిసి కెమెరాల ఏర్పాటు: శ్రీకాళహస్తి పట్టణం పురాతన నగరం. ఇక్కడి వీధులు ఇరుకుగా ఉన్నాయి. పుణ్యక్షేత్రం కాబట్టి అతిధుల రాక అధికంగా ఉంటుంది. కాబట్టి ఇక్కడ ట్రాఫిక్‌ను నియంత్రణ ఎంతో అవసరం అన్నారు. ఇందుకు గాను కొత్తగా ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. అవసరాన్ని బట్టి ట్రాఫిక్ నియంత్రణకు డివిజన్‌లోని పోలీసుల సేవలనుసద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఇక్కడ నేరాలను నియంత్రించుటకు పోలీసులు దేవస్థానంతో సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాబట్టి దేవస్థానం సహాకారంతో అవసరమైన చోటల్లా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బడా బడా వ్యాపార సంస్థల వద్ద కూడా సిసి కెమెరాలనుతప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించాలన్నారు. ముఖ్యంగా నాలుగుమాడావీధుల్లో నేరాల నియంత్రణకు ప్రతి లాడ్జి, దుకాణం వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎస్‌సి ఎల్‌సుబ్బరాయుడు వివరించారు. ఆయనతో పాటు డివైయస్‌పి ఉమామహేశ్వరరెడ్డి, సిఐలు నరసింహారావు, రారాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమించి మోసం చేశాడని యువతి ఆత్మహత్య

**కాణిపాకం, జూలై 18 ప్రభాతవార్త:** తనను ప్రేమించిన వ్యక్తి మోసం చేశాడని యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిత్తూరు జిల్లా కాణిపాకం పోలీసు స్టేషన్ పరిధిలోని చిగరపల్లెలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. సంఘటనకు సంభందించి స్థానిక ఎస్సై రామ్మోహన్ కథనం మేరకు వివరాలిలావున్నాయి. ఐరాల మండలం చిగరలపల్లెకు చెందిన జగన్నాథం కుమార్తె విద్య(20) చిత్తూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ వరకు చదువుకుంది. చదువుకునే రోజుల్లో తనతో పాటు చదువుకుంటున్న గంగాధరనెల్లూరు మండలం వెంకటాపురంకు చెందిన దుర్గాప్రసాద్ అనే వ్యక్తి ప్రేమలో పడింది. అతను ప్రేమించి మోసం చేయడంతో జీవితంపై విరక్తి చెందిన విద్య బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంతో చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈమేరకు మృతురాలు తండ్రి జగన్నాదం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామోహ్మన్ తెలిపారు. ప్రేమించిన వ్యక్తి మోసం చేశాడని యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో యువతి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండు చేస్తూ మృతదేహంతో అగరంపల్లె క్రాస్లఓ యువతి కుటుంబసభ్యులు, బంధువులు, గ్రామస్థులు ధర్నా నిర్వహించారు. స్థానిక నాయకులు చిగరపల్లె గణేష్ ప్రసాద్‌రెడ్డి, నటరాజల ఆధ్వర్యంలో గ్రామస్థులు, యువతి మృతదేహంతో ధర్నా నిర్వహించారు. యువతి పోస్టుమార్టం అనంతరం స్వగ్రామానికి తరలిస్తూ మర్గమధ్యంలో అగరంపల్లె ఆర్చి వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రేమపేరుతో మోసపోయి ఆత్మహత్య చేసుకున్న విద్య కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండు చేస్తూ నినాదాలు చేశారు. అనంతరం అక్కడ నుండి యువతి మృతదేహాన్ని చిగరపల్లెకు తరలించారు. ఇదిలా వుండగా సంఘటనా విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కె.మురళీమోహన్ చిగరపల్లెకు చేరుకుని యువతి మృతదేహానికి నివాళులర్పించారు. అలాగే మృతురాలి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల రైల్వే అకౌంట్స్ ఉన్నతాధికారుల బదిలీలు

**గుంతకల్లు రైల్వే, జులై 18 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలో పని చేస్తున్న భారతీయ రైల్వే అకౌంట్స్ విభాగానికి చెందిన పలువురు అధికారులను బదిలీలు చేస్తూ రైల్వే బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. తూర్పు తీర రైల్వే జోన్‌లో సీనియర్ స్కేల్ హోదాలో పని చేస్తున్న పప్పు ప్రియాంకను నైరుతి రైల్వే జోన్‌కు బదిలీ చేశారు. ఆమె స్థానంలో ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వేలో పని చేస్తున్న ఛల్లా వినీత్ రెడ్డిని నియమించారు. ఈస్టర్న్ రైల్వేజోన్‌లో పని చేస్తున్న కృష్ణకుమార్ పునియాను వాయువ్య రైల్వేకు, దక్షిణ మధ్య రైల్వేలో ఎస్ జీ హోదాలో పని చేస్తున్న చంద్రశేఖర బాబును ఈస్టర్న్ రైల్వేకు, ఇవి.శివరామకృష్ణను ఉత్తర సరిహద్దు రైల్వేకు, నార్దన్ రైల్వేలో పని చేస్తున్న విరాజ్ సింగ్‌ను ఈస్ట్ సెంట్రల్ రైల్వే జోన్‌కు బదిలీ చేశారు.

# నకిలీ ఆధార్‌తో సుప్రభాతసేవకు -విజిలెన్స్‌అదుపులో దళారీ

**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ ఆధార్‌కార్డుసృష్టించి ఆన్‌లైన్ లక్కీడిప్‌లో సుప్రభాతసేవలో దర్శనానికి వచ్చిన ఓ భక్తుడిని టిటిడి విజిలెన్స్ అదుపులోకి తీసుకుంది. బెంగుళూరుకు చెందిన శ్రీధర్ ఇప్పటికే ఆన్‌లైన్‌లో లక్కీడిప్ విధానంలో సేవా టిక్కెట్లు పొందడానికి 400 రిజిస్ట్రేషన్లు చేశాడు. ఇప్పటికే 20 సార్లు నకిలీ ఆదార్‌తో సుప్రభాతసేవలో స్వామివారిని దర్శించుకున్నట్లు విజిలెన్స్ గురువారం ఉదయం శ్రీదర్‌ను అదుపులోకి తీసుకుంది. విచారణ చేసి తిరుమల 1టౌన్‌పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు

# తెలుగు రాష్ట్రాల రైల్వే జోన్‌లో కొనసాగుతున్న బదిలీల పర్వం - పిసిసిఎం కె.ఆర్.కె.రెడ్డి బదిలీ

**గుంతకల్లు రైల్వే, జులై 18 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల రైల్వే జోన్‌లో బదిలీల పర్వం కొనసాగుతోంది. దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ ఛీఫ్ కమర్షియల్ మేనేజర్‌గా పని చేస్తున్న కెఆర్‌కె.రెడ్డిని బదిలీ చేస్తూ రైల్వే బోర్డు కార్యదర్శి విజయేంద్ర సింగ్ యాదవ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. భారతీయ రైల్వే ట్రాఫిక్ సర్వీసెస్ క్యాడర్‌కు చెందిన కె.రవికుమార్‌రెడ్డి 1988వ బ్యాచ్ అధికారి. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వేలో హైయర్ గ్రేడ్‌ఐఆర్‌టిఎస్ హోదాలో పిసిసిఎం పని చేస్తున్న కె.ఆర్.కె.రెడ్డిని రైల్వే బోర్డు ట్రాఫిక్ విభాగం ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమించారు.

ఇదిలా ఉండగా, రైల్వే బోర్డు బదిలీలు చేసిన దక్షిణ మధ్య రైల్వే అకౌంట్స్ విభాగానికి చెందిన ముగ్గురు అధికారులను సంబంధిత ఉన్నతాధికారులు గురువారం ఆఘమేఘాల మీద రిలీవ్ చేశారు.

# పరవళ్లు తొక్కుతున్న గోదావరి!

**- ధవళేశ్వరం బ్యారేజీ వద్ద ప్రస్తుత నీటిమట్టం 10అడుగులు - భద్రాచలం వద్ద 18.20 అడుగులకు నీటిమట్టం - ఇంకా మరింతగా వరద ప్రవాహం పెరిగే సూచనలు - మూడు డెల్టాలకు 7,200 క్యూసెక్కుల నీటివిడుదల**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 18, ప్రభాతవార్త :** గోదావరి పరివాహక ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ధవళేశ్వరం ఆనకట్ట వద్దకు భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. ఈ ప్రవాహంతో గోదావరి ఒక్కసారిగా వడివడిగా పెరుగుతూ వస్తోంది. గత మూడు రోజులుగా 9.5 అడుగులు వద్ద నిలకడగా ఉన్న నీటిమట్టం ఒక్కసారిగా గురువారం అమాంతం పెరిగింది. ఇన్‌ఫ్లో 1.53 లక్షలు క్యూసెక్కులు కాగా, అవుట్‌ఫ్లో 1.43 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రస్తుతం ధవళేశ్వరం ఆనకట్ట వద్ద గురువారం రాత్రి 8గంటలకు 10 అడుగుల నీటిమట్టం నమోదైంది. భద్రాచలం వద్ద ప్రస్తుతం 18.20 అడుగుల నీటిమట్టం నమోదైంది. అక్కడ కనుక భారీగా వరద ప్రవాహం పెరిగితే మొదటి ప్రమాద హెచ్చరికను జారీచేసే సూచనలు ఉన్నారు. శుక్రవారం ఉదయానికి ధవళేశ్వరం ఆనకట్ట వద్దకు భారీగా వరద ప్రవాహం చేరే సూచనలున్నాయని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. ధవళ్వేరం, ర్యాలీ, మద్దూరు విజ్జేశ్వరంలోని 175 గేట్లను 0.50 అరమీటరు మేర ఎత్తి సముద్రంలోకి గురువారం రాత్రి 8గంటలకు 2లక్షల 23వేల క్యూసెక్కుల వరద ప్రవాహాన్ని విడిచిపెట్టారు. తూర్పుకు 2,200, మధ్య 1000, పశ్చిమడెల్టాలకు కలిపి మొత్తంగా 7,200 క్యూసెక్కుల నీటిని సాగు అవసరాలకు విడిచిపెట్టారు. భారీ వర్షాల నేపథ్యంలో గోదావరిలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఇరిగేషన్ అధికారులు సూచనలు చేస్తున్నారు.



# రైతు రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం: మంత్రి సీతక్క

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** రైతన్నకు రుణ విముక్తి, తెలంగాణ ప్రగతికి నాంది అని రుణమాఫీ అంటూ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. గురువారం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.లక్షలోపు పంటరుణాలను మాఫీ చేసిందన్నారు. వ్యవసాయశాఖ రుణమాఫీ నిధుల విడుదల కాగా, నేరుగా బ్యాంకు ఖాతాల్లో డబ్బుల్లో జమ కావడంపై మంత్రి సీతక్క ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో రైతు రాజ్యం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే సాధ్యం అన్నారు. పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం నెలన్నర రోజుల్లోనే చేసి చూపించిందన్నారు. రూ.లక్షలోపు రుణమాఫీ అయినా సందర్భంగా రైతు లోకానికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు సీతక్క ప్రకటించారు.

కర్షకుల కష్టసుఖాలు తెలిపిన రైతు ప్రభుత్వాం మాది అన్నారు. అందుకే వరంగల్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సమక్షంలో రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామిని నిలబెట్టుకున్నామన్నారు. దేశచరిత్రలో కనీవిని ఎరుగని విధంగా అన్నదాతలకు ఏక కాలంలో రెండు లక్షల వరకు పంట రుణాల మాఫీ చేసుకుంటున్న శుభసందర్భం ఇది అన్నారు. లక్షలాది మంది రైతుల ఖాతాల్లోకి ఇప్పటికే రూ.1లక్షల జమ కావడంతో వారంతా రుణ విముక్తులయ్యారు.

యావత్ తెలంగాణ రైతాంగం రుణమాఫీ పండగ చేసుకుంటుందని సీతక్క అన్నారు.

# పల్లెల్లో పంట రుణమాఫీ సంబురాలు



మాట్లాడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి

## ఓరుగల్లులో కాంగ్రెస్ భారీ బహిరంగసభ

## కృతజ్ఞతగా రాహుల్‌ను ఆహ్వానిస్తాం: సిఎం రేవంత్‌రెడ్డి

**హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:** ఎన్నో ఉద్యమాలకు, ఎన్నో భారీ బహిరంగ సభలకు నిలయమైన ఓరుగల్లు వేదికగా రాష్ట్రంలో పంట రుణమాఫీ జరుగుతున్న నేపథ్యంలో అతి త్వరలోనే రాహుల గాంధీని ఆహ్వానించి ఓరుగల్లులో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం సాయంత్రం నాలుగు గంటలకు మొదటి విడుతగా రూ.లక్షను రైతుల ఖాతాల్లో తెలంగాణ ప్రభుత్వం జమ చేసింది.

అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలను ఉద్దేశించి సందేశాలను ఇవ్వగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మండల కేంద్రాలలోని రైతు వేదికలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడగా రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రాలలో టీవీల ద్వారా దృశ్యశ్రావణ మాధ్యమాల ద్వారా రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యక్రమాన్ని తిలకించారు. కాగా నియోజకవర్గాలలో మండల కేంద్రాలలో, గ్రామాలలో సైతం పల్లెల్లో అన్నదాతలు స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా మంత్రుల ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో నియోజకవర్గాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకాలు చేశారు. కొన్ని నియోజకవర్గాల మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ జెండాలను చేతబూని బైక్ ర్యాలీలు భారీ ఎత్తున నిర్వహించారు. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోనే 12 నియోజకవర్గాల్లో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనలు, సదస్సులు నిర్వహించి ప్రభుత్వం చేస్తున్న ప్రభుత్వ పథకాల అమలుతో పాటు అప్పుల్లో కూరుకుపోయిన అన్నదాతలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆదుకుంటున్న ఆవశ్యకత గురించి ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులకు సందేశాన్ని ఇచ్చారు.

# రెండో ఎఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలి

## కమిషనర్ కార్యాలయం వద్ద ఉద్యోగుల ధర్నా

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** గత 17 సంవత్సరాలుగా ఎన్‌హెచ్‌ఎంలో పని చేస్తున్న రెండవ ఏన్‌ఎంలను రెగ్యులర్ చేసే వరకూ ఏఐటీయూసీ పోరాడుతూనే ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ వెల్లడించారు. రెండవ ఏఎన్‌ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలనీ, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలనీ, పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ఎన్‌హెచ్‌ఎం కమిషనర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు నరసింహ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వీళ్లను రెగ్యులర్ చేయాలని ఎన్నోసార్లు పోరాటం చేశామన్నారు. గత సంవత్సరం ఆగస్టు నెలలో జరిగిన సమ్మె సందర్భంగా ప్రస్తుత అధికారపక్ష నాయకులు అప్పుడు ప్రతిపక్షంలో ఉండి సమ్మె శిబిరాలను సందర్శించి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కచ్చితంగా రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులను కలిశామనీ, చివరికి ప్రజా భవన్‌కు వెళ్లి సీఎంవోలో కూడా వినతులు ఇచ్చామన్నారు. ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి స్పందనా రాకపోడంతో ధర్నాకు దిగాల్సి వచ్చిందని చెప్పారు. రెండవ ఏఎన్‌ఎంల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ గత సంవత్సరంలో సమ్మె చేసినప్పుడు ప్రభుత్వం ఒక కమిటీని నియమించిందనీ, ఇంత వరకూ ఆ కమిటీ సమావేశం కాలేదన్నారు. ఇప్పటికైనా రెండవ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలనీ, లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా రామాంజనేయులు హెచ్చరించారు.

# పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాల్సిందే

## ఆగస్టు 6న పార్లమెంట్ ముట్టడి..

## 7న అఖిలపక్ష సమావేశం: ఎంపి. ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బిసిల అభివృద్ధికి కేంద్రం 2లోల కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 6న ఛలోపార్లమెంట్ ముట్టడి, 7న కానిస్టిట్యూషన్ క్లబ్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈమేరకు గురువారం కాచిగూడలో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, ఉపాధ్యక్షులు గుజ్జసత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ వి.హనుమంతరావుతో కలిసి ఛలోడిల్లీ పోస్టర్ ఆవిష్కరించి ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ జంతర్‌మంతర్ వద్ద నిర్వహించే ఈకార్యక్రమానికి కాంగ్రెస్, సమాజ్‌వాదిపార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, డిఎంకే, అన్నాడిఎంకే, జనతాదళ్, టిడిపి, వైసిపిలతోపాటు అన్ని ప్రతిపక్ష పార్టీలను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈసందర్భంగా అన్ని రాష్ట్రాలు ద్యమాన్ని ఉదృతం చేయడంతోపాటు బిసిలకు జరిగిన అన్యాయాలపై కేంద్రప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఈదేశంలో బిసిలకు అన్యాయం జరుగుతుందని ప్రపంచంలో ఏదశంలో మెజార్టీ ప్రజలు ఈవిధంగా అణచిపెట్టబడలేదన్నారు.

# భారీ ఆదాయం లక్ష్యంగా రవాణాశాఖ కార్యాచరణ

## త్వరలో ఉన్నతస్థాయి సమావేశం

## కొత్త ఎంవిఐల శిక్షణ వ్యవధి పెంచే యోచన

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** తెలంగాణ రవాణా శాఖ భారీ ఆదాయం సముపార్జించడమే లక్ష్యంగా సంస్కరణలు ప్రవేశపెట్టనుంది. ఇతర రాష్ట్రాలలో రవాణా శాఖ అమలు చేస్తున్న విధివిధానాలపై ఇటీవలే పలు రాష్ట్రాలలో అధ్యయనం చేసి వచ్చిన అధికారుల బృందం నివేదికను రవాణా శాఖకు అందజేశారు. ఈ నివేదికను కూలంకశంగా పరిశీలించి తెలంగాణలో అమలుకు గత సాధ్యాసాధ్యాలపై త్వరలోనే ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలి సింది. రవాణా శాఖ అమలు చేయనున్న సంస్క రణలలో భాగంగా అవినీతి, అక్రమా లకు అడ్డాలుగా మారిన చెక్‌పోస్టులకు మంగళం పాడే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రస్తుతం ఆర్థిక సంవత్సరానికి రూ.8478 కోట్ల భారీ రాబడి లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ శాఖ రాబడిపరంగా చూస్తే దక్షిణాది 5 రాష్ట్రాలు సాధిస్తున్న ఆదాయంలో తెలంగాణ 4వ స్థానంలో ఉంది. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాలలో అధ్యయనం చేసిన అధికారులు ఆదాయం పెంపునకు మెరుగైన విధానాల అమలుకు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా త్వరలో రవాణా శాఖకు కొత్తగా 110 ఎంవీలు రానున్నట్లు సమాచారం. కొత్తగా నియమితులైన ఎంవీఐలకు గతంలో మూడు నెలల పాటు మాత్రమే శిక్షణ ఇచ్చేవారు. ఇకపై కొత్తగా నియమితులయ్యే వారికి ఈ వ్యవధిని పెంచనున్నారు. దీంతో పాటు వారి సామర్థ్యం పెరిగి బకాయిలు, పన్ను వసూళ్ల రూపంలో వారి ఆదాయం మెరుగవుతుందని రవాణా శాఖ అధికారులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా, ప్రభుత్వానికి రాబడి సమకూర్చే కీలక శాఖల్లో ఒకటైన రవాణా శాఖకు 2022 23లో రూ.5,345 కోట్ల ఆదాయం లక్ష్యంగా నిర్దేశించగా, అంతకు రూ.1000 కోట్లకు పైగా అంటే రూ.6390 కోట్ల మేర ఆదాయం సమకూరింది. 2023 24లో రూ.7212 కోట్ల ఆదాయం లక్ష్యం కాగా, దాదాపు రూ.300 కోట్లు తక్కువ ఆదాయం వచ్చింది. 2024 25 ఆర్థిక సంవత్సరంలో లైఫ్ టాక్స్ రూ.6024 కోట్లు, త్రైమాసిక పన్ను, గ్రీన్ ట్యాక్స్‌రూ.75.68 కోట్లు, ఫీజులు రూ.648.10 కోట్లు, ట్రాఫిక్ చలాన్ల రూపంలో రూ.300 కోట్లు, బకాయిల వసూలు ద్వారా రూ.186.03 కోట్లు, యూజర్ చార్జీల ద్వారా రూ.159.65 కోట్లు ఆదాయం సాధించాలని ప్రభుత్వం రవాణా శాఖకు లక్ష్యంగా నిర్దేశించింది. ఇదిలా ఉండగా, తెలంగాణ రవాణా శాఖకు అధిక ఆదాయం వచ్చేలా చేపట్టాల్సిన చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఇతర రాష్ట్రాలు రవాణా శాఖలో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్ర అధికారుల బృందం పలు రాష్ట్రాలలో పర్యటించింది. ఇందులో భాగంగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ, మహా రాష్ట్రలో బృందం అధికారులు పర్యటిం చారు. రంగారెడ్డి జిల్లా డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఆర్టీవో వాణి, కామారెడ్డి ఎంవీఐ జింగి శ్రీనివాస్ ఉన్నారు.

# ఆగస్టు 2న 'బడ్డీ' రిలీజ్

అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'బడ్డీ'. గాయత్రి భరద్వాజ్, ప్రిషా రాజేశ్ సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహ జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. అడ్వెంచరస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా తెరకెక్కింది. ఆగస్టు 2న 'బడ్డీ' సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఇండియన్ సిల్వర్ స్క్రీన్ మీద ఒక కొత్త అటెంప్ట్‌గా 'బడ్డీ' సినిమా ఉండబోతోంది. ఈ సినిమాకు హిప్ హాప్ తమిళ అందించిన సాంగ్స్ ఇప్పటికే రిలీజై ఛాట్ బస్టర్స్ అయ్యాయి. బడ్డీ సినిమా ట్రైలర్ కొత్త సినిమాటిక్ ఎక్స్‌పిరియన్స్ ఇచ్చి భారీ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఆగస్టు 2న రిలీజ్ కాబోతున్న బడ్డీ సినిమాపై మంచి ఎక్స్‌పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి. నటీనటులు: అల్లు శిరీష్, గాయత్రి భరద్వాజ్, అజ్మల్ అమీర్, ప్రిషా రాజేశ్ సింగ్, ముఖేష్ కుమార్, అలీ తదితరులు టెక్నికల్ టీమ్: ఎడిటర్: రూబెన్, సినిమాటోగ్రఫీ: కృష్ణన్ వసంత్, ఆర్ట్ డైరెక్టర్: ఆర్ సెంథిల్, మ్యూజిక్: హిప్ హాప్ తమిళ, బ్యానర్: స్టూడియో గ్రీన్ ఫిలింస్, పిఆర్ఒ: జిఎస్‌కె మీడియా, కో ప్రొడ్యూసర్: నేహ జ్ఞానవేల్ రాజా, ప్రొడ్యూసర్: కేఈ జ్ఞానవేల్ రాజా, అధన్ జ్ఞానవేల్ రాజా, రచన, దర్శకత్వం: శామ్ ఆంటోన్.



# మంచి ఎంటర్‌టైనర్ మూవీ 'డార్లింగ్'

ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'డార్లింగ్' అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఎంటర్టైనింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. డార్లింగ్ జులై 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో ప్రియదర్శి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు.

**కమెడియన్‌గా మొదలైన సీరియస్ కథలు చేస్తూ డార్లింగ్‌లో లవర్‌బాయ్‌గా వస్తున్నారు.. ఎలా అనిపిస్తోంది?**

ఐ ఫీల్ వెరీ హ్యాపీ. కంటెంట్‌కి మంచి రోజులు వచ్చాయని భావిస్తారు. కొత్త కథలు, వినూత్నమైన ఆలోచనలని ప్రేక్షకులు ఇష్ట పడుతున్నారు. మల్లేశం, బలగం, సేవ్ ది టైగర్స్‌కి వచ్చిన రెస్పాన్స్ చూస్తుంటే.. ఫ్యామిలీ డ్రామాకి ఎప్పుడూ స్పేస్ వుందని నిరూపించాయి. ఫ్యామిలీ డ్రామాలు ఇండియన్ సొసైటీలో ఎవర్‌గ్రీన్. నటుడిగా నేర్చుకోవడానికి ఎంతో అవకాశం దొరుకుతుంది. రిలేట్ చేసుకునే కథలు చెప్పడంలో మజా వేరుగా వుంటుంది.

**డార్లింగ్ ఆన్ పేపర్ సీరియస్ కథలా అనిపిస్తోంది, దాని హ్యూమర్ అండ్ ఎంటర్‌టైనింగ్ చెప్పడం ఛాలెంజింగ్‌గా అనిపించిందా?**

జనరల్‌గా మ్యారేజ్‌ని చాలా స్టీరియోటిపికల్ అప్రోచ్‌లో చూస్తాం. డార్లింగ్ విషయానికి వస్తే, విమన్ క్యారెక్టర్ స్ప్లిట్ పర్సనాలిటీ అనే స్పెషల్ కండీషన్ వుంటుంది. దీన్ని ప్రజెంట్ చేసిన తీరు చాలా వైవిధ్యంగా వుంటుంది. రెండు క్యారెక్టర్‌లు సీరియస్‌గా బాధపడుతుంటే ప్రేక్షకుడికి నవ్వొస్తుంది.

**డార్క్ కామెడీలో వున్న మ్యాజిక్ ఇది. డార్లింగ్‌లో అది చాలా అద్భుతంగా ఎక్స్‌ప్లోర్ చేశాం. కంటెంట్ పీక్ చేయడానికి మీకు టీం ఉందా?**

లేదండీ. స్క్రిప్ట్ ఛాయిస్ నాదే. స్క్రిప్ట్ క్లియర్‌గా చదువుతాను. కొన్నిసార్లు డౌట్స్ వున్నప్పుడు రాహుల్, విష్ణు, నా మెంటర్ సీతా రామ్‌తో చర్చిస్తాను. సీతారామ్ డార్లింగ్‌కి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా చేశారు.

**నభానటేష్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

నభా నటేష్‌తో లాంటి యాక్టర్‌తో నేనెప్పుడు పని చేయలేదు. నాలాంటి యాక్టర్‌తోనూ ఎప్పుడూ వర్క్‌చేయలేదు. మా ఇద్దరి పెయిరింగ్ చాలా ఫ్రెష్‌గా వుందని చాలామంది అన్నారు ఆనంద్‌సామి అనే యాక్టింగ్ ట్రైనర్‌తో ఒక వర్క్‌షాప్ చేశాం. 15రోజులపాటు ప్రతి రోజు స్కూల్‌కి వెళ్లి నేర్చుకున్నట్లుగా మంచి ఎక్స్‌పీరియన్స్ అది. ఇందులో నాక్యారెక్టర్, నభా క్యారెక్టర్ చాలా డిఫరెంట్‌గా వుంటాయి.




**ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్‌లో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

మేము కథ తీసుకువెళ్లే సమయంలో హనుమాన్ ప్రోమో బయటికి వచ్చింది. డార్లింగ్ స్టార్ట్ అయ్యే సమయానికి హనుమాన్ ఫుల్‌పోస్ట్ ప్రొడక్షన్ నడుస్తోంది. డార్లింగ్‌ని చేయాలనే నిర్ణయం ముందే తీసుకున్నారు.

**డైరెక్టర్ అశ్విన్ రామ్ గురించి?**

సందీప్ కిషన్ 'ఏ వన్ ఎక్స్‌ప్రెస్' షూటింగ్ సమయంలో ఫస్ట్ టైం అశ్విన్‌ని కలిశాను. తను ఈ కథ చెప్పినప్పుడు చాలా నచ్చింది. అశ్విన్ మంచి లీడర్ షిప్ క్యాలిటీస్, కమ్యూనికేషన్ స్కిల్, క్లియర్ విజన్ వున్న దర్శకుడు. రానున్న రోజుల్లో పెద్ద డైరెక్టర్ అవుతాడు.

**డార్లింగ్ టైటిల్ పెట్టడం ప్రెషర్ అనిపించిందా?**

ప్రెషర్ వుంది. అయితే స్క్రిప్ట్ మీద నమ్మకం వుంది. ఈ సినిమాకి పెర్ఫెక్ట్ టైటిల్ ఇది. డార్లింగ్ అనే టైటిల్ చాలా ప్రేమతో పెట్టాం.

**నానిలానే మీరు కూడా డిఫరెంట్ స్క్రిప్ట్స్ ఎంచుకుంటారు కదా ఆయన ప్రభావం మీపై ఎంతవరకు వుంది?**

దసరా లాంటి మాస్ మసాలా సినిమా చేసిన తర్వాత హాయ్ నాన్న లాంటి సినిమా చేయడం మామూలు విషయం కాదు.

# 'తుఫాన్' 'ఇతడెవరు' లిరికల్ సాంగ్



హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'తుఫాన్'. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్‌పై కమల్ బోరా, డి.లలితా, బి.ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్‌లో 'తుఫాన్' సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. తుఫాన్ సినిమాను ఆగస్టు 2న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'ఇతడెవరు' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఇతడెవరు లిరికల్ సాంగ్‌ను విజయ్ ఆంటోనీ బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేయగా, భాష్యశ్రీ గుర్తుండిపోయే సాహిత్యాన్ని అందించారు. సంతోష్ హరిహరన్ ఆకట్టుకునేలా పాడారు. 'ఇతడెవరు ఇతడెవరు తెలియని ఓ చరితో, లోతైన ఓ కడలో..తను గాథో ఎద బాధో.. తను ఉరుమో లేక పిడుగో' అంటూ కథానాయకుడి ఫ్లాష్ బ్యాక్ నేపథ్యంలో పవర్‌ఫుల్‌గా సాగుతుందీ పాట. 'ఇతడెవరు' లిరికల్ సాంగ్‌ను థియేటర్స్‌లో ప్రేక్షకులు ఎంజాయ్ చేయబోతున్నారు. నటీనటులు: విజయ్ ఆంటోనీ, శరత్ కుమార్, సత్యరాజ్, డాలీ ధనుంజయ, మేఘా ఆకాష్, మురళీ శర్మ, పృథ్వీ అంబర్, శరణ్య పొన్వన్నన్.

# ఆగస్ట్ 9న 'భవనమ్'

అనేక బ్లాక్ బస్టర్ చిత్రాలని అందించిన ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గుడ్ ఫిలిమ్స్ మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సప్తగిరి, ధనరాజ్, షకలక శంకర్, అజయ్, మాళవిక సతీషన్, స్నేహ ఉల్లాల్ ప్రధాన పాత్రలలో బాలాచారి కూరెళ్ల దర్శకత్వంలో రూపొందిన సస్పెన్స్ థ్రిల్లర్ 'భవనమ్'. సూపర్ గుడ్ ఫిల్మ్స్ సమర్పణలో ఆర్‌బిచౌదరి, వాకాడ అంజన్‌కుమార్ వీరేంద్ర సీర్వి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషన్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ 'భవనమ్' రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఆగస్ట్ 9న ఈ చిత్రం వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. 'ది హాంటెడ్ హౌస్' అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందిన ఈ చిత్రంలో సస్పెన్స్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో పాటు హ్యూమర్, ఫ్యామిలీ ఫన్ కూడా ఉండబోతుంది. అన్ని వర్గాల ప్రేక్షకులు ఎంజాయ్ చేసేలా ఎక్సయింట్ కంటెంట్‌తో ఈ సినిమా



తీర్చిదిద్దారు. సప్తగిరి ధనరాజ్, షకలశంకర్, తాగుబోతు రమేష్, బిత్తిరిసత్తి వీరి పాత్రలన్నీ చాలా అద్భుతమైన ఎంటర్ టైనర్‌మెంట్‌ని అందించబోతున్నాయి. ఈ చిత్రంలో గెటప్ శీను, మరళీగౌడ్, జీవన్‌నాయుడు, శ్రవణ్, నాగమహేష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి మరళీమోహన్ రెడ్డి ఎస్ డీవోపీగా పనిచేస్తున్నారు. ఎన్టీఆర్ ఎడిటింగ్ నిర్వహిస్తుండగా వరతై ఆంటోని ఆర్ట్‌డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. తారాగణం: సప్తగిరి, ధనరాజ్, షకలకశంకర్, తాగుబోతు రమేష్, బిత్తిరిసత్తి, అజయ్, ప్రభాకర్ (బాహుబలి), గెటప్‌శీను, మరళీగౌడ్, జీవన్ నాయుడు, శ్రవణ్, నాగమహేష్, మాళవిక సతీషన్, స్నేహఉల్లాల్, స్నిగ్ధా, మణిచందన, క్రాంతి, హాన్విక, హారిక తదితరులు. సమర్పణ: సూపర్ గుడ్ ఫిల్మ్ పివిటి లిమిటెడ్, నిర్మాతలు: ఆర్ బి చౌదరి, వాకాడ అంజన్‌కుమార్, వీరేంద్ర సీర్వి, రచన, దర్శకత్వం: బాలాచారి కూరెళ్ల, డిఒపి: ఎన్టీఆర్.




# మీ అందరి సపోర్ట్‌కి చాలా థాంక్స్

'హైదరాబాద్ నాకు సెకండ్ హోమ్. మీరంతా నాకు చాలా సపోర్ట్ చేశారు. మీ సపోర్ట్ ఇలానే ఉండాలి' అన్నారు వరలక్ష్మి శరత్‌కుమార్. తన భరతననికోలై సచ్‌దేవ్‌తో కలిసి హైదరాబాద్‌లో మీడియాతో ఇంటరాక్ట్ అయ్యారు వరలక్ష్మి శరత్‌కుమార్. ఈ సందర్భంగా వరలక్ష్మి శరత్ కుమార్ మాట్లాడుతూ, నాకు ఎంతగానో సపోర్ట్ చేశారు. మీ సపోర్ట్ ఇలానే ఉండాలి. నా హస్బెండ్‌తో కలిసి ఫస్ట్ టైం మీతోమీట్ కావడం చాలా ఆనందంగాఉంది. ఇప్పుడే స్టార్ట్ అయ్యాను. ఇంకా చాలా సినిమాలు చేస్తాను. నన్ను మీ ఫ్యామిలీగా యాక్సప్ట్ చేసినందుకు థాంక్స్ అన్నారు. నికోలై సచ్‌దేవ్ మాట్లాడుతూ, మీఅందరినీకలవడం చాలా ఆనందంగా ఉంది. మై వైఫ్ అమేజింగ్ యాక్ట్రెస్. గ్రేట్‌హ్యూమన్ బీయింగ్. తనని మ్యారేజ్ చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను. మీరంతా తనని ఎంతగానో సపోర్ట్ చేశారు. ఒక ఫ్యామిలీలా చూసుకున్నారు. మీ సపోర్ట్ ఇలాగే ఉండాలి అన్నారు.




# 'తంగలాన్' 'మనకి మనకి..' పాట రిలీజ్

చియాన్ విక్రమ్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ 'తంగలాన్.' ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. 'తంగలాన్' సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. 'తంగలాన్' సినిమా త్వరలోనే వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. 'తంగలాన్' సినిమా నుంచి 'మనకి మనకి..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. 'మని మనకి..' లిరికల్ సాంగ్‌ను జీవీ ప్రకాష్‌కుమార్ మంచి బీట్‌తో కంపోజ్ చేశారు. ఈ పాట భాస్కరభట్ల సాహిత్యాన్ని అందించగా సింధూరి విశాల్ ఎనర్జిటిక్‌గా పాడారు. 'మనకి మనకి మనలో మనకి పండగ వచ్చిందే చాన్నాళ్లకి.. అలికీ అలికీ ఊరే అలికీ.. ముగ్గులు ఏసేద్దాం ముంగిళ్లకీ..' అంటూ సాగుతుందీ పాట. ఓ శుభవార్త విన్న గూడెం ప్రజలంతా సంతోషంలో తేలిపోతున్న సందర్భంలో ఈ పాటను రూపొందించారు.



రీసెంట్‌గా రిలీజ్ చేసిన 'తంగలాన్' సినిమా ట్రైలర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ ట్రైలర్ సోషల్ మీడియాలో టాప్ ప్లేస్‌లో ట్రెండ్ అయ్యింది. 'తంగలాన్' మూవీ మీద ఉన్న క్రేజ్‌ను ట్రైలర్‌కు వచ్చిన రెస్పాన్స్ చూపిస్తోంది. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు త్వరలోనే 'తంగలాన్' సినిమా విడుదలకు సిద్ధమవుతోంది.

నటీనటులు : చియాన్ విక్రమ్, మాళవిక మోహనన్, పార్వతీ తిరవోతు, పశుపతి, హరికృష్ణన్, అన్బుదురై తదితరులు.

టెక్నికల్ టీమ్: సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్, ఆర్ట్: ఎస్ఎస్ మూర్తి, స్టంట్స్: స్టన్నర్ సామ్, పీఆర్ఓ: జీఎస్‌కే మీడియా (సురేష్ – శ్రీనివాస్), బ్యానర్స్: స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్, నిర్మాత: కేఈ జ్ఞానవేల్ రాజా, దర్శకత్వం: పా రంజిత్ తదితరులు.

# దీపావళికి 'అమరన్'

రాజ్ కమల్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ (ఆర్‌కెఎఫ్ఐ) అండ్ సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ మోస్ట్ ఎవైటెడ్ ప్రాజెక్ట్ 'అమరన్' 31 అక్టోబర్ 2024 ఈ దీపావళికి ప్రేక్షకుల ముందుకు రాబోతుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. రాజ్‌కుమార్ పెరియసామి రైటింగ్, డైరెక్షన్ చేసిన ఈ చిత్రం కాశ్మీర్ నేపథ్యంలో యాక్షన్ ఎమోషన్ డ్రామాగా తెరకెక్కుతుంది. ప్రిన్స్ శివకార్తికేయన్ 'అమరన్'లో మునుపెన్నడూ చూడని అవతార్, ఇంటెన్స్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారు. సాయిపల్లవి స్క్రీన్‌ని పంచుకోవడం, సినిమాకు డీప్ ఎమోషన్స్‌ని యాడ్ చేస్తోంది. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పనిచేస్తోంది. జివి ప్రకాష్ మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రొడక్షన్ డిజైనర్ రాజీవ్, సినిమాటోగ్రాఫర్ సిహెచ్ సాయి, ఎడిటర్ ఆర్. కలైవానన్, అన్బరివ్ మాస్టర్స్‌తో పాటు స్టీఫన్ రిక్టర్ యాక్షన్ డైరెక్టర్లుగా వున్నారు. ఉలగనాయగన్ కమల్‌హాసన్, ఆర్. మహేంద్రన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మించిన ఈ చిత్రం శివ్ అరూర్, రాహుల్ సింగ్ రాసిన 'ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్' అనే పుస్తకంలోని 'మేజర్ వరదరాజన్' చాప్టర్ ఆధారంగా రూపొందించారు.



2022 బ్లాక్ బస్టర్ హిట్ 'విక్రమ్' తర్వాత ఆర్‌కెఎఫ్ఐ నుంచి వస్తున్న అమరన్ బౌండరీస్ దాటి దేశ వ్యాప్తంగా ప్రేక్షకులకు గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించబోతోంది.

# ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ ట్విన్ విన్స్‌ని సెలబ్రేట్ చేసిన టీమ్

వెరీ ట్యాలెంటెడ్ హీరోయిన్ సాయి పల్లవి అరుదైన ఘనత సాధించారు. ఒకే ఏడాది రెండు ఫిల్మ్‌ఫేర్ అవార్డులని అందుకున్నారు. 68వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ 2023లో విరాటపర్వం, గార్గి చిత్రాలలో తన నటనకుగాను ఉత్తమ నటి అవార్డ్ విజేతగా నిలిచారు. దీంతో సాయిపల్లవి కెరీర్‌లో గెలుచుకున్న ఫిల్మ్ ఫేర్ అవార్డుల సంఖ్య ఆరుకి చేరింది. ఈ సందర్భంగా యువ సామ్రాట్ నాగ చైతన్య మోస్ట్ అవైటెడ్ మూవీ 'తండేల్' టీం సాయిపల్లవిని సత్కరించింది. నిర్మాతలు అల్లూ అరవింద్, దర్శకుడు చందూ మొండేటితో పాటు చిత్ర యూనిట్ ఆమెను అభినందిస్తూ సెట్స్‌లో కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేశారు. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'తండేల్'. మ్యాసీవ్ బడ్జెట్‌తో గ్రాండ్‌లో రూపొందుతున్న ఈ మూవీ ఇండస్ట్రీలో న్యూ టెక్నికల్ బెంచ్ మార్క్‌లను సెట్ చేయనుంది. నాగచైతన్య, సాయిపల్లవి ఇద్దరూ తమ కెరీర్‌లో మోస్ట్ ఛాలెంజింగ్ క్యారెక్టర్స్ చేస్తున్నారు. ఇందులో డి- గ్లామరస్ అవతార్‌లలో కనిపిస్తారు. దర్శకుడు చందూ మొండేటి పాత్రల గెటప్‌లు, కాస్ట్యూమ్స్, బాడీ లాంగ్వేజ్, ప్రాంతీయ యాస ప్రామాణికంగా ఉండేలా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. షామ్‌దత్ సినిమాటోగ్రాఫర్, నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్‌నూలి ఎడిటర్, శ్రీనాగేంద్ర తంగాల ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ని నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం విజువల్‌గా ప్రేక్షకులు మెస్మరైజింగ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించబోతోంది.



# ఈ కాలంలో వ్యాధులను ఎదుర్కోవాలంటే !



కాలం మారుతున్న కొద్దీ వివిధ రకాల ఇన్ఫెక్షన్లు మన శరీరంలపై దాడి చేస్తుంటాయి. వాటిని సమర్థంగా ఎదుర్కోవాలంటే రోగనిరోధక వ్యవస్థను దృఢంగా ఉంచుకోవాలి. ఈ క్రమంలోనే ఆయా కాలాల్లో లభించే పండ్లు,కాయగూరలు తీసుకోవడంతో పాటు ఆహార నియమాల్లోనూ పలు మార్పులు-చేర్పులు చేసుకోవడం అవసరం అంటున్నారు పోషకాహార నిపుణులు. ఈ క్రమంలో ఈ చిటపట చినుకుల కాలంలో ఏయే పదార్థాలు తీసుకోవాలి. ఫలితంగా ఆరోగ్యానికి చేకూరే ప్రయోజనాలేంటి? తదితర విషయాల గురించి తెలుసుకుందాం..

**.రోగనిరోధక శక్తికి ఈ కాయగూరలు!........** వర్షాకాలంలో తీగ జాతికి చెందిన సొరకాయ, గుమ్మడి,కాకర, బీరకాయలతోపాటు క్యారట్, చిలగడదుంప, చేమదుంప.. వంటి దుంప జాతికి చెందిన కాయగూరల్ని ఆహారంగా తీసుకోవాలి. ఇవన్నీన జీర్ణాశయలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేయడంతో ఆపటు రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడతాయి.

**గింజలు-చిరుధాన్యాలు...** వర్షాకాలంలో రాగి జావ, రాగి రొట్టె, రాగులతో తయారుచేసుకునే అప్పడాలు కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. అలాగే సామలు, కొర్రలు..వంటి చిరుధాన్యాలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది ఈ క్రమంలో వీటితో ఆయా ప్రాంతాల్లో లభించే సంప్రదాయ వంటకాల్ని తయారుచేసుకొని పెరుగు, బటర్‌తో ఆరగించచ్చు.



ఇక అన్నం, జొన్నలు, గోధుమలను ఏ సీజన్‌లోనైనా తీసుకోవచ్చు.

**పప్పుల్లో పోషకాలెన్నో...** కొంతమంది వర్షాకాలంలో మాంసం, చేపలు తినడానికి ఇష్టపడరు. ఈ క్రమంలో-ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజలతో నిండి ఉన్న పప్పు ధాన్యాలు వర్షాకాలంలో ఆరోగ్యానికి కావాల్సి న పోషకాలన్నీ అందిస్తాయి. ఇక వీటిలో మొలకెత్తినవి తీసుకుంటే మరీ మంచిది. పప్పులతో తయారు చేసుకునే వంటకాలు, పప్పులన్నీ కలిపి



అప్పడాలు.. ఇలా ఎవరి ప్రాంతానికి తగినట్లుగా వారు సరికొత్త వంటకాలు తయారుచేసుకొని తీసుకోవచ్చు. ఇక ఈ సీజన్‌లో ఉలవలు, అలసందలు మరీ మంచివి. ఈ రెండు పప్పు ధాన్యాలు చర్మ ఆరోగ్యానికి, కేశ సంరక్షణకు తోడ్పడతాయి.

**వాడిన నూనె వద్దు ....** ఆహారం విషయంలోనూ ఒక్కో కాలానికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఈ క్రమంలో వేసవిలో మామిడి పండ్ల హవా



కొనసాగితే.. వర్షాకాలంలో వేడివేడిగా బజ్జీలు, పకోడీలు లాంటివి తినాలనిపిస్తుంటుంది. అయితే ఈ క్రమంలో ఒకసారి ఉపయోగించిన నూనెను మళ్లీ ఇతర పదార్థాలు తయారీకి వాడకూడదు. మన తీసుకునే ఆహారంలో విటమిన్'డి' అత్యవసర కొవ్వులుండేలా చేసుకోవాలి. ఎందుకంటే అత్యవసర కొవ్వులురక్తంలో చక్కెర స్థాయుల్ని క్రమబద్ధీకరించడానికి తోడ్పడతాయి.

# కాలుష్య బ్యాగ్‌లకు ప్రత్యామ్నాయం

**టిక్.. టిక్..టిక్.. టైంబాంబ్! ఎక్కడో లేదు. మీ చేతుల్లోనే ఉంది! అదిరిపడినా.. ఎలా అని ఆశ్చర్యపోయినా వాస్తవం అదే. అది మరేదో కాదు..నిత్యావసరాల కోసం మనం ఉపయోగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగ్. ఎన్నో కాలుష్యాలకు కారణమవుతోన్న వీటికి ప్రత్యామ్నాయం ఆలోచించి పెడుతున్నారీ మహిళలు..**

అది కలహారి ఎడారి. అక్కడ ఓ తెగ నివాసం ఉంటోంది. ఓ రోజు వాళ్లకి గాల్లో వెళ్తునన విమానం నుంచి కోలా బాటిల్ ఒకటి కింద పడి దొరుకుతుంది. అక్కడున్న జంతువులు, ఎడారి చెట్ల మాదిరిగానే ఇది కూడా దేవుడిచ్చిన ప్రసాదం అనుకుని జాగ్రత్తగా చూసుకుంటారు ఆ తెగ ప్రజలు. తర్వాతనతర్వాత ఆ సీసాతో వాళ్లలో కలహం రాజుకుంటుంది. అది భగవంతుడే ఇచ్చినా సరే తన జాతికి హాని చేసే ఆ సీసా వద్దనుకుని దూరంగా పారేసి వస్తాడు ఆ తెగ నాయకుడు. 'గాడ్స్ మస్ట్ బి క్రేజీ' అనే పాత ఇంగ్లిష్ సినిమా కథ ఇది. ప్లాస్టిక్‌తో వచ్చే సమస్యలన్నీ మనకి తెలిసినా మనం మాత్రం వాళ్లలా వదిలించుకోకుండా ఇంకా వాటిని పట్టుకుని వేలాడుతున్నాం. కానీ ఈ మహిళలు మాత్రం ప్రత్యామ్నాయాలు చూపిస్తున్నారు.

**గుర్రపు డెక్కతో.....** చెరువులు, కాలువల నిండా అల్లుకునే కలుపుమొక్క గుర్రపు డెక్క గురించీ, అది వ్యసాయానికి చేసే నష్టం గురించి తెలియని వారుండరు. వాటితోనే అందమైన బ్యాగులు తయారు చేస్తున్నారు నరతిసూర్‌లోని కిడ్స్ (కొట్టాపురం ఇంటగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటీ) అనే సంస్థకు చెందిన 600 మంది మహిళలు. అలప్పుళ జిల్లాలోని నీలమ్‌పూర్ పంచాయతీకి చెందిన వీళ్లు ఎన్నో ఏళ్లుగా గుర్రపు డెక్కల సేకరణనే వృత్తిగా ఎంచుకున్నారు. వీటని ఎండబెట్టి కిలో పది రూపాయలకు అమ్ముతున్నారు. మొగలి, తాటాకులనీ సేకరిస్తుంటారు. వీటిని తమిళనాడుకు చెందిన మహిళలు అందమైన బ్యాగులుగా మారుస్తున్నారు. కొవిడ్ సమయంలోనూ ఈ బ్యాగులకు డిమాండ్ తగ్గలేదు. మరోపక్క గుర్రపుడెక్క తొలగింపుతో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులనూ అడ్డుకుంటున్నారు. అలాగే ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్, వియత్నాం దేశాల్లోనూ బ్యాకటు బాస్కెట్, హైప్యాక్ వంటి సంస్థలు గుర్రపుడెక్కతోనే సంచులని తయారుచేస్తున్నాయి. ప్యాకింగ్‌లోనూ వీటిని వాడుతున్నారు.

**పసుపు బ్యాగు ఉద్యమం...** ఇప్పుడంటే ప్లాస్టిక్ సింగిల్ యూజ్ బ్యాగులు వాడుతున్నాం కానీ. గతంలో బయటకు వెళ్లేటప్పుడు చేతిలో ఒక సంచీ పెట్టుకుని వెళ్లేవాళ్లం. తమిళనాడులో అయితే తప్పనిసరిగా ఓ పసుపు సంచీ వెంటబెట్టుకుని వెళ్లేవారు. తిరిగి ఆ పద్ధతి వస్తే ప్లాస్టిక్‌ని తగ్గించుకోవచ్చని తమిళనాడులో 'మీండుమ్ మంజాపై' ఉద్యమం లేవనెత్తారు ఐఎఎస్ అధికారిణి సుప్రియాసాహు. బీచ్‌ల దగ్గర ప్రత్యేకంగా వీటికోసం కియోస్‌లనీ ఏర్పాటు చేశారు. కాయిన్ వేస్తే సంచి చేతికొస్తుంది.


సుప్రియాసాహు.

**వైరు బ్యాగులతో..** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు లేని రోజుల్లో మనలో చాలామంది వైరు బుట్టలు అల్లేవారు. ఎక్కడికెళ్లినా అది చేతిలో ఉండేది. ఇప్పుడా వైరు బుట్టలే మళ్లీ ఫ్యాషన్ అయ్యాయి. తమిళనాడుకు చెందిన అత్తాకోడళ్లు సరస్వతీ, అబీలు స్థానిక మహిళలకు ఉపాధినిస్తూ.. ఈ వైరు బుట్టల్ని సారస్ పేరుతో దేశవ్యాప్తంగా విక్రయిస్తున్నారు. బలంగా, ఎక్కువ కాలం మన్నే ఈ బుట్టలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని గణనీయంగా తగ్గిస్తాయి.


అబీ

**కరువు నేర్పిన పాఠంతో...** చిత్తూరులోని చిన్న గ్రామం పాలగుట్టపల్లె. గతంలో ఆ ఊరు ఎక్కడుందో గూడుల్‌లో వెతికినా దొరికేది కాదు. అలాంటిది ఇప్పుడు పాలగుట్టపల్లె గురించి నలుగురికీ తెలిసిందంటే కారణం అక్కడ వస్త్రంతో చేసే సంచుల వల్లే. కొన్నేళ్ల క్రితం అక్కడ కరవు వల్ల వ్యవసాయంలో నష్టాలు పలకరించాయి. మరో దారిలేని అతివలు తమకు తెలిసిన కుట్టుపనినే ఉపాధిగా మార్చుకుని బ్యాగులు కుట్టడం ప్రారంభించారు. వాళ్లు కుట్టే టోటే, కాన్వాస్ బ్యాగులకి ఎంత పేరు వచ్చిందంటే ఆ ఊరి పేరుతోనే పాలగుట్టపల్లె బ్యాగులని పిలవడం మొదలు పెట్టారు. సస్టెయినబుల్ మెటీరియల్‌తో తయారుచేసిన ఈ బ్యాగులు బాగా మన్నుతాయి. కాయగూరల మార్కెట్‌కి వెళ్లినప్పుడు కొత్తిమీరకో కవరు, కాకరకాయలకో కవరు అని కాకుండా అన్నింటినీ విడివిడిగా వేసుకోవడానికి వీలుగా ఆరు కంపార్ట్‌మెంట్లున్న కాన్వాస్ బ్యాగులు దొరుకుతున్నాయి. వీటిని వాడితే ప్లాస్టిక్ వాడకాన్ని బాగా తగ్గించుకోవచ్చు.




**చెలి చిట్కా**

జామాకులను మెత్తగా నూరి కట్టుటవలన కీళ్లనొప్పులు తగ్గుతాయి

# కొత్తిమీరలో ఎన్నో సుగుణాలు ..

కొత్తిమీరను ఇష్టపడని వాళ్లు దాదాపుగా ఉండరు. ఆ పరిమళం అలాంటిది. కూర, చారు, పచ్చడి.. ఎందులో వేసినా.. దాని రుచి రెట్టింపైపోతుంది. ఇది రుచికే కాదండోయ్, ఆరోగ్యానికి మంచిదే. కొత్తిమీర తినడం వల్ల ఎన్ని లాభాలు చేకూరతాయో తెలుసుకుందాం.

కొత్తిమీర మంచి పోషకాహారం. విటమిన్లు, ఐరన్, క్యాల్షియం,



మెగ్నీషియం, భాస్వరం విస్తారంగా ఉన్నాయి. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గిస్తుంది. జీర్ణప్రక్రియను మెరుగుపరుస్తుంది. కడుపుబ్బరం, మలబద్ధక సమస్యలను నివారిస్తుంది. ఇందులోని ఎ-విటమిన్ కళ్లకు మేలుచేస్తే, సి-విటమిన్ రోగనిరోధకశక్తిని పెంచుతుంది. ఇ-విటమిన్ కంటి కింది నల్లటి వలయాలను పోగొడుతుంది. రోజూ కాస్త కొత్తిమీర తినడం వల్ల మధుమేహం నుంచి ఉపశమం కలుగుతుంది. దంతాలు, ఎముకలు దృఢంగా ఉంటాయి. ఒస్టియోపోరాసిస్ లాంటి సమస్యలు తలెత్తవు. ఇది ఒంట్లో వేడిని తగ్గిస్తుంది. ఆకలిని పెంచుతుంది. పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. కీళ్లజబ్బులు తగ్గుతాయి. కొత్తిమీర నరాలకు కాలేయానికి, ఊపరితిత్తులకు మంచిది. ఇది నోటిపూతను, మూత్రపిండాల్లో రాళ్లను నిరోధిస్తుంది. దీనివల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. రక్తప్రసరణ బాగుంటుంది. చెడుకొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దాంతో గుండెజబ్బులు వచ్చే అవకాశం తక్కువ. ఇది మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. మతిమరుపును రానివ్వదు. క్యాన్సర్‌ను మాత్రం నివారించే ఔషధ గుణాలు ఇందులో ఉన్నాయి. ఇన్ని సుగుణాలున్న కొత్తిమీరను ఏదో రూపంలో తరచూ తిందాం, ఆరోగ్యంగా ఉందాం.

# పచ్చసొనను వేరుచేస్తుంది



పొద్దున్నే బ్రెడ్ టోస్ట్, అనే ఆమ్లెట్, ఆపైనపొరటు.. ఇలా ఏది చేయాలన్నా గుడ్లే కదా కావాలి. కానీ కేక్స్ లాంటి వాటిల్లో తెల్ల సొన వరకే అవసరం. అలాంటప్పుడు పచ్చసొనను చితకకుండా వేరుచేయడం కొంచెం కష్టమైన వ్యవహారమే. ఆ శ్రమను తగ్గించడానికే 'యోక్ సెపరేటర్' వచ్చింది. రెండు అరల టిఫన్ డబ్బాలా ఉంటుందీ పరికరం. పై డబ్బా మధ్యలో క్రాకర్ టూల్ ఉంది. కొనదేలి ఉన్న దాని మీద గుడ్డు పగలగొడితే చాలు తెల్లసొన కిందికి జారి, యోక్ మిగులుతుంది. ఇలా ఒక్కోసారి ఐదింటిని విడగొటవచ్చు. గుడ్లు ఉపయోగించే ప్రతి ఇంట్లో ఉండాల్సి న సాధనం ఇది.



# పారేయక.. ఫ్యాషన్ చేద్దాం !

ఆన్‌లైన్ ఆకట్టుకు నేలా డ్రెస్ కనిపిస్తే చాలు. క్లాత్ మార్కెట్‌కి వెళ్లి ఆ వస్త్రాన్ని వెతికేయడం.. అలాంటి తరహాదే సొంతంగా డిజైన్ చేయించుకోవడం.. ఈ తరం అమ్మాయిలు అనుసరిస్తున్న మార్గమే ఇది! మన కొలతలకు సరిపడా వస్త్రాన్నే తీసుకుంటాం. కానీ.. కటింగ్‌లో ఎంతోకొంత వస్త్రం మిగులుతూనే ఉంటుంది. చాలావరకూ అది అయ్యేది చెత్తపాలే! మన కొత్త డ్రెస్ మురిపెం భూమిపై ఎంత వృథాకి కారణమవుతోందో కదా! దాన్ని తగ్గంచాలన్న ఆలోచన ఉంటే దానికి మార్గం చూపే బ్యాగులే ఇవి. ఇవన్నీ వస్త్రంతో రూపొందించినవే. వీటి స్ఫూర్తితో మీరూ క్లచ్, ట్వీడ్ పర్స్, హ్యాండ్‌బ్యాగ్, బటువా.. ఇలా ఎన్నో తయారు చేయించు కోవచ్చు. వాటికి కావాల్సి న బకెల్స్ మార్కెట్‌లో దొరుకుతున్నాయి. వాటిని తెచ్చుకుంటే నచ్చిన బ్యాగు సిద్ధమై పోతుంది. డ్రెస్సుకు తగ్గ మ్యాచింగ్ బ్యాగును వెతుక్కోవాల్సి న పనీ ఉండదు. ఆ మాకంత ఓపిక, సమయం ఎక్కడిదీ అంటారు. ఆన్‌లైన్‌లో భిన్న వస్త్రాలతో రూపొందించిన బ్యాగులు దొరుకుతున్నాయి. వాటిని తెచ్చుకుంటే సరి. వీటిలో చాలావరకూ మిగిలిన వస్త్రాలతో రూపొందించినవేనట! అలానూ వృథా అరికట్టొచ్చు. వస్త్రాలవి కాబట్టి ఎక్కువ కాలమూ మన్నుతాయి. ఏమంటారు?





# మొక్కలకు సాయమిద్దాం !

తోట, బాల్కనీలో మొక్కలు ఆరోగ్యంగా పెరగడానికి ఎరువులెలా వేస్తామో, అవి సవ్యంగా ఎదిగేలా చేయడానికి సాయాన్నీ ఇవ్వాలి. ఇందుకోసం మార్కెట్‌లో పలురకాల 'గార్డెన్ స్టేక్స్' లభ్యమవుతున్నాయి.



**రింగ్ ఏర్పాటుతో..** ఇనుము లేదా ప్లాస్టిక్‌తో తయారయ్యే ఈ స్టేక్స్ పొడవుగా ఉండి చివరలో రింగ్ ఉంటుంది. అవుట్‌డోర్ క్రోటన్స్, లిల్లీజాతి మొక్కలు, ఇండోర్ స్నేక్ ప్లాంట్ వంటివి నిటారుగా పెరగడానికి ఇవి సాయపడతాయి. మొక్క చివర్లో పూసే పూల కంకులు, చిగుర్లను స్టేక్‌కు చివర ఉన్న రింగ్‌లో సర్దితే పక్కకు వాలవు. అవసరమైనప్పుడు దీని పొడవును పెంచుకోవచ్చు కూడా. అలా మొక్క ఎదిగేకొద్దీ ఇది సాయపడుతుంది. అలాగే తీగజాతి పూలమొక్కలు తొట్టె నుంచి ఒకే ఎత్తులో పెరిగేలా చేయడానికి కంచెలా ఉండే స్టాండులు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. దీంతో పూలతోపాటు మొక్క దీని లోపలే పెరుగుతూ చూడముచ్చటగా ఉంటుంది. ఇదేరకమైన స్టేక్స్‌ను టొమాటో మొక్కను పెంచుతున్న తొట్టెకూ అమర్చొచ్చు.



**ఇండోర్‌లో...** మనీప్లాంట్ వంటి ఇండోర్ మొక్కలకు ఆసరా ఇవ్వడానికి ఇనుము, ప్లాస్టిక్ లేదా వెదురుతో తయారయ్యే స్టేక్స్ వస్తున్నాయి. గుండ్రని, జిగ్‌జాగ్, తేనెపట్టు తదితర డిజైన్లలో ఉంటాయివి. ఈటిని తొట్టెలో గుచ్చి మొక్క తీగలను అనుసంధానం చేస్తే చాలు. మొక్క అందంగా అల్లుకుంటూ పెరుగుతుంది. దాని ఎదుగుదలా సరైన రీతిలో సాగుతుంది. అలాగే పెద్ద పెద్ద ఆకులున్న క్రోటన్ మొక్కకు కాండాలవద్ద గుండ్రని రింగ్‌లాంటిది అమర్చొచ్చు. దీనివల్ల ఆకులన్నీ దగ్గరగా ఉండి చక్కగా పెరుగుతాయి. ఇండోర్‌ప్లాంట్స్‌లో తీగజాతి





మొక్కలను గోడపై అందంగా పెంచడానికి బ్రాస్ చెయిన్ దొరుకుతోంది. గది గోడలకు పైనుంచి ఈ గొలుసును వేలాడదీసి, దీనికి మొక్కను అటాచ్ చేస్తే చాలు. ఇంట్లో కావాల్సినచోట మొక్క అందంగా పాకుతుంది. వీటితోపాటు మెటల్ ప్లాంట్ ట్రెల్లీస్ ఇప్పుడు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. గులాబీ, మల్లె, మనీప్లాంట్, టొమాటో వంటి మొక్కలన్నింటికీ, వీటిని ఉపయోగించుకోవచ్చు.

# కన్యకా పరమేశ్వరీదేవి

**ఆధ్యాత్మికం**



వాసవీకన్యక వివాహ విషయంలో చర్చ జరుగునప్పుడు ఆమె సభాసదులను జూచి, దైవ స్వరూపులైన తండ్రులారా! ప్రియసోదరులారా! వివాహ విషయమున వ్యక్తికి గల స్వాతంత్ర్యమును హరించు అధికారం ఎవ్వరికిని లేదు. నా హృదయము పరాంబిక పాదార్చనకు సమర్పితము. నేను వివాహమనే వాంఛించుటలేదు. బ్రహ్మచారిణిగ నుండుటకు నిశ్చయించుకొన్న దానను, అని పలికినది. దీన్ని బట్టి చూస్తే చాలామంది అనుకునేట్లు విష్ణువర్ధన మహారాజు క్షత్రియుడు కాబట్టి, తాను వైశ్యకులానికి చెందినది కాబట్టి ఆయనను వివాహము చేసుకోవటానికి ఆమె నిరాకరించలేదు. కులాన్ని పరిగణించి వారి వివాహానికి ఇతరులు అభ్యంతరం తెలిపి ఉండవచ్చు కానీ వాసవి తిరస్కరించినది వివాహాన్నే గానీ కులాన్ని కాదు. ఒక వేళ ఏదీ ఒక వైశ్యుడే ముందుకు వచ్చి నిన్ను వివాహము చేసికొంటానని వాసవితో చెప్పి ఉంటే కూడా ఆమె తిరస్కరించి ఉండేది. సాక్షాత్తు ఆదిపరాశక్తే వాసవి కాబట్టి ఆమెకు కుల, మత భేదాలుంటా యనుకోవటంలో వ్యక్తి స్వేచ్ఛను హరించే అధికారము ఎవరికీ లేదన్నది వాసవీదేవి అభి ప్రాయము. దాని గమనించాలి. బలాత్కారముగా వాసవిని తీసుకెళ్ళి వివాహమాడుతానని విష్ణువర్ధన మహారాజు చెప్పి పంపితే ఆ రాజుతో తలపడి యుద్ధం చేయటానికి సిద్ధపడ్డారు ఆమె సోదరుడు విరూపాక్షుడు, మరి కొందరు యువకులు వాసవీ కన్యక వారితో ఆర్యులారా! దుష్టత్వమును శిక్షించు నెపముతో యుద్ధములను వరించి దారుణ మారణ కాండలు జరిపి ప్రపంచమున ఈర్ష్యా ద్వేషములను భయంకర రక్త దాహమును పెంచిరేకాని యుద్ధోన్మాదులు యిప్పటివరకు సాధించిన ఫలితము లేమియున్నవి? ఒక్కరి స్వార్థమునకై లెక్కకు మికినకలియైన వారు బలియై పోవుట, ఎక్కడ చూచినను భీతి, అశాంతి ఆక్రందనలు నిండి పోవుటయే కదా. ఏ విజేతయైనను విగత జీవులైన సైనికులను మరలా నబ్రతికించగలడా? నా రక్షణకై రణము జరుగుటకు నేను అంగీకరింపను. శాంత్య హింసలకు ఆలవాట మైన వైశ్యజాతికి యీ దారుణ రణాసక్తి వాంఛనీయ ముకాదు. మీరందరుశాంతింపుడు అని గంభీరముగా పలికెను.

రాచమడుగు శ్రీనివాసులు

# పాలక్ కట్‌లెట్ ..



రోజూ చేసే మామూలు వంటలతో పాటు కొన్నిసార్లు వంటల ప్రోగ్రాములు చూసి. కొన్ని మార్పులతో ప్రయోగాలు చేస్తుంటాను. అలా పాలక్ కట్‌లెట్ ప్రయత్నించాను. మా వాళ్లందరికీ చాలా నచ్చింది. ఎలా చేయాలంటే.. ముందుగా పాలకూర, కొత్తిమీర ఒక్కో కట్ట చొప్పున తీసుకుని.. కడిగి, తరగాలి. ఒక పాత్రలో కప్పున్నర శనగపిండి, అర కప్పు బియ్యప్పిండి, తగినంత ఉప్పు వేసి.. కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ.. ఉండలు కట్టకుండా పకోడీ పిండిలా కలపాలి. అందులో పావు చెంచా గరం మసాలా, అర చెంచా పసుపు, ఒక చెంచా కారం, ఇంకో చెంచా ధనియాల పొడి, రెండు స్పూన్ల నువ్వులు వేసి బాగా కలిపి.. పక్కనుంచుకోవాలి.కడాయి అయితే పిండి అడుగంటుతుంది కనుక నాన్‌స్టికన ప్యాన్‌లో రెండు చెంచాల నూనె కాగనిచ్చి. నావు చెంచా ఇంగువ, చెంచా జీలకర్ర, చెంచా పచ్చిమర్చి ముద్ర వేసి వేయించాలి. అవి దోరగా వేగి..కమ్మటి వాసన వస్తున్నప్పుడు పాలకూర, కొత్తిమీర తరుగు వేయాలి. వాటిలో ఉన్న చెమ్మ ఇంకిపోయి.. పచ్చివాసన పోయే వరకూ వేగనివ్వాలి. అందులో శనగపిండిని జతచేసి కలియతిప్పుతూ వేయించాలి. చక్కగా వేగిందనుకున్నాక.. దించేయాలి. ఈ మిశ్రమాన్ని నేతితో గ్రీస్ చేసిన పళ్లెంలోకి తీసి సమంగా సర్దాలి. పైన కొన్ని నువ్వులు, కాసిని చిల్లీ ఫ్లేక్స్ చల్లి.. నచ్చిన ఆకృతిలో ముక్కలుగా కట్ చేయాలి. చల్లారిన తర్వాత తింటుంటే. అద్భుతం అనకుండా ఉండలేరు.




## ప్రక్షాళన దిశగా పాక్

### వరల్డ్‌కప్ ఘోర ప్రదర్శనతో జట్టులో మార్పులు

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024లో ఘోర ప్రదర్శనతో తీవ్ర అవమానాల పాలైన పాకిస్థాన్ జట్టుకు ఇప్పుడు మరో ఎదురు దెబ్బ ఎదురైంది. పాకిస్థాన్ క్రికెట్ జట్టును ప్రక్షాళన చేసే దిశగా పాక్ క్రికెట్ బోర్డు అడుగులు వేస్తోంది. ఇప్పటిక తమ జట్టు చీఫ్ సెలక్టర్ వహాబ్ రియాజ్, సెలక్టర్ అబ్దుల్ రజాక్‌పై వేటు వేసిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తదుపరి ఇప్పుడు జట్టు కెప్టెన్సీ మార్పుపై దృష్టి కేంద్రీకరించింది. టీ 20 వరల్డ్ కప్‌కు ముందు పాకిస్థాన్ జట్టు పగ్గాలను తిరిగి చేపట్టిన బాబర్ అజాం, మరోసారి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టోర్నీలో జట్టును విజయవంతంగా నడిపించడంలో విఫల్యం చెందాడు. ఈ మెగా టోర్నీ గ్రూప్ స్టేజిలోనే పాక్ ఇంటి ముఖం పట్టింది. ఈ క్రమంలో బాబర్‌ను పాక్ కెప్టెన్సీ నుండి తప్పించాలని పాక్ దేశ మాజీ క్రికెటర్ల నుండి పెద్ద ఎత్తున డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ జాబితాలోకి తాజాగా పాకిస్థాన్ మాజీ కెప్టెన్ సల్మాన్ ఒట్ చేరాడు. పరిమితి ఓవర్లలో పాకిస్థాన్ కెప్టెన్సీ స్టార్ బ్యాటర్ షాన్ మసూద్‌కు అప్పగించాలని ఒట్ ఆదేశ క్రికెట్ బోర్డుకు సూచించాడు కాగా మసూద్ ప్రస్తుతం టెస్టుల్లో పాక్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు.

మరోవైపు పాకిస్థాన్ క్రికెట్ కాస్త గందరగోళంలో కొట్టుమిట్లాడుతోంది. జట్టులో అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నప్పటికీ తమ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతున్నారు. బాబర్‌కు కెప్టెన్సీ స్కిల్స్ పెద్దగా లేవు. ఫీల్డ్‌లో వ్యూహాలు రచించడంలో తరచూ విఫలమవుతున్నాడు. పాకిస్థాన్ తిరిగి విన్నింగ్ ట్రాక్‌లోకి రావాలంటే జట్టు కెప్టెన్సీని మార్చడం ఒక్కటే మార్గమని చెబుతున్నారు.

# పతకాల వేటలో భారత్ రెజ్లర్స్

### ఒలింపిక్స్ 2008 నుండి పతకాల సందడి

**ఢిల్లీ:** త్వరలో జరగనున్న పారిస్ ఒలింపిక్స్‌లో రెజ్లర్లు పతకాలను సాధించి పెడతారనే ఆశతో అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ సారి కూడా మనకు రెజ్లింగ్స్‌తో కచ్చితంగా మెడల్స్ వస్తాయనే భారీ అంచనాలున్న క్రీడల్లో ఒకటిగా ఉంది. ఈ పారిస్ ఒలింపిక్స్‌లో అమన్ సెహ్రావత్, వినేశ్ ఫోగట్, అంతిమ్ ఫంగల్, అన్షు మాలిక్, నిషా దహియా, రీతికా హుడాతో కూడిన ఆరుగురు రెజ్లర్లు పతకం సాధనకై పట్టుదలతో ఉన్నారు. మరోవైపు గత రెండేళ్లుగా భారత్ రెజ్లింగ్‌లో జరిగిన రచ్చ రెజ్లర్లకు మానసికంగా దెబ్బతీసిన నేపథ్యంలో బాక్సర్లు పతకాలను ఎంత వరకూ సాధిస్తారనేదానిపై ఒకింత అనుమానాలు కూడా ఉన్నాయి. ఇక ఈ ఒపింక్స్‌లో భారత్ నుండి కోటా దక్కించుకున్న ఏకైక పురుష రెజ్లర్ అమన్ సెహ్రావత్ 50 కిలోల ఫ్రిస్టయిల్ విభాగంలో బరిలోకి దిగుతున్నాడు. గత ఒలింపిక్స్ మెడలిస్ట్ రవి దహియా స్థానాన్ని భర్తీ చేస్తున్నాడు. సామర్థ్యం, ఓర్పు కలిగిన అమన్ ఆరు నిముషాల పాటు బౌట్‌లో నిలిచాడంటే అతడిని ఆపడం ఎవరి తరమూ కాదు. అయితే వ్యూహాల అమలు, టెక్నిక్‌లో లోపంతో కాస్త ఇబ్బంది ఎదుర్కొంటుంటాడు. అలాగే భారత్ అత్యుత్తమ రెజ్లరలలో ఒకరిగా ఉండే వినేశ్ ఫోగట్ బలం ఆమె డిఫెన్స్‌తో పాటు, అంతే సమానంగా దూకుడుగా విరుచుకుపడే తత్వం ఉంది. ఈ ఏడాది ఆమె ఆశర్యకంగా తన బరువు విభాగాన్ని 53 కిలోల నుండి 50 కిలోలకు కుదించుకుంది. ఇది ఆమెకు పెద్ద సవాల్. గత ఏడాది రెజ్లర్ల పోరాటాన్ని ముందుండి నడిపించిన ఫోగట్‌కు తన కెరీర్ ముగింపు దశకు చేరుకుందన్న వార్తలు వినిపించినా, తర్వాత తనకు తాను మెరుగుపరచుకుని ఒలింపిక్స్ కోసం సిద్ధమైంది. అలాగే అన్షు మాలిక్ విషయానికి వస్తే జూనియర్ స్థాయిలో సంచలన విజయాలతో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిన తర్వాత దానిన్ని కొనసాగించ లేకపోయింది. గాయాలు ఆమెను తరచూ వేధించాయి. బౌట్ మొదలవగానే ప్రత్యర్థులపై దూకుడుగా అటాక్ చేయడం అన్షు బలం. అయితే ఒలింపిక్స్‌కు ముందే ఆమె భుజం గాయంతో బాధపడినట్లు ప్రచారం జరిగినా దాన్ని కొట్టిపారేసింది. ఇక ఫైర్ బ్రాండ్ రెజ్లర్‌గా గుర్తింపు దక్కించుకున్న యువ చిచ్చర పిడుగు అంతిమ్ ఫంగల్ భారత్ నుండి పారిస్ కోటా దక్కించుకున్న తలి రెజ్లర్. అంతిమ్ అతి పెద్ద బలం చుకుకుదనం,



ప్రత్యర్థుల పట్టు నుండి తేలికగా తప్పించుకోవడం, సహజ లక్షణమైన దూకుడు. అయితే గాయం కారణంగా ఆమె ఆసియా క్రీడలతో పాటు, గత ఏడాది ముగిసిన ఏషియన్ ఛాంపియన్‌షిప్‌లోనూ పాల్గొన లేదు. అలాగే అంచనాలు లేకున్నా నిషా దహియా పారిస్ బెర్తును దక్కించుకుంది. నిషా దూకుడైన ఆట శైలికి పెట్టింది పేరు. బౌట్‌లో బెరుకు లేకుండా ఉండటం కలిసొచ్చిన అంశం.

అయితే భారీ ఈవెంట్స్‌లో మాత్రం నిలకడగా రాణించ లేకపోవడం బలహీనతగా చెప్పవచ్చు. బౌట్ మొదలైనప్పుడు దూకుడుగా ఉండే నిషా ఆ తర్వాత పట్టు కోల్పోతూ గతంలో చాలా మ్యాచ్‌లను చేజార్చుకుంది. బౌట్ చిరికి చేరుకునే సమయానికి ప్రత్యర్థికి పాయింట్లు సమర్పించుకుంటుంది. కాగా ప్రత్యర్థుల ఎత్తును చిత్తు చేస్తూ వారిని ఓడించడం మరో రెజ్లర్ రితికా హుడాకు వెన్నతో పెట్టిన విద్య. అనుభవజ్ఞులైన రెజ్లర్లను సైతం తన పట్టులో బంధిచేస్తుంది. పవర్, టెక్నిక్స్ పుష్కలంగా ఉన్న రితికాకు బౌట్ చివరి నిముషాల్లో పాయింట్లు సాధించే అలవాటు ఉంది.

# ప్రారంభానికి ముందే పారిస్ ఒలింపిక్స్ పోటీలు

**ఢిల్లీ:** ఈ నెల 26 నుండి ప్రారంభం కానున్న పారిస్ ఒలింపిక్స్-2024లో సత్తా చాటేదుకు భారత్ సిద్ధమైంది. టోక్యో 2020 ఒలింపిక్స్‌తో పోలిస్తే ఈ సారి భారత్ మరిన్ని ఎక్కువ పతకాలను సాధిస్తుందనే ఆశాభావంతో ఉంది. టోక్యో 2020లో జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా స్వర్ణం సహా ఏడు పతకాలతో భారత్ చారిత్రాత్మక మైలు రాయిని సాధించింది. ఇక భారత్ తరపున 100 మందికి పైగా అథ్లెట్లు పాల్గొంటున్నారు.



పారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ పోటీల షెడ్యూల్‌ను తాజాగా ప్రకటించింది. ఈ నెల 26న అధికారికంగా ఒలింపిక్స్ ప్రారంభం కానున్నప్పటికీ వ్యక్తిగత ర్యాంకింగ్ రౌండ్లలో అర్చర్లు పోటీ పడటంతో భారత్ పోరు ఒక రోజు ముందుగానే ప్రారంభం కానుంది. ఈ నెల 25న అర్చరీ విభాగంలో మహిళ వ్యక్తిగత ర్యాంకింగ్ రౌండ్, పురుషుల వ్యక్తిగత ర్యాకింగ్ రౌండ్ ప్రారంభం కానుంది. 26వ తేదీన పారిస్ ఒలింపిక్స్ ప్రారంభ వేడుకలు, 27న హాకీలో భారత్-న్యూజిలాండ్ మధ్య పోటీ, అలాగే బ్యాడ్మింటన్‌లో పురుషుల సింగిల్స్ గ్రూప్ స్టేజ్, మహిళల సింగిల్స్ గ్రూప్ స్టేజ్, పురుషుల డబుల్స్ గ్రూప్ స్టేజ్, మహిళల డబుల్స్ గ్రూప్ స్టేజ్, బాక్సింగ్‌లో ప్రిలిమ్స్ రౌండ్ ఆఫ్ 32 రోయింగ్- పురుషుల సింగిల్ స్కల్స హిట్స్, షూటింగ్‌లో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ క్వాలిఫై, 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మోడల్ మ్యాచ్‌లు, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ క్వాలిఫై, టేబుల్ టెన్నిస్‌లో పురుషుల, మహిళల సింగిల్స్ ప్రిలిమ్స్, రౌండ్ ఆఫ్ 64 టెన్నిస్-1 రౌండ్ మ్యాచ్‌లు-పురుషుల సింగిల్స్, మహిళల సింగిల్స్, పురుషుల డబుల్స్, మహిళల డబుల్స్, 28వ తేదీన అర్చరీలో మహిళల టీమ్ రౌండ్ ఆఫ్ 16 నుండి ఫైనల్స్ వరకూ, రోయింగ్‌లో పురుషుల సింగిల్ స్కల్స్ పెవెచేజ్ రౌండ్, షూటింగ్‌లో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఉమెన్స్ క్వాలిఫికేషన్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పురుషుల ఫైనల్, 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మెన్స్ క్వాలిఫికేషన్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఉమెన్స్ ఫైనల్, స్విమ్మింగ్‌లో పురుషుల 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ హీట్స్, పురుషుల 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ సెమీ ఫైనల్, మహిళల 200 మీటర్ల ఫ్రిస్టైల్ హీట్స్, మహిళల 200 మీటర్ల ఫ్రిస్టైల్ సెమీ ఫైనల్, ఈనెల 29వ తేదీన అర్చరీ పురుషుల టీమ్ రౌండ్ ఆఫ్ 16 నుండి ఫైనల్స్ వరకూ ఇలా అగస్టు 11వ తేదీ వరకూ వివిధ పోటీల్లో భారత్ పాల్గొన నుంది.




### ఐసిసి ఉమెన్స్ టి 20ల్లో..

## హర్మన్ ప్రీత్, షెఫాలి మెరుగైన ర్యాంకింగ్స్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల టీ 20 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. భారత్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, ఓపెనర్ షెఫాలీ వర్మ ర్యాంకులు మరింత మెరుగయ్యాయి. ఇటీవల దక్షిణాఫ్రికాతో ముగిసిన సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శనతో ఐసీసీ టీ 20 ర్యాంకింగ్స్‌లో హర్మన్ ప్రీత్ 12వ స్థానానికి, షెఫాలీ వర్మ 15వ స్థానానికి చేరుకుంది. హర్మన్ ప్రీత్ కౌర్ 613 రేటింగ్ పాయింట్లు ఉండగా, మూడు స్థానాలు ఎగబాకి 12వ స్థానానికి చేరుకుంది. షెఫాలీ వర్మ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని 605 రేటింగ్ పాయింట్లతో 15వ స్థానానికి చేరింది. న్యూజిలాండ్‌కు చెందిన అమేలియా కేర్, ఇంగ్లండ్‌కు చెందిన డానీ వ్యాట్‌లతో కలిసి షెఫాలీ 15వ స్థానంలో ఉంది. ఇక టీమిండియా మహిళల జట్టు ఓపెనర్ స్మృతి మంధాన 5వ స్థానంలో కొనసాగుతోంది. టాప్-10 ర్యాంకుల్లో కేవలం టీమిండియా క్రీడాకారిణుల్లో స్మృతి మంధాన ఉన్నది. బౌలర్ల జాబితాలో వెటరన్ దీప్తి శర్మ 3వ స్థానంలో కొనసాగుతోంది. రాధా యాదవ్ 8 స్థానాలు ఎగబాకి 15వ స్థానానికి, పూజా వస్త్రాకర్ 6 స్థానాలు ఎగబాకి 23వ ర్యాంక్‌కు, శ్రేయాంక పాటిల్ 9 స్థానాలు ఎగబాకి 60వ ర్యాంక్‌కు చేరుకున్నది. ఇక ఇంగ్లండ్ స్పిన్నర్ సారా గ్లైన్ 768 పాయింట్లతో కెరీర్‌లో 2వ స్థానంలో ఉంది.

## వరల్డ్ కప్‌కు ఇంగ్లండ్ మహిళా టీమ్ రెడీ

### న్యూజిలాండ్‌ను క్లీన్‌స్వీప్ చేసిన ఇంగ్లిషు జట్టు

**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో ఇంగ్లండ్ మహిళా క్రికెట్‌జట్టు దుమ్ము రేపింది. సొంతగడ్డపై ఆకాశమే హద్దుగా చెలరేగుతూ ఐదో టీ 20లోనూ విజయం సాధించింది. లండన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 20 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. తద్వారా 5-0తో వైట్ వాష్ చేసి ఇంగ్లండ్ సత్తా చాటింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఆఖరి టీ20లో టాస్‌గెలిచిన న్యూజిలాండ్ మహిళా జట్టు తొలుత బౌలింగ్ చేసింది. పర్యాటక జట్టు అహ్వానం మేరకు బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 155 పరుగులు చేసింది. హీదర్ నైట్ కెప్టెన్సీ ఇన్నింగ్స్ 31 బంతుల్లో 46 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన కారణంగా ఈ మేరకు స్కోరు చేయగలిగింది. మిగిలిన వాళ్లలో ఇలిస్ కాప్సీ 25 పరుగులు, చార్లీ డీన్ 24 పరుగులతో రాణించారు. ఇక లక్ష్య ఛేదనకు దిగిన న్యూజిలాండ్‌కు శుభారంభం లభించ లేదు ఓపెనర్లు సుజీ బేట్స్ 16 పరుగులు, జార్జియా ప్లిమర్ 8 పరుగులు చేసి విఫలమయ్యారు. అయితే వన్‌డౌన్ బ్యాటర్ అమేలియా కెర్ 42 పరుగుల ఇన్నింగ్స్‌తో చక్కదిద్దగా, బ్రూక్ హాలిడే 25 పరుగులతో ఆమెకు సహకారం అందించింది. అయితే మిగిలిన వాళ్లెవరూ బ్యాట్ ఝుళిపించ లేకపోయారు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 155 పరుగులకే పరిమితమైన న్యూజిలాండ్ జట్టు ఇంగ్లండ్ చేతిలో ఓడి క్వీన్‌స్వీప్‌నకు గురైంది. ఇంగ్లండ్ కెప్టెన్ హీథర్ నైట్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలవగా, సారా గ్లెన్ ప్లేయర్ ఆఫన ది సిరీస్ అవార్డును అందుకుంది. కాగా ఈ ఏడాది అక్టోబరు నెలలో బంగ్లాదేశ్ వేదికగా ఇండియన్ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వుమెన్స్ టీ 20 వరల్డ్ కప్-2024 జరగనుంది. ఈ నేపథ్యంలో న్యూజిలాండ్‌పై ఇలాంటి విజయం తమకు మంచి బూస్ట్‌ను ఇచ్చిందిన ఇంగ్లండ్ జట్టు భావిస్తున్నట్లు ఈ సందర్భంగా కెప్టెన్ నైట్ పేర్కొంది. మెగా టోర్నీకి ముందు అజేయంగా నిలవాలని భావించామని, దూకుడైన ఆటతో ఆ కలను నెరవేర్చుకున్నట్లు తెలిపింది. వరల్డ్ కప్‌కు సన్నాహకాల్లో భాగంగా ముందుగా తాము అబుదాబికి వెళతామని, అక్కడి నుండి బంగ్లాదేశ్‌కు వెళ్లనున్నట్లు పేర్కొంది. కాగా గత నెల 26వ తేదీన ఇంగ్లండ్ పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్ మహిళా జట్టు వన్డే సిరీస్‌ను కూడా 0-3తో ఆతిధ్య జట్టుకు కోల్పోయింది. అక్కడా కూడా వైట్‌వాష్ ఎదుర్కొంది.




# తగ్గనున్న కీలక వడ్డీరేట్లు!

**వాషింగ్టన్, జులై 18:** బ్రిటన్‌లో ద్రవ్యోల్బణం స్థిరంగా నమోదవుతున్న నేపథ్యంలో ఆగస్టు 1న బ్యాంకు ఆఫ్ ఇంగ్లండ్ కీలక వడ్డీరేట్లలో కోత విదిస్తుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. బ్రిటన్‌లో ద్రవ్యోల్బణం రెండు శాతం దరిదాపుల్లో స్థిరంగా ఉంటున్న నేపథ్యంలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. 2021 జులైలో బ్రిటన్‌లో చివరిసారిగా ద్రవ్యోల్బణం రెండుశాతంగా నమోదైంది. కానీ క్రమంగా అది పెరుగుతూ 2022 నాటికి 11 శాతానికి చేరింది. దాంతో కీలక వడ్డీరేట్లను పెంచుతూ వచ్చారు. అంతర్జాతీయ అనిశ్చితుల నేపథ్యంలో క్రూడాయిల్ ధర పెరగడంతో వడ్డీరేట్లలో మార్పులు చేశారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడితో ఇంధన ఖర్చులూ అధికమయ్యాయి. అయితే కొంతకాలం నుంచి క్రమంగా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతూ వస్తోంది. ప్రస్తుతం బ్రిటన్ ద్రవ్యోల్బణం 2శాతానికి దరిదాపుల్లోకి రావడంతో ఆగస్టు 1న వడ్డీరేట్లను తగ్గిస్తారని నిపుణులు భావిస్తున్నారు. బ్రిటన్‌లో 5.25శాతం వడ్డీరేటు ఉంది. ఇదిలా ఉండగా, ఇటీవల అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంకు ఛైర్మన్ జెరోమ్ పావెల్ మీడియాతో మాట్లాడుతూ, యుఎస్‌లో కీలకవడ్డీరేట్లను పెంచే పరిస్థితులు కనిపిం చడం లేదన్నారు. అయితే తగ్గిస్తారా? అని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ వడ్డీరేట్లను తగ్గించాలంటే మరికొన్ని నివేదికలు అవసరమన్నారు. జులైలో 30-31న జరిగే ఫెడ్ సమావేశంలో దీనిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని మార్కెట్ భావిస్తుంది.




# తెలంగాణలో విన్‌ఫాస్ట్ కంపెనీ పెట్టుబడులు..

**న్యూఢిల్లీ, జులై 18:** తెలంగాణలో పెట్టుబడులు తెచ్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది. అనేక సంస్థలతో చర్చలు జరుపుతోంది. సిఎం రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దావోస్ పర్యటన సందర్భంగా పలు కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్న విషయం విదితమే. ఆ తర్వాత కూడా చాలా కంపెనీలతో ప్రభుత్వం చర్యలు జరుపుతోంది. తాజాగా తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టేందుకు వియత్నాంకు చెందిన ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ విన్‌ఫాస్ట్ ఆసక్తి చూపుతోంది. బుధవారం తెలంగాణ సెక్రటేరి యట్‌లో విన్‌ఫాస్ట్ కంపెనీ భారత సిఇఒ ఫామ్ సాన్హ చౌ నేతృత్వం లోని ప్రతినిధుల బృందం ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో సమావేశం అయింది. హైదరాబాద్‌లో పెట్టుబడులపై వారు చర్చించారు. ప్రభుత్వ రంగంలో మౌలిక సదుపాయాల కల్పన, అర్బన్ మొబిలిటీలో సొల్యూషన్స్, భవిష్యత్‌లో నగరాల అభివృద్ధిపై మంత్రి వారితో మాట్లాడినట్లు తెలిసింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందు తున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటి అని శ్రీధర్ బాబు అన్నారు. వచ్చే 15 యేళ్లలో తెలంగాణ జనాభాలో సగం జనాభాకు హైదరాబాద్ నిలయంగా మారుతుందని అన్నారు. హైదరాబాద్‌లో మౌలిక సదు పాయాలను అభివృద్ధి చేయడా నికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విశ్వ సనీయమైన భాగస్వాముల కోసం చూస్తున్నట్లు చెప్పారు. తాము హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు విన్‌ఫాస్ట్ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. విన్‌ఫాస్ట్ ఇటీవలే తమిళనాడు లో ఎలక్ట్రిక్‌వాహనాల ఉత్పత్తి సంస్థను రూ.4వేల కోట్ల పెట్టుబడులతో ప్రారంభించిన విషయం విదితమే. తదుపరి విస్తరణలో భాగంగా తెలంగాణపై సంస్థ దృష్టిసా రించింది.




# 'నజారా'కు రూ.1,120 కోట్ల నోటీసులు!

**ముంబై, జులై 18:** ఇప్పటికే జిఎస్‌టి విధింపుతో గేమింగ్ కంపెనీలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. తాజాగా నజారా టెక్నాలజీస్ కంపెనీకి చెందిన రెండు అనుబంధ సంస్థలు నోటీసులు అందుకున్నాయి. రూ.1,120 కోట్ల జిఎస్‌టి బకాయిల చెల్లింపునకు స్టాక్ ఎక్ఛేంజ్‌లో దాఖలు చేసిన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో జిఎస్‌టి డిమాండ్ నోటీసును స్వీకరించడం గురించి కంపెనీ తెలియ చేసింది. తమ రెండు అనుబంధ సంస్థలైన ఓపెన్ ప్లే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, హాలాప్లే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమి టెడ్‌లకు ఈ నోటీసు అందిందని కంపెనీ తెలిపింది. బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇతో రెగ్యులేటరీ ఫైలింగ్‌లలో, కంపెనీ తన అనుబంధ సంస్థ ఓపెన్‌ప్లే టెక్నాలజీస్ 2017-18 నుంచి 2022-23 కాలానికి సంబంధించి డైరెక్టర్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్, కోల్‌కతా నుంచి 845.72 కోట్ల రూపా యల జిఎస్‌టి రీఫండ్‌ను అందుకుంది. కంపెనీకి చెందిన ఇతర అనుబంధ సంస్థ హాలాప్లే టెక్నాలజీస్ కూడా అదే కాలానికి రూ.274.21 కోట్ల జిఎస్‌టి బకాయిల కోసం కోల్‌కతాలోని జిఎస్‌టి ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ నుంచి నోటీసును అందుకుంది. రెండు అనుబంధ సంస్థలు తమ న్యాయ సలహాదారులు, పన్ను సలహాదారులతో భవిష్యత్తు చర్యలకు సంబంధించి నోటీసుపై చర్చిస్తున్నాయని కంపెనీ తన బిఎస్‌ఇ ఫైలింగ్‌లో తెలిపింది.




# ఆర్థికవృద్ధికి మేక్ ఇన్ ఇండియా..

**న్యూఢిల్లీ, జులై 18:** అంతర్జాతీయ వేదికపై భారత ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో మేక్ ఇన్ ఇండియా చొరవ అనన్య సామన్యమని, ప్రధాని నరేంద్రమోడీ ప్రశంసించారు. స్థానిక ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా ఎలా ప్రభావం చూపుతున్నాయో అని చెప్పే విషయాన్ని మై గవర్నమెంట్ ఇండియా తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. దీనిని మోడీ రీ పోస్ట్ చేశారు. మై గవర్నమెంట్ ఇండియా తన ఎక్స్ ఖాతాలో ఫోటో షేర్ చేస్తూ, లోకల్ క్రాఫ్ట్ నుంచి గ్లోబల్ ఇంపాక్ట్ వరకు మేడ్ ఇన్ ఇండియా సక్సెస్ స్టోరీ అని వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా భారతీయ ఉత్పత్తులు అద్భుతమైన ఆదరణ పొందుతున్నాయి. సైకిల్స్ నుంచి డిజిటల్ చెల్లింపుల వరకు ఇండియా వేగంగా దూసుకెళ్తోంది అంటూ ట్వీట్ చేసింది. మేక్ ఇన్ ఇండియా అనేది భారతదేశంలో ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి, తయారు చేయడానికి, సమీకరించడానికి పెట్టుబడులను ప్రోత్సహించడానికి కంపెనీలను రూపొందించడానికి, ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వంచే ప్రారంభమైన ఓ చొరవ. ఈ కార్యక్రమం ఉద్యోగ కల్ప, నైపుణ్య పెరుగుదల కోసం 25 ఆర్థిక రంగాలను లక్ష్యంగా చేసుకుంది. అంతే కాకుండా భారతదేశాన్ని ప్రపంచ రూపకల్పన, ఉత్పత్తుల ఎగుమతులకు కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా ప్రారంభమైంది. 2014లో ప్రారంభమైన మేక్ ఇన్ ఇండియా తయారీ రంగం వృద్ధిరేటును సంవత్సరానికి 12 శాతం నుంచి 14శాతానికి పెంచడం. 2022 నాటికి ఆర్థిక వ్యవస్థలో మిలియన్ల అదనపు ఉత్పాదక ఉద్యోగాలను సృష్టించడం వంటి వాటిని లక్ష్యంగా పెట్టుకుంది. అనుకున్న విధంగానే తయారీ రంగంలో భారత్‌వేగంగా దూసుకుపోతోంది. దీన్ని మోడీ ప్రశంసించారు. ఒకప్పుడు ఇండియా 80శాతం మొబైల్ ఫోన్లను ఇతర దేశాల నుంచి దిగుతి చేసుకునేది. ఇప్పుడు 99.9శాతం మన దేశంలోనే తయారవుతున్నాయి. యూకే, ఆస్ట్రేలియా, ఇటలీ, సౌత్ ఆఫ్రికా మొదలైన దేశాలకు మేడ్ ఇన్ ఇండియా ఫోన్స్ ఎగుమతి అవుతున్నాయి. రక్షణ రంగాలకు సంబంధించిన ఉత్పత్తులు, స్పేస్, ఎలక్ట్రిక్ వెహికల్ సెక్టార్, సెమీ కండక్టర్ మొదలైన రంగాలలో గణనీయమైన పెట్టుబడులు సమకూరుతున్నాయి. బీహార్ రాష్ట్రంలో తయారైన బూట్లు, రష్యన్ ఆర్మీ ఉపయోగిస్తోంది. ఇది కూడా మేక్ ఇన్ ఇండియా చొరవతో భాగమే. గతేడాది బీహార్ ఏకంగా 10 లక్షల కంటే ఎక్కువ జతల బూట్లను ఇతర దేశాలకు ఎగుమతి చేసింది.







Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.